తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్

29-11-2022 మంగళవారం
సంపుటి : 28 సంచిక : 299,
పేజీలు : 10+4 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM


# మిగులు విద్యుత్‌లో మనమే ఫస్ట్



## లక్ష్యసాధనలో మరింత ముందుకు

### భూ నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం: ముఖ్యమంత్రి కెసిఆర్

### యాదాద్రి ఆల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన సిఎం

**దామరచర్ల, నవంబర్28 ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ సాధనలో భాగంగా రాష్ట్రానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించమే గాకుండా మిగులు విద్యుత్ సాధించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి కీర్తి సాధించాలని ప్రతిష్టాత్మకంగా ధ్యేయంతో ముందుకు దూసుకు పోతున్నామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ≫2

## జీవితాంతం సినిమా రంగంలోనే ఉంటా

### ఇఫీ వేడుకల్లో 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్న చిరంజీవి




గోవాలోని ఇఫీ వేడుకల్లో అవార్డు అందుకుంటున్న చిరంజీవి



## ముహూర్తం ఖరారు

### జనవరి 18న కొత్త సచివాలయం ప్రారంభం


**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సచివాలయ కొత్త భవనానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే జనవరి 18వ తేదీన సచివాలయ కొత్త భవనాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభించనున్నారు. ముందుగా కొత్త భవనం 6వ అంతస్తులోని తన బ్లాక్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. తదుపరి తన ≫2

## కుట్రలతో పాదయాత్ర ఆపలేరు



బిజెపి చీఫ్ బండి సంజయ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** టిఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా భైంసా పాదయాత్ర ఆపలేరని, అమ్మవారి దయతో మళ్లీ ఐదో విడత పాదయాత్రను ప్రారంభి స్తున్నానని బిజెపి అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పేర్కొ న్నారు. ప్రజాసంగ్రామ యాత్ర లో భాగంగా సోమవారం ≫2





**HYDERABAD: OLD ALWAL,** ADARSHA AUTOWORLD, 7989000879 | **SECUNDERABAD,** AUTOFIN: 8885040011 | **MADHAPUR,** GEM: 9912458000 | **KHARMANGHAT,** KALYANI MOTORS: 9100102750 | **HIMAYATNAGAR,** MITHRA: 9949213607 | **MEDIPALLY,** MITHRA: 7799886249 | **NACHARAM,** 7386780127 | **SOMAJIGUDA,** RKS: 9848866685 | **MALAKPET,** 9866819121 | **KUSHAIGUDA,** 7799779999 | **KOMPALLY,** 9553395533 | **BACHUPALLY,** SAI SERVICE: 7331144960 | **GACHIBOWLI,** JAYABHERI AUTOMOTIVES: 7799758228 | VARUN: 9581173737 | **VANASTHALIPURAM,** VARUN: 7799900091 | **BEGUMPET,** 9052552525 | **MADHINAGUDA,** 9052225052 | **HABSIGUDA,** 9154903697 | **B.N.REDDY NAGAR,** VARUN: 9985611132 | **SERILINGAMPALLY,** PAVAN MOTORS: 7981789884 | **SHAMSHABAD,** ADARSHA AUTOMOTIVE: 9703492222 | **TRIMULGHERRY,** ACER: 9154073240. **KARIMNAGAR:** ADARSHA AUTOMOTIVES: 7799784428 | ADARSHA AUTOWORLD: 7337442380 | VARUN MOTORS: 9640248417 **WARANGAL:** ADARSHA AUTO WORLD: 8121008962 | ADARSHA AUTOMOTIVES: 8886236633 | WIN MOTORS: 9160170946 **NALGONDA:** PAVAN MOTOR: 8790902165 | **NIZAMABAD:** VARUN MOTOR: 8886991662 | **MAHABUBNAGAR:** SRI JAYARAMA MOTOR: 8096990091.



దామరచర్లలో సోమవారం మంత్రులు, జెన్‌కో, బిహెచ్‌ఇఎల్ అధికారులతో ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష

# మనమే ఫస్ట్

>> అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి ఆల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, యర్రబెల్లి దయాకర్‌రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పరిశీలించారు. హైద్రాబాద్ నుండి హెలికాప్టర్‌లో నేరుగా ప్రాజెక్ట్‌కు చేరుకున్న ఆయనకు జెన్‌కో అధికారులు సిఎండి దేవులపల్లి ప్రభాకర్, డైరెక్టర్ అజయ్‌లు సాదరంగా స్వాగతం పలి కారు. ముందుగా ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సుమారు రూ.30 వేల కోట్లతో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మిస్తున్న థర్మల్ ప్రాజెక్ట్ యొక్క సమగ్ర సమాచారాన్ని అధికారులు ఆయనకు వివరించారు. పనుల పురోగతిపై ప్రతి అంశాన్ని సిఎం కెసిఆర్ అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జాతీయ హరిత ట్రిబ్యునల్ ప్రాజెక్ట్ వలన పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందా అంటూ నివేదిక కోరిన నేపథ్యంలో నివేదిక ఇచ్చిన అనంతరమే పనులు చేపట్టాలంటూ పేర్కొనడంపై (ఎన్‌జిటి) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి అందజేసిన నివేదిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 450 అడుగుల ఎత్తులో నిర్మించిన బాయిలర్‌ను లిఫ్ట్‌లో వెళ్లి పరిశీలించారు. ఈఎస్‌పి, నీటి నిల్వ రిజర్వాయర్, బూడిద నిల్వ పాయింట్, రైల్వే లైన్ పనుల పురోగతిపై అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం జెన్‌కో నిర్మాణ సంస్థ బిహెచ్‌ఇఎల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్లాంట్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని, ఎక్కడా రాజీ పడవద్దని ముఖ్యమంత్రి అన్నారు. ప్లాంట్ అవసరాలకు కనీసం 30 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా, నీటి నిల్వలు, బూడిద ప్లాంట్ల ఏర్పాటు తదితర అవసరాలను ముందు చూపుతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్ట్, అద్దంకి హైవేను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్లాంట్ నిర్మాణం చేపట్టామన్నారు. సిబ్బందికి అవసరమైన క్వార్టర్స్ నిర్మాణం కోసం, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్‌లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు మరో 100 ఎకరాలు ప్రత్యేకంగా సేకరించాలని సూచించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, సూపర్ మార్కెట్, కమర్షియల్ కాంప్లెక్స్, హాస్పటల్, స్కూల్, మల్టీప్లెక్స్ తదితర అత్యాధునిక సదుపాయాలు సిబ్బందికి అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దామరచర్ల హైవే నుండి ప్లాంట్ వరకు ఫోర్‌లైన్ సిసి రోడ్డు ఏర్పాటుకు మంజూరు చేయాలని సిఎం కార్యదర్శి స్మితాసబర్వాల్‌ను ఆదేశించారు. కరోనా వలన రెండు సంవత్సరాలు వృధాగా గడిచిపోయాయని లేకపోతే అనుకున్న సమయానికే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమయ్యేదని సిఎండి ప్రభాకర్‌రావు ముఖ్యమంత్రికి వివరించగా నిర్మాణం పనులపై జెన్‌కో, బిహెచ్‌ఈఎల్ అధికారులను కెసిఆర్ అభినందించారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించి నట్లుగానే పరిహారం అందజేయాలని, అనుకున్న సమయానికే వచ్చే ఏడాది తొలి దశ ఉత్పత్తి, డిసెంబర్ నాటికి రెండవ యూనిట్ ద్వారా ఉత్పత్తి ప్రారంభించేలా పనులు వేగిరం చేయాలని సూచించినట్లు సమాచారం. అనంత రం స్థానిక సమస్యలపై ప్రజా ప్రతినిధులు, నాయకులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి పరిష్కారం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంసి.కోటిరెడ్డి, జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు నోముల భగత్, రవీంద్రనాయక్, కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, గాదరి కిశోర్, సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ నరిసింహారావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జడ్‌పి ఛైర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, దీపిక, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, టూరిజం ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నిరసనలు, అరెస్ట్‌లు...**

మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను సిఎం కెసిఆర్ రాక సందర్భంగా బాధిత రైతుల పక్షానజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ నిరసన కార్యక్రమం చేపట్టారు. పర్యటన సందర్భంగా ముందుస్తుగానే కాంగ్రెస్ నాయకులను తెల్లవారుజామునే అరెస్ట్‌లు చేసినప్పటికీ శంకర్‌నాయక్ వారికి చిక్కకుండా ముఖ్యమంత్రి ప్లాంట్ వద్దకు చేరుకునే సమయానికి దామరచర్ల, అడవిదేవులపల్లి మండలపార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, బాలునాయక్‌లతో కలసి బాధిత రైతులతో పెద్ద ఎత్తున ప్లాంట్‌కు చేరుకునేందుకు రావడంతో గుర్తించిన పోలీసులు వీర్లపాలెం వద్దనే వారిని అడ్డుకున్నారు. మరోవైపు ప్లాంట్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి కనీసం మీడియాను కూడా అనుమతించకపోవడంతో కొందరు బాధిత రైతులు ప్లాంట్ ఎదుట బైఠాయించడంతో వారిని పోలీసులు ఈడ్చుకెళ్లి వాహనాలలో స్టేషన్‌కు తరలించారు.

సిఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాటులో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మీడియాను అనుమతించకపోవడమే గాక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను కూడా తీవ్రంగా ప్రతిఘటించడంతో ఒకదశలో తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని పరిమిత సంఖ్యలో ప్రజాప్రతినిధులను, నాయకులను లోనికి తీసుకు వెళ్లారు. ముఖ్యమంత్రి పర్యటన మొత్తం మీద ఒక్క మీడియా ప్రతినిధిని కూడా అనుమతించకపోవడం కొసమెరుపు. దీంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గేటు బయటే పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:28/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 739982
2nd Prize Rs.7000/- 21013
3rd Prize Rs.3500/-
13527 15688 54152 56077 62647
71916 82324 85019 85186 86621
4th Prize Rs.200/-
0598 1819 2426 2507 2584 3893 4322
7281 7521 7671
5th Prize Rs.100/-
0663 1183 1920 4904 5772 6034 6461
7744 7998 8152
6th Prize Rs.50/-
0032 1536 3473 5260 6494 7662 9179
0133 1597 3477 5285 6559 7672 9298
0277 1708 3636 5313 6594 7721 9312
0421 1760 3712 5540 6724 7836 9353
0433 1890 3724 5614 6815 7852 9364
0592 1903 3908 5673 6879 7926 9519
0629 2218 4125 5906 6901 8036 9580
0681 2602 4191 6025 7002 8123 9602
0861 2842 4563 6038 7031 8442 9719
1155 2940 4603 6054 7132 8472 9805
1282 2959 4783 6181 7317 8479
1403 2971 4959 6244 7399 8506
1425 3014 5042 6304 7427 8577
1483 3262 5063 6307 7518 8789
1494 3312 5201 6462 7554 8836

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 249395
2nd Prize Rs.7000/- 42472
3rd Prize Rs.3500/-
01678 02653 07103 08397 36301
56809 63942 79657 88643 95880
4th Prize Rs.200/-
0788 3535 5332 5447 5487 6914 7762
8120 9089 9694
5th Prize Rs.100/-
0554 0711 0782 1954 2835 3412 4245
5475 7718 9678
6th Prize Rs.50/-
0046 2131 3609 4969 6344 7912 8806
0215 2139 3706 5108 6531 7914 8853
0263 2145 3792 5271 6539 7935 8877
0508 2256 3822 5301 6579 7964 9147
0542 2313 3954 5309 6734 7980 9405
0577 2587 4134 5495 6994 8104 9409
0589 2609 4158 5610 7037 8126 9424
0858 2906 4205 5671 7136 8135 9719
0962 2953 4259 5804 7176 8164 9781
1047 3176 4287 5820 7439 8186 9984
1585 3204 4334 5822 7497 8318
1698 3420 4452 5925 7585 8354
1741 3480 4500 6009 7651 8398
1756 3483 4760 6019 7692 8514
2007 3549 4812 6071 7853 8569

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:28/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 926587
2nd Prize Rs.7000/- 46263
3rd Prize Rs.3500/-
09404 12520 28958 37185 45324
56881 67633 76015 91068 96912
4th Prize Rs.200/-
0925 2191 3958 4770 7001 7421 7625
8232 8971 9400
5th Prize Rs.100/-
0491 1996 2077 6225 6896 7010 7251
7265 8334 9575
6th Prize Rs.50/-
0031 1365 2900 3989 5622 7440 9348
0051 1601 2948 4001 5764 7593 9373
0052 1633 2997 4100 5780 7688 9402
0121 1639 3143 4246 5819 7839 9560
0356 1780 3147 4360 5869 7842 9606
0506 1782 3164 4489 5934 8138 9734
0582 1864 3203 4689 6009 8139 9846
0678 1998 3312 4698 6049 8624 9862
0939 2030 3328 4709 6176 8625 9893
1003 2179 3354 4760 6290 8633 9998
1048 2253 3409 5018 6455 8715
1094 2261 3631 5098 6612 8899
1115 2481 3644 5287 6978 8961
1164 2722 3669 5415 7162 9113
1181 2802 3919 5505 7258 9294

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 529826
2nd Prize Rs.7000/- 70314
3rd Prize Rs.3500/-
03116 11122 14770 20626 25642
42360 77972 82889 96649 98565
4th Prize Rs.200/-
1760 1782 1878 1916 2619 5640 6326
7719 8658 9868
5th Prize Rs.100/-
1912 2513 2999 4407 5275 5505 7439
8880 9401 9693
6th Prize Rs.50/-
0035 1397 3451 4619 6543 8091 9305
0142 1419 3490 4710 6569 8398 9314
0188 1677 3505 4804 6730 8545 9402
0230 1779 3513 4990 6837 8607 9423
0651 1858 3556 5131 6903 8674 9466
0750 2258 3629 5133 7171 8700 9469
0873 2303 3791 5308 7197 8995 9553
0883 2462 3954 5334 7791 9092 9920
1071 2718 4082 5361 7837 9106 9955
1139 2939 4141 5449 7850 9133 9973
1229 3087 4193 5460 7923 9175
1288 3190 4318 5593 7974 9220
1303 3195 4544 5910 8008 9272
1358 3273 4575 6292 8043 9296
1377 3415 4576 6322 8066 9297

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:28/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 457638
2nd Prize Rs.7000/- 50275
3rd Prize Rs.3500/-
00354 18393 20222 31003 57412
68122 75954 81314 85164 94784
4th Prize Rs.200/-
0038 0197 0327 1981 2084 4264 4651
5673 8927 9169
5th Prize Rs.100/-
2425 3220 4909 5794 7859 8375 8432
8821 8885 9217
6th Prize Rs.50/-
0013 1006 2742 4587 5806 7349 8706
0119 1219 3023 4648 5907 7370 8795
0172 1232 3314 4669 6139 7426 9246
0180 1351 3448 4678 6333 7447 9496
0184 1797 3682 4827 6444 7474 9510
0247 1921 3798 4846 6472 7654 9529
0298 2029 3846 4937 6490 7757 9678
0535 2091 4048 5218 6552 7870 9841
0689 2109 4106 5227 6726 7896 9904
0727 2119 4134 5269 6776 8034 9946
0757 2258 4177 5304 6920 8251
0820 2378 4269 5306 6971 8490
0830 2397 4343 5447 7012 8615
0904 2573 4429 5448 7153 8691
0907 2691 4496 5564 7198 8693

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 243154
2nd Prize Rs.7000/- 59521
3rd Prize Rs.3500/-
14015 26616 28712 29426 39408
44152 51729 69154 83122 98067
4th Prize Rs.200/-
0020 0623 1083 2275 5734 5878 6039
7281 8863 9150
5th Prize Rs.100/-
2200 2767 4583 4685 5671 6078 7892
8109 9537 9806
6th Prize Rs.50/-
0040 1791 3127 5124 6481 7437 9122
0061 1864 3324 5217 6521 7506 9232
0110 1925 3874 5245 6638 7633 9446
0257 2010 3945 5287 6640 7674 9493
0277 2171 3976 5305 6740 7815 9550
0456 2186 3985 5447 6808 7828 9732
0499 2201 4043 5463 6859 8035 9811
0540 2211 4302 5556 6938 8118 9837
0815 2336 4340 5794 6986 8213 9896
0971 2383 4513 5903 7035 8262 9963
1026 2500 4672 6158 7081 8274
1066 2740 4748 6175 7124 8346
1429 2756 4777 6231 7148 8523
1497 3042 4949 6349 7272 8577
1656 3091 5055 6423 7356 8580

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:28/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 329733
2nd Prize Rs.7000/- 86069
3rd Prize Rs.3500/-
08821 15653 25996 30161 40238
55159 57362 93587 98947 99593
4th Prize Rs.200/-
1308 1329 3392 3974 4516 5546 5903
6479 7968 8565
5th Prize Rs.100/-
0604 1952 3515 3837 4407 4896 6743
9328 9877 9953
6th Prize Rs.50/-
0021 1832 3192 4944 6225 7668 9002
0054 2037 3436 5232 6305 7943 9057
0311 2133 3458 5265 6415 8026 9123
0460 2457 3491 5327 6457 8104 9223
0541 2478 3495 5340 6512 8163 9258
0664 2504 3553 5390 6684 8197 9436
0849 2545 3647 5397 6787 8259 9582
0994 2591 3710 5452 6801 8270 9584
1025 2592 3866 5492 7026 8416 9604
1041 2659 4013 5666 7042 8458 9655
1195 2719 4246 5684 7080 8494
1235 2890 4583 5832 7287 8606
1258 2894 4621 5912 7329 8813
1345 3017 4659 6100 7352 8858
1824 3127 4780 6123 7360 8938

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 744756
2nd Prize Rs.7000/- 89272
3rd Prize Rs.3500/-
04781 25027 28571 62351 68932
79817 81952 82825 88051 94494
4th Prize Rs.200/-
0992 1430 3706 4315 4548 5673 6063
7266 7840 8857
5th Prize Rs.100/-
1911 4287 5452 5540 6060 6111 6622
7063 7844 9643
6th Prize Rs.50/-
0026 1543 3257 4330 5537 7083 9092
0051 1577 3402 4434 5901 7151 9137
0239 1582 3499 4629 5980 7163 9226
0246 2058 3507 4677 6057 7205 9252
0330 2159 3551 4908 6106 7239 9279
0369 2191 3583 4920 6110 7310 9315
0568 2194 3595 4980 6126 7315 9679
0642 2218 3691 5033 6271 7349 9933
0702 2295 3696 5042 6283 7391 9945
0809 2333 3826 5183 6378 7426 9969
1005 2486 3839 5240 6569 7680
1089 2555 3954 5241 6580 7785
1142 2624 3995 5252 6724 7828
1276 2902 4270 5377 6736 8418
1481 3103 4297 5434 7014 8908

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:28/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 643846
2nd Prize Rs.7000/- 32399
3rd Prize Rs.3500/-
15192 21181 34350 35787 46460
54855 62641 76104 82240 93163
4th Prize Rs.200/-
0342 1042 2682 2802 3127 4478 6295
7565 8908 8971
5th Prize Rs.100/-
0378 1328 1928 3380 3539 3577 3590
5547 5693 6394
6th Prize Rs.50/-
0082 1670 3244 4394 5773 7060 8958
0101 1689 3368 4413 5911 7284 9033
0117 1791 3459 4483 6067 7336 9054
0348 1795 3593 4524 6107 7389 9266
0380 1834 3615 4652 6145 7393 9372
0446 1992 3621 4703 6169 7731 9539
0557 2200 3724 4846 6255 7929 9549
0832 2343 3988 4967 6314 8005 9578
0876 2347 4102 4981 6508 8006 9762
0900 2354 4123 5014 6525 8472 9900
0949 2367 4321 5151 6654 8594
0966 2829 4335 5156 6735 8812
1011 2885 4340 5572 6759 8822
1476 2887 4349 5715 6813 8860
1635 3089 4356 5718 7053 8915

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 837542
2nd Prize Rs.7000/- 47878
3rd Prize Rs.3500/-
05456 07362 21035 31408 31735
45655 71552 78680 82167 95801
4th Prize Rs.200/-
0770 2130 3900 4751 5702 7546 8333
8346 8839 9683
5th Prize Rs.100/-
0168 0223 2054 3207 6583 6692 6891
8669 9775 9832
6th Prize Rs.50/-
0015 1444 3015 4550 6755 8094 9037
0068 1727 3088 4792 6778 8181 9059
0072 1731 3152 4968 6832 8215 9275
0246 1905 3276 5075 6973 8252 9300
0533 2068 3284 5143 7005 8308 9364
0583 2135 3335 5175 7168 8345 9554
0623 2145 3508 5268 7231 8467 9565
0954 2216 3675 5404 7416 8494 9654
0959 2230 3848 5435 7522 8543 9752
1029 2308 3920 5453 7533 8553 9813
1116 2622 4185 5740 7598 8560
1170 2706 4237 5881 7769 8712
1228 2742 4280 6484 7856 8850
1279 2792 4339 6676 7996 8994
1299 2948 4343 6744 8011 9028

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:28/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 321304
2nd Prize Rs.7000/- 65145
3rd Prize Rs.3500/-
19264 21704 32504 43479 54356
65565 76193 76706 87277 98632
4th Prize Rs.200/-
0822 1965 4398 4841 5039 6098 6615
7658 9134 9920
5th Prize Rs.100/-
0000 0261 0852 1114 2043 3801 4992
5176 8572 9929
6th Prize Rs.50/-
0026 1372 2876 4802 6483 7452 8876
0042 1601 2904 4999 6547 7565 8884
0204 1696 3046 5036 6686 7749 8914
0477 1751 3179 5411 6688 7884 9069
0621 1768 3268 5506 6698 7918 9402
0629 1889 3276 5537 6741 7973 9431
0737 1901 3611 5554 6783 8044 9473
0763 2005 3761 6014 6815 8105 9625
0771 2084 3799 6035 6821 8322 9656
1028 2457 3923 6150 6838 8337 9691
1038 2528 4073 6183 6971 8435
1165 2542 4322 6300 7063 8488
1226 2543 4417 6326 7110 8489
1229 2737 4621 6369 7320 8586
1254 2811 4801 6457 7446 8790

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 386589
2nd Prize Rs.7000/- 75713
3rd Prize Rs.3500/-
18342 29829 31918 42499 53417
64153 75334 86147 97318 97899
4th Prize Rs.200/-
0444 1014 2958 3358 6027 6488 7469
8585 9185 9851
5th Prize Rs.100/-
0811 2307 2709 3395 3424 6541 6684
9396 9457 9874
6th Prize Rs.50/-
0028 1363 2927 4292 6252 8360 9247
0134 1439 2950 4343 6439 8377 9254
0155 1458 2964 4422 6471 8482 9595
0275 1559 3007 4750 6564 8498 9664
0395 1643 3093 4761 6656 8534 9673
0596 1660 3263 5081 6657 8562 9713
0671 1841 3366 5278 7019 8616 9736
0682 1986 3588 5353 7169 8687 9879
0710 2005 3694 5489 7261 8725 9920
0800 2058 3843 5637 7335 8787 9949
0813 2175 4078 5750 7370 8790
0902 2376 4097 5777 7445 8837
0995 2404 4216 5832 7623 8872
1212 2605 4217 6087 7779 9016
1298 2847 4224 6106 7914 9142

# నేడు ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్స్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నేడు(మంగళవారం) స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే దోస్త్ ద్వారా 4 విడతల్లో అవకాశం కల్పించారు. ఆ తరువాత ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో అలాగే ఎయిడెడ్ కాలేజీల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నారు. నవంబర్ 7న మొదటిసారి స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించారు. ఆ తరువాత మరోసారి స్పాట్ అడ్మిషన్లకు అవకాశమిచ్చారు. ఇప్పుడు మూడోసారి నేడు(మంగళవారం నవంబర్ 29)న స్పాట్ అడ్మిషన్-3కి అవకాశం కల్పించినట్లు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అయితే ఇది కేవలం ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు.. అలాగే ఎయిడెడ్ కాలేజీల్లోని సెల్ఫ్‌ఫైన్డాన్స్ కోర్సులకు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అవకాశమిచ్చారు.

# మల్లారెడ్డి ఐటి రైడ్స్ కేసులో మొదటి రోజు పూర్తయిన విచారణ

## 12 మందిని విచారించిన ఐటి అధికారులు, మల్లారెడ్డి గైర్హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్28:** కార్మిక మంత్రి మల్లారెడ్డి సంస్థలు,కాలేజీలపై ఐటీ రైడ్స్ కేసులో మొదటి రోజు విచారణ పూర్తయింది. సోమవారంనాడు 12 మందిని ఐటీ శాఖ అధికారులు విచారించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మరి కొంతమందిని కూడా విచారించనున్నారు. సోమవారం మొదటి రోజు మంత్రి మల్లారెడ్డి తమ్ముడు గోపాల్‌రెడ్డి, కుమారుడు భద్రారెడ్డి,అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి సహా 12 మంది ఐటీ అధికారుల ముందు హాజరయ్యారు. ఐటీ విచారణకు వచ్చిన వారిలో ఎంఎల్ఆర్ఐటీ కాలేజీ ఛైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి,మల్లారెడ్డి విద్యాసంస్థలకు చెందిన శివకుమార్‌రెడ్డి,నర్సింహారెడ్డి, త్రిశూల్‌రెడ్డి, మెడికల్ కాలేజీ డైరెక్టర్ రామస్వామిరెడ్డి ఉన్నారు. మల్లారెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ మాధవి,మెడికల్ కాలేజీ అకౌంటెంట్,ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్, మల్లారెడ్డి ఎడ్యుకేషన్ గ్రూప్‌నకు చెందిన ఇద్దరు అకౌంటెంట్స్ ఉన్నారు. మహేందర్‌రెడ్డికి సోమవారం విచారణకు రావాలని ఐటీ అధికారులు చెప్పనందునే ఆయన విచారణకు రాలేదని అధికారులు తెలిపారు.

కాగా, ఐటీ అధికారులకు పూర్తిగా సహకరించామని మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. విచారణలో అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చామన్నారు. అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని ఐటీ అధికారులు తమకు చెప్పినట్లు తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ వరకు తమ ఎడ్యుకేషన్ సొసైటీకి సంబంధించిన విషయంలో చాలా మందికి నోటీసులు పంపించారని తెలిపారు. క్లర్కు స్థాయి నుంచి అకౌంటెంట్ డైరెక్టర్ల వరకూ నోటీసులు ఇచ్చారని చెబుతున్నారు. డబ్బులు,ఆర్థిక లావాదేవీలకు సంబంధించి తననేమీ ఐటీ శాఖ అధికారులు ప్రశ్నించలేదని లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. తాను ఎంఎల్ఆర్ఐటీ ఛైర్మన్‌గా మాత్రమే ఉన్నానని, ఆర్థిక లావాదేవీలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. తాను కాలేజీలో పిల్లల ఫిట్‌నెస్,స్పోర్ట్స్ విషయాలు మాత్రమే చూసుకుంటానని, ఇదే విషయాన్ని ఐటీ అధికారులకు చెప్పానన్నారు. మళ్లీ రావాలని ఐటీ అధికారులు తనకు చెప్పలేదన్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి... తమ కాలేజీకి సంబంధించిన కొంతమందిని కూడా విచారించారని తెలిపారు. ఈనెల 30వ తేదీన మరోసారి విచారణకు రావాలని నరసింహారెడ్డి,త్రిశూల్‌రెడ్డికి ఐటీ అధికారులు చెప్పారు. తమను ఎలాంటి ప్రశ్నలు ఐటీ అధికారులు అడగలేదన్నారు. ఆర్థిక లావాదేవీలు, కాలేజీ విషయాలు అడగలేదన్నారు. ఎల్లుండి విచారణకు హాజరవుతామని నరసింహారెడ్డి,త్రిశూల్‌రెడ్డి తెలిపారు. గత వారం మంత్రి మల్లారెడ్డి ఇండ్లు,ఆఫీసులు,కాలేజీలతో పాటు ఆయన బంధువులు,సన్నిహితుల ఇళ్లలో ఐటీ అధికారులు రెండున్నర రోజుల పాటు సోదాలు నిర్వహించారు. భారీగా నగదుతో పాటు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నవంబర్ 28న విచారణకు హాజరు కావాలని మంత్రి మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు,ఉద్యోగులకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు విచారణకు మల్లారెడ్డి హాజరు కాలేదు. తన తరఫున తన ఆడిటర్ విచారణకు హాజరవుతారని ఆయన తెలిపారు. ఉప్పల్‌లో జరగనున్న పలు కార్యక్రమాల్లో తాను పాల్గొనాల్సి ఉందని, అందుకే విచారణకు వెళ్లలేకపోతున్నానని చెప్పారు. నోటీసులు అందుకున్న ఇతరలంతా విచారణకు హాజరవుతారని తెలిపారు. మరోవైపు,విచారణ నేపథ్యంలో ఐటీ కార్యాలయం వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి తమ ముందు విచారణకు హాజరు కావాలని మల్లారెడ్డి సహా 16 మందికి ఐటీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఐటీ నోటీసులు అందుకున్న వారిలో మల్లారెడ్డి,మహేందర్‌రెడ్డి,భద్రారెడ్డి,కీర్తిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రేయారెడ్డి,ప్రవీణ్‌రెడ్డి,సంతోష్‌రెడ్డి,త్రిశూల్‌రెడ్డి, జైకిషన్,రాజేశ్వర్‌రావు,ఇద్దరు ప్రిన్సిపల్స్ తదితరులు ఉన్నారు. మూడురోజుల పాటు వీరిని ఐటీ అధికారులు విచారిస్తున్నారు.



గోవాలో సోమవారం ఇఫీ వేడుకలో చిరంజీవి దంపతులు, అక్షయ్‌కుమార్, కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్

# జీవితాంతం సినిమా రంగంలోనే ఉంటా: మెగాస్టార్

## ఇఫీ వేడుకల్లో 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్న చిరంజీవి

**పనాజీ, నవంబర్28:** గోవాలో జరిగిన 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ముగింపు వేడుకలో మెగాస్టార్ చిరంజీవి ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ..తాను ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. గతంలో నిర్వహించిన చలన చిత్రోత్సవాల్లో ఒక్క దక్షిణాది నటుడి ఫోటో లేకపోవడంపై చాలా బాధపడ్డానన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇఫీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

“నేను ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించా. శివశంకర వరప్రసాద్ అనే నాకు..సినీ పరిశ్రమ చిరంజీవిగా మరో జన్మనిచ్చింది. చిత్ర పరిశ్రమలో 45 ఏళ్ల ప్రయాణం నాది. మధ్యలో ఓసారి రాజకీయాల్లోకి వెళ్లా..అప్పుడే సినిమా విలువ ఏంటో తెలిసింది..ఏ రంగంలో అయినా అవినీతి ఉండొచ్చు..చిత్రరంగంలో ఉండదు. ఇక్కడ టాలెంట్ ఒకటే ఉన్నతస్థాయికి తీసుకెళ్తుంద్ని అని చిరంజీవి అన్నారు. తానీ స్థాయిలో ఉండటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులే కారణమని, వారి ప్రేమకు తాను దాసున్నన్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన చలన చిత్రోత్సవాల్లో ఒకదానికి వచ్చానని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఆ సందర్భంగా జరిగిన అవార్డు ఫంక్షన్‌లో దక్షిణాదికి చెందిన ఒక్క హీరో ఫోటో కూడా లేకపోవడం చూసి చాలా బాధపడ్డానన్నారు. ఇదొక ప్రత్యేక అవార్డు. ఈ క్షణం కోసం తాను దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్నానని చిరంజీవి అన్నారు. సినిమా ఎక్కడైనా తీయొచ్చు. కానీ, అది భారతీయ సినిమా అని గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు ప్రాంతీయభేదాలుపోయి భారతీయ సినిమా అనే రోజు వచ్చింది. తనకు యువ హీరోలు పోటీ కాదని, తానే వాళ్లకు పోటీ అని, వాళ్లకు ఇక కష్టకాలమే అని చిరంజీవి (నవ్వుతూ) అన్నారు.

# కుట్రలతో పాదయాత్ర ఆపలేరు

>> కరీంనగర్ నుండి నిర్మల్ వెళుతుండగా మార్గ మధ్యలో జగిత్యాలలో బండి సంజయ్‌కుమార్‌కు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికి పాదయాత్రకు అనుమతి లభించినందున,టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించాలనుకున్నామని,అందుకే ఒకరోజు ముందు వెళ్లి పూజలు చేసుకుందాం అంటే అవకాశం కూడా ఇవ్వడం లేదని అన్నారు.ఆదివారం పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారని,మొదటి సభ నిర్వహించుకోవాలని అనుమతిచ్చి,ఆ తరువాత కుంటి సాకులతో అడుగడుగునా అడ్డుకునే యత్నం చేశారని ఆరోపించారు.యాత్ర చేయడానికే వెళ్తే అరెస్ట్ చేస్తారు అనుకున్న కానీ అమ్మవారి దర్శనం కోసం వెళ్తుంటే జగిత్యాలలో అరెస్ట్ చేయడం సరికాదన్నారు. హైకోర్టు ఉత్తర్వుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.కోర్టు ఆదేశాలకు అనుగుణంగా పాదయాత్రను కొనసాగిస్తామని తెలిపారు.

కేసులు పెట్టి,పిడీయాక్ట్ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టిందెవరని ఎంపి సంజయ్‌కుమార్ మండిపడ్డారు.బైంసాలో పాదయాత్ర చేస్తే ఇవన్నీ బయటకొస్తాయనే భయంతోనే బైంసాకు వెళ్లకుండా ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు.

## వారం - వర్జ్యం

29-11-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
షష్ఠి మ.03-30; శ్రవణం మ.01-28
వర్జ్యం సా.5-12 ల 06-41
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. విశేష వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** కుటుంబ ఖర్చులు అధికం. దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ముహూర్తం ఖరారు

>> ఛాంబర్‌లో బాధ్యతలను నిర్వహిస్తారు. అదే రోజు నుండి ప్రభుత్వం తన కార్యకలాపాలను నిర్వహించనుంది. అప్పటికల్లా కొత్త భవనం పనులు పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ నిర్మాణ సంస్థను ఆదేశించారు. కాగా సచివాలయ కొత్త భవనం నాణ్యతా ప్రమాణాలతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటోంది. వీటి నిర్మాణం పనులు ఇప్పటికే 90 శాతం పైగా పూర్తియ్యాయి. మిగిలిన పనులు కూడా శరవేగంతో జరుగుతున్నాయి. ఇదే సమయంలో మంత్రులు, సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శుల చాంబర్లు, సెక్షన్ కార్యాలయాలు కూడా శరవేగంగా సిద్ధమవుతున్నాయి. వైరింగ్, ఫర్నిచర్ ఏర్పాట్లకు సంబంధించిన పనులు సైతం చకచకా జరుగుతున్నాయి. మొత్తం ఈ పనులన్నింటిలోనూ సుమారు 3 వేల మంది కార్మికులు మూడు షిప్టుల్లోన పనులు చేస్తున్నారు. ఇటీవలే సచివాలయం పై భాగాన డోమ్‌లను ఏర్పాటుశారు. దీనికి సంబంధించి డోమ్‌ల కాంక్రీట్ పనులు పూర్తికావచ్చాయి. అలాగే సచివాలయ భవనం లోపల అన్ని రకాల పనులు ఏక కాలంలో జరుగుతున్నాయి. సచివాలయం వెనక భాగంలో గుడి కోసం 1500 గజాల్లోను, చర్చి కోసం 500 గజాల్లోనూ, మసీదు కోసం 1500 గజాల్లో నిర్మాణం పనులు జరుగుతున్నాయి. వీటి పనులు కూడా దాదాపు 90 శాతానికి పూర్తయ్యాయి. పార్లమెంట్ ఆవరణలో ఉన్నట్లుగానే సచివాలయం ప్రాంగణంలో కూడా రెండు భారీ ఫౌంటెయిన్లను ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన పనులన్నింటిని డిసెంబర్ నెల చివరి వారానికి కల్లా పూర్తి కానున్నాయి. అనంతరం ఈ భవాన్ని సాధారణ పరిపాలన శాఖకు అప్పగించనున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయ కొత్త భవనానికి ముహూర్తం ఫిక్స్ అయింది.

# రాష్ట్రంలో తాజా కేసులు 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్28:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఒక్క రోజులో 2 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,076 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో4896 మందికికరోనాపరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,02,653 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,905 మంది కోలుకోగా (99.50శాతం) సోమవారం 7మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 60కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో1 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# రాష్ట్రంలో త్వరలో ఐఏఎస్‌ల బదలీలు!

**15 నుండి 25 మందికిపైగా స్థానచలనం**

**యేళ్లతరబడి పాతుకుపోయిన వారిపై దృష్టి**

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** త్వరలో ఐఏఎస్‌ల బదిలీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏ క్షణం అయినా బదిలీకి సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా 15 నుండి 25 మందికిపైగా ఐఏఎస్‌లకు స్థానచలనం కానుంది. ఎన్నికలకు ఏడాది ముందు పాలనా పరమైన ప్రక్షాళన చేస్తున్నారు. ఇందులో భాగంగానే కలెక్టర్లు, ముఖ్య కార్యదర్శుల స్థాయిలోనబదిలీలు జరిగే వీలున్నట్లు తెలియవచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించిన కసరత్తు కూడా దాదాపు పూర్తయింది. చాలా కాలం తర్వాత ఐఏఎస్‌ల బదిలీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ సారి చాలా కాలం నుండి ఒకే చోట పనిచేస్తున్న అధికారులకు బదిలీలు తప్పేటట్లు కనిపించడం లేదు. వీరిలో ముఖ్యంగా ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తూ కదలిక లేని పలువురు సీనియర్ల బదిలీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ప్రతీసారీ ఐఏఎస్‌ల బదిలీలకు సంబంధించి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, కార్యదర్శుల స్థాయిలోనే జరుగుతున్నాయి. పాలనాపరమైన సమస్యలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బదలీలుచేసే ఆలోచనలో కసరత్తు జరుగుతోంది. సమర్థతను దృష్టిలో ఉంచుకుని అటువంటి వారికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యేక పరిస్థితుల్లో మరికొన్ని బదిలీలు ఎప్పు డైనా చేసే వీలుంటుంది. అయితే తెలంగాణలో పలువురు ఐఏ ఎస్‌లు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి పనిచేస్తున్నా వారికి మాత్రం స్థాన చలనం ఉండడం లేదని పలువురు చెబుతున్నారు. వీరిలో కొందరు ఐఏఎస్‌లు నాలుగేళ్ల కంటే ఎక్కువ కాలం కొన్ని పోస్టుల్లో ఉండిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కొందరు ఏ పోస్టులో ఉన్నారో అదే పోస్టుల్లో ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఈ సారి బదలీల్లో కలెక్టర్లతో పాటు, ఏళ్ల తరబడి ఒకేచోట పనిచేస్తున్న మరికొందరిని సైతం కదిలించే అవకాశాలు కన్పిస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
ఫోన్: 040-23489000
9244-040-23396552,
ఫ్యాక్స్: 040-23310076,
పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ,
వెబ్‌సైట్: www.nims.edu.in
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఆర్.సి.నెం. PL-II/02/2022/NS విభాగానికి పరికరాలు/టెండరు ఫైలు తేది: 24.11.2022
ఇ-ప్రొక్యూర్‌మెంట్ (www.eprocurment.gov.in) పోర్టల్ ద్వారా న్యూరోసర్జరీ విభాగం కోసం న్యూరో నేవిగేషన్ పరికరాల సరఫరా కోసం బిడ్‌లు ఆహ్వానింపబడుచున్నవి. వివరాల కొరకు http://www.eprocurement.telangana.gov.in
సం/-. మెడికల్ సూపరింటెండెంట్.
DIPR.No.2448-DP/CL/Advt/1/2022-23
తేదీ: 28.11.2022



## 'బిసి బంధు' పెట్టకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

### 14 బిసి సంఘాల సమావేశంలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బిసిబంధు పథకాన్ని ప్రవేశపెట్టి పదివేలకోట్లు కేటాయించాలని 15 బిసిసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం బిసి భవన్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనికి 14బిసి సంఘాల నాయకులు పాల్గొనగా.. ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బడ్జెట్ 20వేల కోట్లకు పెంచి..బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు ఆర్థికశాఖమంత్రి హరీశ్‌రావు, బిసిసంక్షేమశాఖ మంనరతి గంగుల కమలాకర్‌ను కలిసి బిసిల బడ్జెట్ పెంచాలని చర్చలు జరపడం జరిగిందన్నారు. అలాగే సిఎం కెసిఆర్ 15నెలల క్రితం నెలలో "బిసిబంధు "పథకం పెడతామని హామీ ఇచ్చారని ఈదఫా బిసిల బడ్జెట్ పెంచకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**బిసి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కారుపాకల సరోజ**

బిసిసంక్షేమసంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి జిల్లాకు చెందిన కారుపాకల సరోజ నియమితులయ్యారు. ఈమేరకు జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు నీలం వెంకటేష్, విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు జి.అనంతయ్య, తెలంగాణ బిసిసంఘం అధ్యక్షులు సి.రాజేందర్, బిసియువజన సంఘం కన్వీనర్ టి.రాజ్‌కుమార్, కృష్ణయాదవ్, భూపేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యం

### మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిలో బిసి కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతిబాపూలే సాధించాలనుకున్న సమసమాజ నిర్మాణం ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ సభ్యుడు కె కిషోర్‌గౌడ్ అన్నారు. జ్యోతిబాపూలే కలలు గన్న బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సీఎం వల్లనే సాకారం అవుతుందన్నారు. జ్యోతిబా పూలే 132వ వర్ధంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నాయకులు లింగం గౌడ్, బంగారు శ్రీను, చందు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం అవుతుందని, సమాజంలోని అంటరానితనం తొలగిపోతుందని ఆ రోజుల్లోనే గ్రహించిన మహాత్మా జ్యోతిబా పూలే తన భార్యకు విద్యను నేర్పించి ఉపాధ్యాయురాలుగా చేశారని కిషోర్ గౌడ్ కొనియాడారు. ఆ తరువాత సావిత్రిబాయి పూలే ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి విద్యను నేర్పించారని అన్నారు. జ్యోతిబా పూలే ఆలోచనా విధా నాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ మహాత్మా జ్యోతిబాపూలే పేరు మీద 300కు పైగా బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బీసీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యను పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బం దులు పడుతున్న విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే పేరు మీద విదేశాల్లో ఉన్నత విద్య కోసం రూ. 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను అందిస్తున్నారని చెప్పారు. జ్యోతిబాపూలే ఆశాయాలు కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతాయని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పరిగి మునిసిపల్ కౌన్సిల్ :: వికారాబాద్ జిల్లా
ఇమెయిల్ : parigimunicipality@gmail.com
Lr.No.MCP/E/65/2022 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 28.11.2022
పరిగి మునిసిపాలిటీలో మునిసిపల్ సాధారణ నిధి(గ్రీన్ బడ్జెట్ నిధుల క్రింద HH నుండి) బస్తీదవాఖానా, ట్రీ పార్క్‌లు, Hdpe పైప్‌లైన్ మరియు JCB వినియోగ నియామకానికి నమోదిత కాంట్రాక్టరుల నుండి టెండర్లు కోరబడుతున్నవి. మునిసిపల్ కమిషనర్ 03.12.2022 మ.3.00గం. వరకు టెండర్ స్వీకరిస్తారు. మరియు దానిని అదే తేదీన మ.3.15గం.ల వద్ద టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో కమిషనర్ తెరుస్తారు. టెండర్ల షెడ్యూల్ ఈ క్రింది విధంగా: 1. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ: 30.11.2022 మ.3.00గం. వద్ద. 2. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్‌ల దాఖలు: 03.12.2022 మ.3.00గం. వద్ద. 3. టెండర్ల తెరచుట: 03.12.2022 మ.3.15గం. వద్ద. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in ను దర్శించండి. లేదా పరిగి మునిసిపల్ కార్యాలయం. 9849907661/7013241881 సంప్రదించండి.
DIPR.No.9488-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.11.2022 సం/-. కమిషనర్, పరిగి మునిసిపాలిటీ.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీరు (R&B), హెడ్ క్వార్టర్స్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004
నిట్ నెం: T7/TS/SEHQC/ICO.2/22 తేది: 26.11.2022, 1) పనుల పేర్లు మరియు కాంట్రాక్టు అంచనా విలువ వివరములు: హైదరాబాద్, కుందన్‌బాగ్ యందలి ప్రభుత్వ నివాస క్వార్టరు ICO.2 నకు యావత్తూ రంగులు వేయటంతోపాటుగా నిర్దేశిత రిపేర్లు, మార్పులు, సివిల్ మరియు సానిటరీ మరమ్మతులు చేయుట, ECV: రూ.25,89,595/-, టెండరు జారీకి చివరి తేదీ మరియు సమయము: 28.11.2022న మ.1.00 గం.ల నుండి 02.12.2022న మ.3.00 గం.లు, టెండరు స్వీకరణకు చివరి తేది మరియు సమయము: 28.11.2022న మ.3.00 గం.ల నుండి 02.12.2022న మ.3.30 గం.వరకు, టెండరు తెరుచు తేదీ మరియు సమయము: 02.12.2022న సా.4.00 గం.లు. ఫోన్: 040-23232762, ఇ-మెఇయల్: serb_hqr@yahoo.co.in. మరిన్ని వివరములను https://tender.telangana.gov.in పై 28.11.2022న మ.1.00 గం.ల నుండి చూడవచ్చును.
DIPR.No.2450-DP/CL/Advt/1/2022-23, తేది: 28.11.2022 సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు

ఎవరికి సంబంధించినదో వారికి
1) నేను అనగా, ఆశా రబీందర్‌నాథ్ nee ఆశా జేత్‌మల్ సుజాన్, నివాసము 54, ఐరిస్, 14వ అంతస్తు, కఫ్ పరేడ్, ముంబాయి 400005, నాతరఫు న్యాయవాదులు మరియు సాలిసిటర్లు M/s. ధృవ్ లీలాధర్ & కంపెనీ ("తెలుపబడిన లేఖ") Mr. గులాబ్‌రాయ్ రామ్ చంద్ బాలానీ వారికి పంపబడిన దానిని, నా చేత తేది 22వ అక్టోబరు 1966న నిర్వహింపబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ, Mr. భగవాన్ దాస్ M. కుందనానీ మరియు Mr. గులాబ్‌రాయ్ రామ్‌చంద్ బాలానీ ("తెలుపబడిన POA") వారి పేరిట తరలించబడిన వ్యక్తులు (నష్టపరిహారము మరియు పునరావసము) చట్టం, 1954 క్రింద నాకు కేటాయించబడిన వ్యవసాయ భూములను నా తంపున వ్యవహరించేందుకు క్లెయిమ్ నెం.CAF నెం.B/B/B/13614/5616 ("తెలుపబడిన క్లెయిమ్") ద్వారా రద్దు చేయుచున్నాను. అంతేకాకుండా, తెలిపిన లేఖ ద్వారా నేను తెలుపబడిన POA ను వెనువెంటనే అనగా 14వ నవంబర్ 2022 నుండి రద్దు చేయుచున్నాను.
2) అంతేకాకుండా Mr. భగవాన్‌దాస్ M. కుందనానీ మరియు/లేదా Mr. గులాబ్‌రాయ్ రామ్ చంద్ బాలానీల సంయుక్తంగా మరియు విడివిడిగా నా యొక్క ఎరుకకు లేదా సమ్మతి లేకుండా, 1) Mr. కిషిన్ రామ్‌చంద్ బాలానీ, 2) Ms. వీణా జి. బాలానీ, 3) Mr. ఆశిక్ బాలానీ, 4) Mr. దేవ్‌రాజ్ కిషిన్ బాలానీలను నా యొక్క అటార్నీలుగా నియమించినట్లుగా తెలిసికొనియున్నాను. నేను మరియొక లేఖ తేది 14 నవంబర్ 2022 ద్వారా నా యొక్క న్యాయవాదులు మరియు సాలిసిటర్లు M/s. ధృవ్ లీలాధర్ & కంపెనీ వారిచే 1) Mr. కిషిన్ రామ్‌చంద్ బాలానీ, 2) Ms. వీణా జి. బాలానీ, 3) Mr. ఆశిక్ బాలానీ, 4) Mr. దేవ్‌రాజ్ కిషిన్ బాలానీలకు లేఖ రాసియున్నాను మరియు వారి నియామకాన్ని రద్దు చేసియున్నాను మరియు వారిని నా తరఫున ప్రాతినిధ్యం వహించుట నుండి మానుకొనుటకు మరియు ఎటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకొనడం నుండి వెనువెంటనే అనగా 14వ నవంబర్, 2022 నుండి ఆపివేయాలని తెలుపుకొన్నాను.
3) సాధారణ ప్రజానీకం ఇందుమూలముగా గమనించాల్సింది ఏమనగా, తెలుపబడిన POA క్రింద ఎవరేని వ్యక్తి/వ్యక్తులు నాయొక్క నియమితులైన అటార్నీలుగా ఉద్దేశ్యపూర్వకంగా క్లెయిమ్ చేసుకొన్న యెడల మరియు/లేదా ఉద్దేశ్యపూర్వకంగా Mr. భగవాన్‌దాస్ M. కుందనానీ మరియు/లేదా Mr. గులాబ్‌రాయ్ రామ్‌చంద్ బాలానీ మరియు/లేదా వారి ద్వారా తెలుపబడిన POA ప్రకారం వ్యవహరించిన పక్షంలో నమ్మరాదని హెచ్చరింపబడుచున్నారు.
4) మరింతగా హెచ్చరించబడునది ఏమనగా, ఏవేని ఉద్దేశ్యపూర్వక ఒప్పందాలు లేదా ఏవేని లావాదేవీలు, పత్రాలు లేదా వ్రాతపూర్వక పత్రాలు ఏవేని వ్యక్తి/లు ఉద్దేశ్యపూర్వకంగా నా ప్రతినిధులుగా నాచే నియమింపబడే అటార్నీలుగా తెలుపబడిన POA ద్వారా వ్యవహరించినట్లయితే మరియు/లేదా ఏదేని వ్యక్తి/లు ఉద్దేశ్యపూర్వకంగా Mr. భగవాన్‌దాస్ M. కుందనానీ మరియు/లేదా Mr. గులాబ్‌రాయ్ రామ్‌చంద్ బాలానీల ద్వారా నియమితులైన వారుగా లేదా వారి ద్వారా POA లుగా లేదా ఇతరత్రా నాకు కేటాయించబడిన భూమికి సంబంధించి క్లెయిమ్ చేసినట్లయితే లేదా ఏదేని ఇతర ఆస్థికి సంబంధించి వ్యవహరించినట్లయితే, అట్టిది పూర్తిగా చట్టవిరుద్ధము, నాకు సంబంధించి చెల్లుబాటు కాదు. ఒకవేళ అట్లు చేసినట్లయితే అట్టిదానికి సంబంధించి వారే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది.
ఈ యొక్క 29వ నవంబర్ 2022న నిర్వహింపబడినది.
సం/- ఆశా రబీంద్రనాథ్ nee ఆశా జేత్మల్ సుజాన్

### దక్కన్ కిచెన్ సబ్‌లీజ్ వ్యవహారం

## నందకుమార్‌కు మరో రెండురోజుల కస్టడీ

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసులో నిందితుడుగా అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న నందకుమార్‌ను మరో కేసులో విచారించేందుకు బంజారాహిల్స్ పోలీసులు సోమవారం కస్టడీలోకి తీసుకున్నారు. టాలీవుడ్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబుకు సంబంధించి ఫిలింనగర్‌లో వున్న స్థలాన్ని నంద కుమార్ గతంలో లీజుకు తీసుకుని దక్కన్ కిచెన్ పేరిట హోటల్‌ను నిర్వహించ సాగాడు. అయితే ఇక్కడ హోటల్ నిర్మాణం పోను కొంత ఖాళీస్థలం వుండగా దానిని నందకుమార్ ముగ్గురు వ్యక్తులకు సబ్‌లీజుకు ఇచ్చి వారి నుంచి కోటి రూపాయలకుపైగా డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 406, 420. 506 సెక్షన్ల కింద మూడు కేసులు నమోదయ్యాయి.

ఇదే సమయం లో సురేష్‌బాబు కూడా నంద కుమార్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తన స్థలాన్ని సబ్‌లీజుకు ఇచ్చే అధికారం అతనికి లేదని చెప్పడంతో దీనిపైనా కేసు నమోదయ్యింది. ఈ కేసులన్నీ ఫాంహౌస్ కేసులో నందకుమార్ అరెస్టయ్యాక నమోదు కావడం గమనార్హం. నందకుమార్ జైల్లో వున్న సమయంలో సురేష్‌బాబుకు చెందిన స్థలంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను బల్దియా తొలగించింది. వీటిపై కోర్టులో కేసులున్నాయని నందకుమార్ సతీమణి చిత్రలేఖ పోలీసులకు ఫిర్యాదు చేసిన బల్దియా అధికారులు పట్టించుకోలేదు. కాగా నందకుమార్‌పై నమోదైన ఈ కేసుల్లో అతన్ని మరింతగా విచారించేందుకు కస్టడీలోకి ఇవ్వాలని బంజారా హిల్స్ పోలీసులు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, రెండు రోజుల కస్టడీకి న్యాయమూర్తి అంగీకరించారు.

ఇందులో భాగంగా సోమవారం మొదటిరోజు బంజారా హిల్స్ పోలీసులు చంచల్‌గూడ జైల్లో వున్న నందకుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని మొదట ఉస్మానియా ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు.

అనంతరం నేరుగా పోలీసుస్టేషన్‌కు తరలించి సాయంత్రం నాలుగు గంటల వరకు విచారించి అనంతరం తిరిగి ఉస్మానియాలో వైద్యపరీక్షలు చేయించి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

### నిందితుడిని విచారించిన బంజారాహిల్స్ పోలీసులు

నందకుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు మంగళవారం కూడా విచారించనున్నారు.

కాగా తొలిరోజు విచా రణలో నంద కుమార్‌ను పోలీసులు సబ్‌లీజుకు సంబంధించిన అంశాలతోపాటు ఈ సందర్భంగా వచ్చిన డబ్బుల గురించి ఆరా తీశారని సమాచారం. నంద కుమార్‌ను కేవలం దక్కన్ కిచెన్ వివాదం, అక్కడి స్థలాన్ని చట్టవ్యతిరేకంగా సబ్‌లీజుకు ఇచ్చి, కోటి రూపాయలు తీసుకుని ఇద్దరిని మోసం చేసిన కేసులోనే విచారించామని, ఫాంహౌస్ కేసులో విచారణ చేయలేదని పోలీసులు చెప్పారు.

## ఎస్‌బిఐ ఎటిఎం చోరీకి విఫలయత్నం

### పోలీసు కదలికలతో దుండగుల పరారీ

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), నవంబరు 28, ప్రభాతవార్త:** గుర్తుతెలియని దుండగులు ఎటిఎం సెంటర్‌ను ధ్వంసంచేసి డబ్బులు కాజేసేందుకు విఫలయత్నం చేసి పోలీసుల రాకను గమనించి పారిపోయిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. షాపూర్‌నగర్‌లోని ఎస్‌బిఐ ఎటిఎం సెంటర్‌లోని సిసికెమెరాలను ధ్వసంచేసి ఎటిఎంను ధ్వంసం చేసేందుకు యత్నిస్తుండగా ఎటిఎంద్వార కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందింది. దీనితో కంట్రోల్‌రూమ్‌నుండి జీడిమెట్ల పోలీ సులకు సమాచారం అందటంతో పోలీసులు అప్రమత్తమై ఎటిఎం సెంటర్‌కు హుటా హుటిన చేరుకున్నారు. పోలీసుల రాకను గమనించిన ఎటిఎం నేరగాళ్లు అక్కడినుండి పారిపోయారు. ఎటిఎంను ధ్వర్యంచేసి దొంగతనానికి పాల్పడిన దుండగులు బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. సిసి పుటేజీల సహకారంతో పోలీసులు యత్నించగా వారు ఒక పథకం ప్రకారం ఎటిఎంలో అమర్చిన కెమెరాలను ధ్వర్యం చేయటంతో పాటు ఎటిఎం ధ్వంసంచేసేందుకు యత్నించిన తీరుతో వీరు పకడ్బందీ పథకం ప్రకారమే ఈ పనిచేసినట్లు భావిస్తున్నారు. ఈ మేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## హామీలు నెరవేర్చమంటే అరెస్టులు చేస్తారా?

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** సిఎం వస్తుంటే ప్రజా ప్రతినిధులను అరెస్టు చేస్తారా అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలని అడిగితే అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నల్గొండ జిల్లా దామర్లచర్లకు సిఎం వస్తే గతంలో ఇచ్చినహామీలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం ప్రధాన ప్రతిపక్ష పార్టీగా తమ బాధ్యత అన్నారు. భూ నిర్వాసితులకు పరిహారాలు, ఇతర సౌకర్యాలు, స్థానికులకు ఉద్యోగాలు పోడు భూములకు పట్టాలు, జాబ్ కార్డు గురించి కాంగ్రెస్ నాయకులు సిఎంను అడిగారన్నారు. డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం ముఖ్యమంత్రిని అడిగేందుకు వెళ్లడం నేరమా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకర్‌నాయక్‌తో పాటు అడివిదేవిపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ ప్రాంత నాయకులను అరెస్టు చేసి జైల్లో నిర్బందించారన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# ఒజెటిగా ఆఫీస్ ప్రొసీడింగ్స్

### ఒకేషనల్ విద్యార్థులకు

### ఇంటర్‌విద్య కమిషనరేట్‌లో అవకాశం

### ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సులు చేసే విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రెయినింగ్(ఓజేటీ)లో భాగంగా ఆఫీస్ ప్రొసిడింగ్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి ఇంటర్ విద్య కమిషనరేట్‌లోనే సెకండియర్ ఒకేష నల్ విద్యార్థులకు ఆఫీస్ ప్రొసిడింగ్స్‌పై ఓజేటీ శిక్షణను ఇప్పటికే ప్రారంభించారు. 2022-23 విద్యా సంవత్సరంలో సెకండియర్ చదవుతున్న విద్యార్థులకు వారి కోర్సులను బట్టి ఓజేటీని నిర్వహిస్తారు. విద్యార్థులు తీసుకున్న కోర్సు మేరకు వారికి ఓజేటీ ఉంటుంది. కొందరికీ మెడికల్ ల్యాబ్స్‌లో శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. కొందరు డైరీ ఫామ్స్‌లో శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. మరికొందరు మాల్స్‌లో శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇంకొందరు ఐటీ సంస్థల్లో ఓజేటీ శిక్షణను తీసుకోవాల్సి ఉం టుంది. ఇటువంటివన్నీ బయటి ప్రైవేటు సంస్థల్లో ఓజేటీగా శిక్షణ ఇస్తారు. అటువంటి వాటిలో భాగంగానే కంప్యూటర్ సైన్స్ అండ్ ఆఫీస్ అసిస్టెంట్‌షిప్ (సీఎస్ అండ్ ఓఏఎస్) ఒకేషనల్ కోర్సుకు సంబంధించిన ఆఫీస్ ప్రొసిడింగ్స్‌ను నాంపల్లిలోని ఇంటర్ విద్య కమిషనరేట్‌లోనే విద్యార్థులకు ఇస్తున్నారు. ఒక ఫైల్ జూనియర్ అసిస్టెంట్ దగ్గకు వస్తే అక్కడి నుంచి ఎవరెవరి దగ్గరకు వెళ్లి చివరకు కమిషనర్‌కు చేరుతుందో.. విద్యార్థులకు ఓజేటీలో నేర్పించనున్నారు. ఇందుకు సంబంధించి నాంపల్లిలోని ఎంఏఎం బాలికల జూనియర్ కాలేజీకి చెందిన కొంతమంది విద్యార్థినులకు సీఎస్ అండ్ ఓఎఎస్ కోర్సులో ఓజేటీ ట్రెయినింగ్‌ను కమిషనరేట్‌లోనే ఇవ్వడం ప్రారంభించారు. ఇలా ఓజేటీ ట్రెయినింగ్‌ను వారికి నవంబర్ 12 నుంచి డిసెంబర్ 15 వరకు కొనసాగిస్తారు. ఇంటర్ విద్య కమిషనరేట్ తరువాత టెక్నికల్ కమిషనరేట్‌లో కూడా కొద్ది రోజులు శిక్షణ తీసుకోనున్నారు. ఇలా ఓజేటీలో శిక్షణ తీసుకోవడంతో వారికి మార్కులు కలవడమే కాకుండా వారికి ప్రాక్టికల్ కూడా అవుతుంది. ఇలాంటివి ఓజేటీ ట్రెయినింగ్‌లను ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు ఎక్కడ అవసరం అయితే అక్కడ ఎంత మందికి వీలయితే అంత మందికి ఇవ్వాలని ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిత్తల్ అధికారులను ఆదేశించారు.

## వైఎస్ షర్మిల ఎమ్మెల్యే పెద్దికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### • టిఆర్ఎస్ నాయకురాలు దార్ల రమాదేవి



మీడియాతో మాట్లాడుతున్న దార్ల రమాదేవి

**నర్సంపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్య మంత్రి కెసిఆర్, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలపై అనుచిత వాఖ్యలు చేయడం సరి కాదని, ఆమె బేషరతుగా ఎమ్మెల్యే పెద్దికి క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు, మున్సిపల్ కౌన్సిలర్ దార్ల రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ ప్రజా సంకల్ప యాత్ర పాదయాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం నర్సంపేటలో ఎమ్మెల్యే దంపతులపై చేసిన వాఖ్యలు సరికావని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్యమంత్రి కేసిఆర్‌కు వెన్నుదన్నుగా ఉండి రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడు అన్నా రు. ఎలాంటి చరిత్రలేని నీవు ఎమ్మెల్యే పెద్దిని విమర్శించడం సరికాదన్నారు. అవినీతి నేర చరిత్ర కలిగిన నీవు... నీ అన్న... నీ తండ్రి వేల కోట్లు సంపాదించారని అధికారమే దాహంతో తెలంగాణలో తిరుగుతున్న నీవు ఒక టూరిస్టుగా మాత్రమే వచ్చిపోవాలే తప్పా ఇక్కడి ఉద్యమకారులను కించపరిస్తే సహించేది లేదన్నారు. ఇక్కడి బయ్యారం ఉక్కు గనులపై కన్నేసిన నీ భర్త అనిల్‌ను సాగనంపిన విధంగానే నిన్ను కూడా ఇక్కడి నుండి తరిమి కొడుతామన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇలాంటి రాజకీయ, వ్యక్తిగత ఆరోపణలు చేస్తే మరోసారి ఇటువైపు రానివ్వకుండా తరిమికొడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వైఎస్ షర్మిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్లు బానాల ఇందిరా, రామస్వామి శ్రీదేవి, నాగిశెట్టి పద్మ, గందె శ్రీలత, మహిళా నాయకురాల్లు నాయిని సునిత, వాసం కరుణ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ క్వార్టర్స్
ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్
(కార్మిక & ఉపాధి మంత్రిత్వశాఖ, భారతప్రభుత్వం)
పంచదీప్ భవన్, C.I.G. మార్గ్, న్యూఢిల్లీ-110002
ఇమెయిల్ : jd-rectt@esic.nic.in, వెబ్‌సైట్ : www.esic.nic.in.
E.S.I.C.

ESIC కార్పొరేషన్‌లో తెలంగాణ మరియు తమిళనాడు కొరకు స్పెషలిస్ట్ గ్రేడ్-II (సీనియర్ స్కేల్) నియామకం

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, చట్టబద్ధమైన సంస్థగా పార్లమెంట్ చట్టం (ESI చట్టం, 1948) క్రింద ఏర్పాటు చేయబడి, భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి శాఖ యొక్క పాలనా సంబంధిత అధికారం క్రింద పనిచేస్తోంది. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ప్రత్యక్ష నియామక పద్ధతిన స్పెషల్ గ్రేడ్-II (సీనియర్ స్కేల్) నియామకం ప్రతిపాదిస్తోంది. ఖాళీ స్థానాలు ఈ క్రింది విధంగా.

| క్ర సం. | ప్రత్యేకత | తెలంగాణ SC | ST | OBC | UR | EWS | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్డియోలజీ | 01 | -- | 01 | 01 | 01 | 04 |
| 2 | ఎండోక్రినోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 3 | గాస్ట్రోఎన్‌టిరోలజీ | -- | -- | 01 | -- | -- | 01 |
| 4 | నెఫ్రోలజీ | 01 | -- | -- | 01 | -- | 02 |
| 5 | న్యూరోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 6 | న్యూరో సర్జరీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 7 | పేడియాట్రిక్ సర్జరీ | 01 | -- | 01 | -- | 01 | 03 |
| 8 | ప్లాస్టిక్ సర్జరీ/బరన్స్ | -- | 01 | 01 | 01 | -- | 03 |
| 9 | యూరోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 10 | సర్జికల్ ఆంకోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 11 | కార్డియోతోరాసిక్ మరియు వాస్క్యులర్ సర్జరీ (CTVS) | -- | -- | 01 | 01 | -- | 02 |
| | మొత్తం | 03 | 01 | 05 | 09 | 02 | 20* |

* ఇరవై ఖాళీలలో, ఒక ఖాళీ స్థానం బెంచ్ మార్క్ దివ్యాంగ వ్యక్తులకు (PWD) రిజర్వ్‌చేయబడినది.

| క్ర సం. | ప్రత్యేకత | తమిళనాడు SC | ST | OBC | UR | EWS | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్డియోలజీ | 01 | -- | -- | 01 | -- | 02 |
| 2 | ఎండోక్రినోలజీ | -- | -- | 01 | -- | -- | 01 |
| 3 | నెఫ్రోలజీ | 01 | -- | -- | -- | -- | 01 |
| 4 | న్యూరోలజీ | -- | -- | -- | 01 | 01 | 02 |
| 5 | పేడియాట్రిక్ సర్జరీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 6 | ప్లాస్టిక్ సర్జరీ/బరన్స్ | -- | -- | -- | 01 | -- | 01 |
| 7 | యూరోలజీ | -- | -- | 01 | 01 | -- | 02 |
| 8 | సర్జికల్ ఆంకోలజీ | -- | -- | 01 | -- | -- | 01 |
| 9 | న్యూరోసర్జరీ | -- | 01 | -- | -- | -- | 01 |
| 10 | కార్డియోతోరాసిక్ సర్జరీ | -- | -- | -- | 01 | -- | 01 |
| | మొత్తం | 02 | 01 | 03 | 06 | 01 | 13** |

** పదమూడు ఖాళీలలో, ఒక ఖాళీ స్థానం బెంచ్ మార్క్ దివ్యాంగ వ్యక్తుల (PWD) కొరకు రిజర్వ్ చేయబడినది.
స్కేల్ ఆఫ్ పే :-
స్పెషలిస్ట్ గ్రేడ్-II (సీనియర్ స్కేల్) : పేమెట్రిక్స్ యొక్క లెవెల్-12 రూ.78,800/- యొక్క మొదటి జీతంతో -7వ CPC ప్రకారం.
జీతానికి అదనంగా ఎప్పటికప్పుడు అమలులో వుండే నిబంధనల ప్రకారం, DA, NPA, HRA మరియు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌లు కూడా అనుమతించబడతాయి.
వయో పరిమితి: 27.12.2022 నాటికి 45 సంవత్సరాలు దాటకూడదు. స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు మరియు ప్రభుత్వోద్యోగులకు 5 సంవత్సరాల వరకు మినహాయింపు. భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం SC/ST/OBC/PWD/మాజీ సైనికోద్యోగులు అయిన అభ్యర్థులకు అప్పర్ వయోపరిమితి కూడా మినహాయింపు.
తదుపరి వివరాలకు అభ్యర్థులు www.esic.nic.in అనగా ESIC యొక్క వెబ్‌సైట్ పై అందుబాటులో ఉన్న సవివరమైన ప్రకటనను రిఫర్ చేయవలసినదిగా సూచించడమైనది.
దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 27.12.2022. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, లడఖ్, లాహౌల్ మరియు స్పిటి జిల్లా మరియు హిమాచల్‌ప్రదేశ్ చాంబా జిల్లా యొక్క పాంగి సబ్ డివిజన్, అండమాన్ మరియు నికోబార్ దీవులు మరియు లక్షద్వీప్ అభ్యర్థులకు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 02.01.2023.
డిప్యూటీ డైరెక్టర్

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం!


ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతంవదిలిపెట్టడం లేదు. పాలకులు ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసినా ఈజాడ్యం ఆగకపోగా విస్తరించిపోతున్నది. చాలా సందర్భాల్లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగుచూడడం లేదు. అక్కడక్కడ బాధితులు ఫిర్యాదులు చేసిన సందర్భాల్లో కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదో నామమాత్రపు సస్పెన్షన్‌తో చేతులు దులుపుకుంటున్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిపై పలువురు సీనియర్లు ర్యాగింగ్ చేసి తీవ్రంగా కొట్టారు. దీనిపై ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన యూనివర్సిటీ పన్నెండు మందిని యేడాదిపాటు సస్పెండ్ చేసింది. ఈ నెల మూడోవారంలో 'సార్' అని పిలవడం లేదని కొందరు సీనియర్లుజూనియర్లపై దాడిచేసి కొట్టారు. దీనిపై ఐదుగురు సీనియర్ విద్యార్థులపై యూనివర్సిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రాజేంద్రనగర్ వెటర్నరీ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు కొందరు జూనియర్లు వేర్వేరుగా లేఖలు రాసి ఫిర్యాదు బాక్సులో వేశారు. దీనిపై అక్టోబరు 26న ఉపకులపతి ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దర్యాప్తు అనంతరం ర్యాగింగ్ నిజమేనని నిర్ధారణకు రావడంతో 25మంది సీనియర్లను సస్పెండ్ చేశారు. మొత్తం మీద ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ దేశవ్యాప్తంగా ఈర్యాగింగ్ జరుగుతూనే ఉంది. వాస్తవంగా కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు,భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు. 2009లో దేశవ్యాప్తంగా 160కిపైగా ర్యాగింగ్ కేసులు నమోదుకాగా పదిమంది బాధితులు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ర్యాగింగ్ నిరోధానికి యుజిసి మార్గదర్శకాలను విడుదల చేసింది. భౌతికంగానే కాదు, మానసికంగా వేధించినా, ర్యాగింగ్ కిందికే వస్తుందని సవరణలు తెచ్చింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా కొందరు చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేకపోతున్నారు. గతంలో ఈ బాటలోనే మెరికల్లాంటి ఇంజినీరింగ్ విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు.మరికొందరు ఈ ర్యాగింగ్ క్రీడకు భయపడి ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్తున్నారు. ఒకదశలో దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే మరిన్ని ప్రాణాలు బలయ్యేప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆ పరిస్థితుల్లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ కల్పించుకుని ర్యాగింగ్‌ను నిరోధించడానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలను, ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. అప్పట్లోనే ఆరు రాష్ట్రాలు ఈ విషసంస్కృతిని అరికట్టేందుకు చట్టాలు తీసుకువచ్చాయి. 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తెచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టంప్రకారం వేధింపులకు గురి చేస్తే ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరి మానా, లేదా రెండు శిక్షలూ విధించవచ్చు. ర్యాగింగ్‌లో భాగంగా దౌర్జన్యంచేస్తే యేడాదిపాటు జైలుశిక్ష,రెండువేల రూపాయల జరిమానా అవసరం అనుకుంటే రెండు శిక్షలూ వేయవచ్చు. అలాగే గాయపరిస్తే రెండేళ్లపాటు జైలుశిక్ష, ఐదువేల రూపాయల జరిమానా లేక రెండూ విధించేఅవకాశాలు ఉన్నాయి. ర్యాగింగ్ పేరిట కిడ్నాప్ చేసినా, రేప్ చేసినా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా కూడా విధించవచ్చు. మరణానికి కారకుడైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం లేదా, పదేళ్ల పాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా సంస్థల నుంచి డిస్మిస్ చేయడమేకాక మరో చోట అడ్మిషన్ ఇవ్వరాదని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు మంత్రులు, ఎందరు హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షసక్రీడ కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు ఈ వికృత క్రీడ కళాశాలల ఆవరణదాటి ఏకంగా బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లు తదితర పబ్లిక్ ప్రదేశాల్లోకి ప్రవేశించింది.ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహనం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా కొందరు సీనియర్లు తమ కాలేజీలకు చెందిన జూనియర్లు కాకపోయినా, ఏ కాలేజీల్లో చదువుతున్నా ర్యాగింగ్ చేసే హక్కు తమకు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో వెలుగు చూశాయి. ఈవిషసంస్కృతికి ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు ప్రత్యక్ష సాక్ష్యాలు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్షాలు చెప్పడానికి ఇష్టపడరు.దాంతో న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతో కొందరు వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ఈజాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



ప్లేటో

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్స్పియర్

# 'ఎర' రాజకీయాలకు తెర!

నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు. అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ, నిధులు దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు.

మోటె చిరంజీవి

తెలంగాణ గడ్డ పోరాటాల అడ్డ. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాట పటిమను ప్రదర్శించిన నేల, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని స్వరాష్ట్ర సాధనకై ఆత్మత్యాగాలను సైతం త్యాగం చేసి, త్యాగాల పునాదుల మీద ఏర్పడిన 60 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం. అమరవీరుల అమరత్వం కెసిఆర్ నాయకత్వంలో ఎనిమిదేళ్ల పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్రానికే దక్కుతుంది. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తం చేయాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీని నెలకొల్పిన నాటి నుండి తెలంగాణలో అధికార పార్టీని అస్థిరపరచాలని ఎన్నో కుట్రలు చేస్తుంది ఓపార్టీ. ప్రలోభాలకు గురి చేస్తూ, రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా, అభివృద్ధి, సంక్షేమం గాలికివదిలేసి, నియంతృత్వ పోకడలకు పోతూ, స్పష్టమైన మెజరిటీ ఉన్నా ఎనిమిది రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలపై కన్నేసి ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయాలనే దృఢ సంకల్పంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ లేనిపోని అపనిందలు, అభాండాలు వేస్తూ, ఐటి,ఈడి, సిబిఐ దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేస్తూ, పబ్బం గడుపుకుంటుంది. ఒకప్పుడు రాజకీయాలంటే సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ఇక్కడా పరిస్థితి లేదు. ప్రస్తుత రాజకీయాలు ఓట్లను కొనడం, ఓటర్లను కొనడం,ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని కొనడం,ఆ ప్రజాప్రతినిధుల్ని, ప్రభుత్వాలను సైతం ఏర్పాటు చేసేంతగా కొనడం వంటి స్థాయికిఎదిగిపోయింది. అందుకే ఇప్పుడు మనదేశంలో పొలిటికల్ పవర్‌కాదు మనీ పవరే కీలకం. డబ్బుతో అధికారం కొనేస్తున్నారు. ఆ అధికారంతో తిరిగి డబ్బు సంపాదిస్తున్నారు. డబ్బులతో ఏదైనా చేయవచ్చని అధికారాన్ని చేజిక్కించుకోవచ్చని అనుకుంటున్నారు. ఫలితంగా ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం ప్రతిరోజూ అమ్ముడుపోతుంది. ఎవరో ఒకరు ఎక్కడో ఒకచోట ప్రజాప్రతినిధుల్ని కొనుగోలు చేస్తూనే ఉన్నారు. ఇది నిరంతరం ప్రక్రియ. తాజాగా నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓ ఫామ్‌హౌస్‌లో తమను తాము అమ్మకం చేసుకోవడానికి బేరాలు జరుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు మధ్యవర్తులు కూడా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలను యాభైకోట్లకు, వందకోట్లకు ఎరవేసి, ఇక్కడున్న ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఓ రాజకీయపార్టీ చేసిన కుటిల ప్రయత్నం. ఆ ప్రయత్నం విఫలమైంది. కాగా అడ్డంగా దొరికిపోయిన వారు కటకటాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిట్ వేసి విచారణ జరుపుతుంది. ప్రజలు మాత్రం డబ్బులు తీసుకుని ఓట్లేయడం మానేయాలి కానీ డబ్బులు తీసుకొని ఓట్లు వేసే పరిస్థితి దాపురించింది. ఇక్కడ ప్రజాస్వామ్యం అమ్మేది ప్రజలే. ఓటును వెయ్యికో రెండువేలకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. కులం,మతంతో పాటు నోటు కూడా తప్పనిసరి అయింది. రాజకీయ పార్టీలు కుల రాజకీయాలను చేస్తూనే మరోవైపు డబ్బు ఆశచూపి ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. ఇంతకుముందు రాజకీయ పార్టీలకు న్యాయమనేది ఉండేది. న్యాయాన్ని పక్కకుపెట్టి అధికారమే పరమావధిగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నాయి. రాజకీయ పార్టీలు, రాజ్యాంగ విరుద్ధమైన, చట్టవిరుద్ధమైన ఫిరాయింపులు చేస్తున్నాయి. ప్రజాస్వామ్య కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో బరితెగింపులకు దిగి ఈడీ, సిబిఐ దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఎమ్మెల్యేలను, ఎంపిలను వారి పార్టీవైపు తిప్పుకునే దుస్థితి ఏర్పడింది.విజ్ఞానవంతులైన భారతదేశ ప్రజలు ఒక్కసారి వాస్తవాలను గమనించాలి.



29రాష్ట్రాల్లో కేవలం 8 రాష్ట్రాలలోనే బిజెపికి స్పష్టమైన మెజారిటీ ఉంది. స్పష్టమైన మెజారిటీ లేని రాష్ట్రాల్లో కూడా బిజెపి పాగా వేయాలని చూస్తుంది. మనదేశ భవిత కోసం, మనదేశ పిల్లల భవిష్యత్తు కోసం భారతదేశ గడ్డమీద పుట్టిన ఒక సామాన్యుడు నుండి మొదలుకొని మేధావులంతా ఆలోచించాలి. మంచి నిర్ణయం తీసుకోవాలి. గుజరాత్ మాడల్ పేరుతో దేశ రాజకీయాలలో మార్పులు తీసుకువస్తా అని ప్రతిన బూనిన నాయకులుఅనుకున్న స్థాయిలో హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకే వెన్నుదన్నుగా నిలిచాయి.ఇప్పుడు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నాయి పార్టీలు. మెజారిటీ ఎమ్మెల్యేలు గెలుచుకొని అధికారంలోకి వచ్చినా పార్టీలను సైతం కేంద్రంలో ఉన్న పార్టీ న్యాయమనేదే లేకుండా ప్రభుత్వాలను కూల్చివేసి అధికారపార్టీని కూల్చి ప్రభుత్వాలనే మార్చేశారు. ఎమ్మెల్యేలకు డబ్బులు రాజకీయం కొత్త వాటిని చూసేసరికి ఆగలేకపోతున్నారు. 2019లో కర్ణాటకలో మార్చి 2020లో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడం ద్వారా బెదిరించడం ద్వారా ప్రభుత్వాల కూల్చివేతలు సఫలీకృతమయ్యాయి. మొన్నటికిమొన్న శివసేన ఎమ్మెల్యేల్లో చీలిక తీసుకువచ్చి ఉద్ధవ్‌ఠాకరే నాయకత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కొనేశారు.రాజకీయ పార్టీల అధికార, డబ్బుదాహమే ప్రజాస్వామ్యానికి పెనుశత్రువుగా మారింది.నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు.అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ,నిధులూ దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు. అధికారంలో ఉన్నపార్టీలు కేవలం డబ్బుతోనే కొనుగోళ్లు చేయడమే కాకుండా పార్టీలో చేరని వారిపై కేసులుపెట్టడం ఇటీవలి కాలంలో ఒక ధోరణిగా మారింది. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలక పార్టీకి చెందిన ఏ ఒక్క సభ్యుడిపైన ఎలాంటి కేసులు లేవు. ఆ పార్టీలో చేరిన వారిపై కూడా అప్పటివరకుఉన్న కేసులు ఆగిపోయాయి అంటే కొనుగోళ్లలో ఈ కేసులు కూడా కీలకమైన వస్తు మార్పిడి అంశం అని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు కొన్ని వందల, వేల కోట్లు వెచ్చించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిలను కొనడం చట్టరీత్యానేరం. అయినప్పటికీ అధికారం కోసం వారు అనేక తప్పులు చేస్తున్నారు. దేశంలో రాజకీయ అవినీతి ఏస్థాయిలో ఉందో ఎమ్మెల్యేలకు ఇన్నివేల కోట్లు వెచ్చించి కొనడం ఏంటని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒక్కసారి అధికారం వచ్చిందంటే చాలు రాష్ట్రసంపద మొత్తం తమ గుప్పిట్లోకి వస్తుందని, సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేస్తున్నారు. ఎన్నికల నిధులు తీసుకుంటున్నారు. హవాలా మార్గంలో రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నారు. రాజకీయపార్టీగా ఆర్థికపరంగా అండగా ఉండేందుకు పారిశ్రామికవేత్తలను ఎంచుకొని వివిధరకాలుగా వారికి సంపదను కట్టబెడుతూ వారిద్వారా సంపదను తీసుకొని,ఎన్నికల్లో కొన్ని వందలకోట్లు ఖర్చుపెడుతున్నారు. ప్రజల్ని కుల,మత,ప్రాంత ఉచ్చులో సోషల్ మీడియా, ఇతర మీడియా ద్వారా ప్రలోభానికి గురిచేసి అంగడిలో సరుకులాగా ఓటర్లు మొదలుకొని ఎన్నికైన ప్రజాప్రతినిధులను సైతం కొనేస్తున్నారు. చివరకు నిత్యం కొలిచే దేవుళ్లతో సైతంరాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రగిలించి వారి ఒకరినొకరు తన్నుకోనేట్టుగా ఉసిగొల్పుతున్నారు. సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపి ఇలా ఏ ప్రజాప్రతినిధి అయినా ఉన్న లోపాలను గుర్తించి డబ్బును ఎరగా చూపిక్యాంపు రాజకీయాలుచేస్తూ అధికార పార్టీలు లొంగదీసుకుంటున్నాయి.ఇంతకుముందు ప్రజాప్రతినిధులు అంటే సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవారు.కానీ ఇప్పుడున్న రాజకీయనాయకులు తమ సిద్ధాంతాలను గాలికివదిలేసి చదువు లేని వారు, నిరక్షరాస్యులు, రాజకీయాల్లో గెలిచి తమ కులం, తమ మతం పేరు చెప్పుకుని గెలిచి అన్ని రంగాల్లో అంగబలం, ఆర్థికంగా ఎదుగుతున్నారు. ప్రజలు మేలుకోవాలి. పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి. ●

# మానవ హక్కుల అమలు తీరు తెన్నులు!

డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్

ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితిలోని 'మానవ హక్కుల సంఘం' సమావేశమై తన సభ్యదేశాల్లో మానవ హక్కులు ఏ విధంగా అమలు జరుగుతున్నాయి? లోపాలు ఏమిటి? వాటిని భవిష్యత్తులో ఏ విధంగా క్రియాశీలకంగా అమలు చేయాలనే విషయంపై సమీక్ష చేస్తుంది. ఆ సమావేశంలో జరిపిన చర్చల ఆధారంగా సభ్యదేశాలకు ఆచరణయోగ్యమైన సలహాలు, సూచనలను ఇస్తుంది.ఇందులో భాగంగా 10 నవంబరు 2022నాడు సభ్యదేశాలలోని ప్రభుత్వ,ప్రభుత్వేతర మానవతావాద,మానవ హక్కులసంస్థలు, పాత్రికేయులు, పరిశోధకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సంస్థలు పేర్కొన్ననివేదికపై కూలకషంగా చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల మండలిలో సభ్యత్వం గల 43దేశాలవారు భారత దేశంలో మానవ హక్కుల అణచివేతపై అనేక ప్రశ్నలను లేవనెత్తారు. వాటిలో ముఖ్యంగా భారతదేశంలోని కవులు, కళాకారులు, పత్రికా విలేఖరులు, ప్రజాస్వామిక వాదులను, పౌర హక్కుల నేతలను అక్రమంగా అరెస్టు చేయడం, వారిని జైళ్లలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టడం, వారికి చట్టప్రకారం బెయిల్ రాకుండా సెక్షన్లు బనాయించడంపై లోతుగా చర్చించారు. అలాగే భారతదేశంలో స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వేతర సంస్థలకు అంతర్జాతీయంగా అందించే విదేశీ ఆర్థిక సహాయాన్ని, ఛారిటీ సంస్థల నిధులను నిలిపివేయడం, అందుకోసం రూపొందించిన ఫారన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ చట్టం అమలుపై అనేక ప్రశ్నలను లేవనెత్తడం జరిగింది. ఈ ఎఫ్‌సిఆర్ఏ చట్టంలో వున్న నిబంధనలు వివక్షతతో కూడుకున్నవని అత్యంత కఠినంగా వాటిని రూపొందించి స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆర్థికంగా నిధులు రాకుండా అడ్డుకోవడంతోపాటు, సుమారు ఆరువేల ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను అక్రమంగా మూసివేయడంపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులకు, రాజకీయ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు పత్రికల భావప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారని, శాంతియుత సమావేశాలకు సైతం పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా భావించి వారు తమ అసంతృప్తిని వెల్లడించారు. జమ్మూ, కాశ్మీరులో సుదీర్ఘకాలం ఇంటర్నెట్‌ను నిలిపివేయడాన్ని అప్రజాస్వామిక చర్యగా, బహిరంగ మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. ముఖ్యంగా క్యూబా, కోస్టారికా, మెక్సికో, బ్రెజిల్, జార్జియా, వెనుజులా, కెనడా, ఐరిష్ మొదలైన చిన్న సభ్యదేశాలు సైతం భారత ప్రభుత్వ చర్యలను తప్పుపట్టాయి. గతంలో మానవ హక్కుల ఉల్లంఘన విషయంలో వచ్చిన ఆరోపణలపై భారత ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన అనేక హామీలను ఆచరణలో నెరవేర్చలేదని సభ్యదేశాలు ఆక్షేపించాయి. భారత దేశంలో మైనారిటీ మతస్తులపై సామూహిక దాడులపై వచ్చిన పత్రికా కథనాలు, స్త్రీలపై జరిగిన హత్యాచారాలపై, బాలబాలికలపై అలాగే అనేక హింసాత్మక సంఘటనలపై వివిధ సంస్థలు సమర్పించిన ఆడియో, వీడియో, మీడియా కథనాలను డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌ల ఆధారంగా భారత ప్రభుత్వం చర్యలపై తమ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తపరిచాయి. అయితే పై ఆరోపణలకు భారత అటార్నీ జనరల్ నాయకత్వంలోని పదిమంది సభ్యులుగల ప్రతినిధి బృందం భారత ప్రభుత్వం తరపున అధికారికంగా సమాధానం ఇచ్చింది. తమ దేశంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టప్రకారం నడుచుకోవడం లేదని, భారతదేశ చరిత్ర, సంస్కృతికి, మతవిశ్వాసాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని తెలిపింది.భారతదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను విధ్వంసం చేసే ఉగ్రవాద సంస్థలపై మాత్రమే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భారతదేశంలో 'ఉపా' చట్టం, నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, ఆర్మడ్‌ఫోర్స్ స్పెషల్ పవర్స్ చట్టాలు కూడా దేశంలో ఉగ్రవాదుల ఏరివేతకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మాత్రమే వాడుతున్నామని తెలిపారు. భారత దేశంలో తమ ప్రభుత్వ పౌరహక్కులకు,మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందనిఅంతర్జాతీయ చట్టాలను, సూచనలను, సలహాలను గౌరవిస్తుందని తమ తరపున ప్రతిస్పందనను వినిపించారు. ●

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి!

ఉజ్జిని రత్నాకర్ రావు

ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలు 2022 డిసెంబరు 16-20 తేదీలలో కేరళరాష్ట్రం అల్లపూజలో జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల నవంబర్ 27,28,29 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరుగుతున్నాయి. ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. గత మహాసభలో తీసుకున్న నిర్ణయాలు, నిర్వహించిన ఉద్యమాలు,కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాలపై, కార్మికవర్గ చట్టాలను అమలు చేయకపోవడం వారి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుంది. ఈమహాసభకు దాదాపు లక్షసభ్యత్వం కలిగి ఉన్నఆర్గనైజ్డ్ కార్మిక సంఘాల నుండి రెండులక్షల సభ్యత్వం కలిగి ఉన్న అసంఘిత రంగ కార్మిక సంఘాల నుండి వెయ్యిమంది ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్రంలో తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ముందుకుపోతున్నది. అభివృద్ధి, మార్పు, ఉపాధి కల్పన, అవినీతిరహిత పాలన అంటూ అధికారంలోనికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంపాలన మొదటి ఐదు సంవత్సరాలు గడిచింది. తిరిగి రెండవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో విదేశీ పెట్టుబడుల కోసం ఎర్రతివాచీలు పరిచి మోకారిల్లుతున్నది. అభివృద్ధి పెరుగుతుందని చాటింపు చేస్తున్నారు. స్థూలంగా ఈ విధానాలు కార్మికుల్ని యధేచ్ఛగా దోపిడీ చేసేందుకు, బడా కార్పొరేట్లకు మరింత సంపద చేకూర్చేందుకే దోహదపడుతున్నాయి. అచ్ఛేదిన్ సంపన్నులకే కానీ సామాన్య ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదు.మోడీ పాలన 2022 మే నాటికి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం అనుచిత, అనాలోచిత, ఏకపక్ష విధానాలైన పెద్దనోట్లరద్దు మొదలుకొని ఎన్నో భారాలను మోయలేక సామాన్యజనం సతమతమవుతున్నారు. అన్ని రంగాలు మోడీ పాలలో అధోగతిపాలయ్యాయి.రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రతను కోల్పోయి ప్రభుత్వ జేబు సంస్థలుగా మారాయి. మోడీ నాయకత్వంలో చేపట్టిన రాజకీయ,ఆర్థిక విధానాలు,ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారానికి గాని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు గాని, రాజ్యాంగం నిర్దేశించిన మౌలిక భావనలకు గాని, దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి గాని తోడ్పడలేదు.సరికదా అవిసమాజంపై ప్రతికూల ప్రభావాన్ని చూపాలి.మోడీప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరిస్తూ అధికార వికేంద్రీకరణ చర్యలుతీసుకుంది.ప్రణాళికసంఘం రద్దుచేసి, నీతిఆయోగ్ ఏర్పాటుతో రాష్ట్రాలు ఆర్థిక అవసరాలకు కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చింది. ఆ తరువాత ఒక దేశం- ఒకేపన్ను అంటూ తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్టీ) సమాజంలోని అన్నివర్గాలపై తీవ్ర ప్రభావం చూపింది. కేంద్రానికి లక్షలకోట్ల ఆదాయం పెరిగింది.రెండోవైపు పేదప్రజలకు, రైతులకు సబ్సిడీలను తగ్గిస్తూ కొద్దిమంది కార్పొరేట్ పెట్టుబడిదారులు చెల్లించాల్సిన 13 లక్షలకోట్లు ఎనిమిది సంవత్సరాలలో రద్దు చేశారు. కేంద్రం 2021-22 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను అమ్మివేస్తామని వ్యాపారం చేయడం ప్రభుత్వాల బాధ్యత కాదని చాలా బాధ్యతారాహిత్యంగా ప్రకటించింది. దేశ స్వావలంబనకు మూల స్తంభాలుగా ఉండే 300 ప్రభుత్వరంగ పరిశ్రమలను, సంస్థలను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు అప్పగించడానికి నిర్ణయించి మొదటి ఐదేళ్లకాలంలో 64కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను మూసివేసింది. బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలను ప్రైవేట్‌కు అప్పచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో దేశ ప్రజా,ప్రభుత్వ సంపదను, ఆస్తులను లీజుపేరుతో అప్పనంగా ప్రైవేట్‌కు అప్పచెప్పేటందుకు నిర్ణయించారు. నిజానికి 1990 నుండి ప్రభుత్వరంగ సంస్థల వాటాలను విక్రయించడం మొదలైంది. అందువల్లనే కార్మికవర్గం దేశవ్యాప్తంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం,ఆ తరువాత ఎన్డీయే,యూపిఏ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేడు కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలపై కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో ముఖ్యమైన 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో తనకున్న మందబలంతో కనీస చర్చలు జరపకుండా బిల్లులను ఆమోదించుకున్నారు. దానికి కారణం బిజెపియేతర ప్రభుత్వాలు ఈ కోడ్లను అమలు చేయడానికి నిరాకరించడం ఒక కారణమైతే,మరో కారణం దేశంలో కార్మికవర్గం నిరంతరంచేస్తున్న పోరాటాలు, ఆందోళనలు 21సార్లు దేశ వ్యాప్తంగా చేసిన సమ్మెలు చివరిసారిగా 2022 మార్చి 27,28 తేదీలలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు ప్రభుత్వం విధించిన నిర్బంధాలకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా పాల్గొని నిరసన తెలిపారు. మనదేశంలో 90శాతానికి పైన శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉంది.అంతర్జాతీయ కార్మికోద్యమ ప్రభావంతో స్వాతంత్ర్యానికి ముందే అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా అనేక చట్టాలను సాధించుకోవడం,స్వాతంత్ర్యం తరువాత గత ఆరు దశాబ్దాలకాలంలో మరికొన్నిచట్టాలను సాధించుకోవడం జరిగింది.వీటిని నిర్వీర్యం చేస్తూకార్మికుల హక్కులను హరిస్తున్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం భారతదేశంలో సులభతరం వ్యాపారం పేరుతో కార్మిక హక్కులను హరించి వేస్తున్న తీరు వ్యాపారుల, కార్పొరేట్ల అనుకూల పార్టీగా కార్మికవర్గ వ్యతిరేక పార్టీగా నిరూపితం అవుతుంది. కోడ్ల మూలంగా కార్మికులకు లాభంజరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఇది వాస్తవంకాదు ఎనిమిది గంటల పని దినాన్ని 12గంటలుగా మార్చడం, ఎన్ని గంటలు పనిచేస్తే అన్ని గంటలకి వేతనం చెల్లించే పద్ధతిని, పనిప్రదేశాలలో చట్టం ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలు ఎత్తివేయడం ప్రమాదనష్టపరిహార చట్టం ఎత్తివేయడం, ట్రేడ్‌యూనియన్ పెట్టుకునే హక్కును ఏడుగురు నుండి వందమంది సభ్యులకు తప్పనిసరి చేయడం, యూనియన్ పెట్టుకునేందుకు కష్టతరంచేయడం, సంప్రదింపుల హక్కులు కాలరాయడం,హరించడం లాంటి అనేక చట్టవ్యతిరేక నిబంధనలతో కార్మికులకు అన్యాయంచేస్తూ కార్మికులకు లేబర్ కోడ్‌లమూలంగా లాభం జరుగుతుందని ప్రచారం చేయడం కుట్రపూరితమైనది.ఓటిగంటలు పెంచి ఉన్నకార్మికులపై పనిభారం పెంచికొత్త ఉద్యోగాలు లేకుండా చేయడం కేంద్రప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలలో భాగమైపోయింది.స్వరాష్ట్రంకోసం ఉద్యమించి సకలజనుల సమ్మెచేసి రాష్ట్రం సాధించుకున్న తెలంగాణలో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.ప్రజాఉద్యమాలపైన గతంలో కన్నా రెట్టింపుతో ఉక్కుపాదం మోపుతుంది. అందుకు ధర్నాచౌక్ వద్ద నిషేధాజ్ఞలు,ఆర్టీసీలో యూనియన్ల నిషేధం,కార్మిక,ఉద్యోగ సంఘాల సమ్మెలను నిషేధించడం, సింగరేణిలో ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలను జరపకుండా ఆపివేయడం. సమస్యలను చెప్పుకునేందుకు ఏఉద్యోగ కార్మిక సంఘాలకు ప్రవేశం లేకుండా ఉన్నది. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహా సభలో కార్మిక,ఉద్యోగ,శ్రామిక ప్రజాసమస్యలపై చర్చించి ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలి. ●

(రచయిత:ఏఐటియుసి వర్కింగ్ కమిటీ సభ్యులు)

# ప్రజావాక్కు

## విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలోపొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనేప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్చు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచే లాచర్యలు చేపట్టాలి. విద్యుత్‌శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించాలి.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

## చౌకబారు ప్రచారాలు

రాష్ట్రంలో విద్యుత్ సరఫరావ్యవస్థ పూర్తిగా లోపభూయిష్టంగా మారింది. నిత్యం తీగలు తెగిపడడం,లేదా తీగలు నివాస కట్టడాలకు అతిదగ్గరగా ఉండటంతో పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలుకోల్పోతున్నారు. తాజాగా కాకినాడ ప్రాంతానికి చెందిన మూడేళ్ల చిన్నారి దర్శిత్ చనిపోవడం పతి ఒక్కరినీ కలిచివేసింది. పలుమార్లు విద్యుత్ శాఖ వారికి చెప్పినా తీగలను మార్చకపోవడంతో చిన్నారి ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. అలాగే వైద్యసహాయంలో మంత్రిగారి రాకకోసం శస్త్రచికిత్స ఆలస్యం చేయడంతో చిన్నారి ప్రాణాలు కాపాడలేకపోయారు. పాలకులుప్రాధాన్యతలు మరచి చౌకబారు ప్రచారాలు చేసుకోవడంతోనే ప్రజల కష్టాలు పెరిగిపోతున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## కులం కార్డుని తిప్పికొట్టండి!

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి రాజకీయ పార్టీ కులం కార్డును ప్రయోగిస్తున్నారు. ఈ కులం కార్డు ప్రయోగం ఆయా కులాల్లోని పేదలను మోసగించడమే! ఈ రకంగా కుల విభేదాలు సృష్టించి విభజించి పాలించు సూత్రాన్ని తెలివిగా అమలు చేస్తున్నారు. కుల సమావేశాలు పెట్టి భావోద్వేగాలను పెంచుతూనేమరల ఒకకులం ఓట్లతో అధికారం రాదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజానికి ప్రాంతాలకతీతంగా కులాంతర,మతాంతర వివాహాలు అన్నికులాల వారు చేసుకుంటున్నారు. ఇంకాకుల ప్రస్తావన, దురాభిమానం అవసరమా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.ఆరునెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో స్కావెంజర్లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లుపట్టి ఊడ్చేపరిస్థితిదాపురించింది. గ్రామ పంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలున్నా అరకొర సిబ్బంది ఉన్న గ్రామ పంచాయతీ వారుపాఠశాలలు శుభ్రం చేయడానికి ముందుకు రావడం లేదు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే వారి వేతనాల నుండి కొంత మొత్తం తీసి దినసరి పనిచేసే వారిని గదులు శుభ్రం చేయడానికి నియమించుకుంటూ ఉన్నారు. ఇకనైనా విద్యాశాఖ, ప్రభుత్వం స్పందించి అన్ని పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మానవ హక్కుల ఉల్లంఘణ

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్-19 మహమ్మారి తదితర ఉత్తీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరకహింస పెరిగింది.ఆన్‌లైన్‌ద్వారా కూడా మహిళలు,బాలికలు హింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోల మార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్యపదజాలంతో దూషణలు ఎక్కువైనాయి. వేధింపులకు గురైన బాధితులకు తక్షణమే ఉచిత న్యాయ సహాయంఅందచేయాలి.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలుకూడా మహిళా హక్కుల ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నాణ్యత లోపించిన జగనన్న గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు అస్పత్రుల పాలవుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు-నేడు విద్యారంగంలోవిప్లవాత్మక మార్పులు అంటూపత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఇమేజ్ దెబ్బతీసేందుకు బిజెపి వేలకోట్లు ఖర్చు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**ఇండోర్:** తనపై జరిగే వ్యక్తిగత దాడులు తాను సరైన మార్గంలోనే వయనిస్తున్నానని విషయాన్ని చెపుతున్నాయని అంటున్నారు కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ. భారత్ జోడో పేరిట యాత్ర కొనసాగిస్తున్న ఆయన ఇండోర్‌లో మాట్లాడారు. నా ఇమేజ్‌ను దెబ్బ తీసేందుకు బిజెపి వేల కోట్ల ఖర్చు చేస్తోంది. వాళ్లు నా గురించి ఒక నిర్దిష్ట చిత్రాన్ని సృష్టించారు. కానీ, ప్రజలు ఇది హానికరం అని అనుకుంటారు. ఏది ఏమైనా నిజం నా వెంటే ఉంది. కాబట్టి ఇది నాకు ప్రయోజనకరంగా ఉంటుంది. నాపై వ్యక్తిగత దాడులు నేను సరైన దిశలో వెళుతున్నానని చెబుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. అమేథీలో మళ్లీ పోటీ అంశంపై అడిగిన ప్రశ్నకు ప్రస్తుతం తన ఫోకస్ అంతా భారత్ జోడో యాత్ర మీదే ఉందని, యేడాది లేదంటే ఏడాదిన్నర తర్వాత అమేథీ పోటీ అంశం గురించి ఆలోచిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి చేదు అనుభవం ఎదురైంది. సోమవారం ఇండోర్‌లో పాద యాత్ర చేపట్టిన సమయంలో మోడీ, మోడీ అంటూ నినాదాలు వినిపించాయి. దారి పక్కన నిలుచున్న కొందరు జైశ్రీరామ్‌తో పాటు మోడీ, మోడీ నినాదాలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.

## ఢిల్లీలో స్కూల్‌లో బాంబు కలకలం

### అటువంటిదేమీ లేదని తేల్చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. దక్షిణ ఢిల్లీలోని డిఫెన్స్ కాలనీ ప్రాంతంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు రావడంతో భయాందోళనకు గురైన యాజమాన్యం పాఠశాలను ఖాళీ చేయించింది. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించిన పాఠశాలలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఆ తర్వాత ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిల పనిగా పోలీసులు భావిస్తున్నారు. బిఆర్‌టి మార్గ్‌లోని సాదిక్ నగర్‌లో ఉన్న పాఠశాల అధికారిక ఈ మెయిల్‌కి పాఠశాల ఆవరణలో బాంబు పెట్టినట్లు మెయిల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే విద్యార్థులను ఖాళీ చేయించారు. స్కూల్ మొత్తం వెతికినా బాంబు దొరకలేదని తెలిపారు. సైబర్ బృందం ఈ మెయిల్ చెక్ చేసిందని, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్‌తో పాటు డిఫెన్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ నుంచి బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని బాంబు కోసం గాలించాయి. ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిలు పనే ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

## పంజాబ్ మాదిరిగానే గుజరాత్‌లోనూ గెలుస్తాం

### ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా



**న్యూఢిల్లీ, నవంబరు28:** పంజాబ్ ఫలితాలే గుజరాత్‌లోనూ పునరావృతం అవుతాయని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా వ్యక్తంచేశారు. సూరత్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో ఈ దఫా ఆప్ ప్రభుత్వం ఏర్పాటు అవడం ఖాయమని అన్నారు. ఈ మేరకు గుజరాత్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ఓ కాగితంపై రాసి మరీ మీడియాకు చూపించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తుంది. ఢిల్లీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలుస్తుందని నేను చెప్పా. అది నిజమైంది. గుజరాత్‌లోనూ అదే జరుగుతుంది. ఈ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు కూడా చాలాముఖ్యం. ఎన్నికల్లో మాపార్టీకి మద్దతివ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు చేతులుజోడించి అభ్యర్థిస్తున్నా. రాష్ట్రంలో ఆప్ అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. వచ్చే యేడాది జనవరి 31నుంచే పాతపింఛను పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొస్తాం అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

## కొవిడ్‌తో రైళ్లలో తగ్గినవృద్ధుల ప్రయాణాలు

### వెల్లడించిన భారతీయ రైల్వే



**న్యూఢిల్లీ, నవంబరు28:** దేశంలో అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థగా భారతీయ రైల్వే సేవలందిస్తోంది. కోట్ల మంది పౌరులు సుదూర ప్రయాణాల కోసం రైళ్లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఇటీవల రైళ్లలో ప్రయాణించే వయోవృద్ధుల సంఖ్య తగ్గినట్లు వెల్లడయింది. 2019, 2020తో పోలిస్తే 2021,2022లో వయో వృద్ధుల ప్రయాణికుల సంఖ్య సుమారు 24 శాతం తగ్గినట్లు సమాచార హక్కు చట్టం కింద వెల్లడయింది. కొవిడ్ రెండో వేవ్ ఉధృతి కొనసాగడం వల్ల రైలు ప్రయాణాలకు దూరంగా ఉండటం ఇందుకు కారణమై ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు వయోవృద్ధులకు ఇచ్చే రాయితీ ఎత్తివేయడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. 2018,19లో మొత్తం 7.1 కోట్ల మంది వయోవృద్ధులు రైళ్లలో ప్రయాణించగా 2019,20 నాటికి ఈ సంఖ్య 7.2 కోట్లకు పెరిగింది. అయితే కరోనా మహమ్మారి విజృంభణ తర్వాత 2020,21 లో కేవలం 1.9 కోట్ల మంది మాత్రమే ప్రయాణించారు. ఇక 2021,22 వచ్చేసరికి ఈ సంఖ్య 5.5 కోట్లకు పెరిగింది. ఇక ఆదాయ పరంగా చూస్తే వయోవృద్ధుల విభాగంనుంచి 2018,19లో రూ.2920కోట్లు రాగా 2019,20 లో రూ.3010కోట్లకు చేరింది. 2020,21లో రూ.875 కోట్లు, 2021,2022 లో రూ.2598 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ యేడాదిలో సెప్టెంబర్ వరకు 3.8 కోట్ల మంది వృద్ధులు రైళ్లలో ప్రయాణించగా వారి నుంచి రూ.2335 కోట్ల ఆదాయాన్ని భారతీయ రైల్వే పొందింది. కరోనా మహమ్మారి సమయంలో విధించిన ఆంక్షలు రెండో వేవ్ చివరి వరకు కొనసాగడం రైల్వేపై ప్రభావాన్ని చూపింది. రైలు ప్రయాణాల్లో 58 ఏళ్లు నిండిన మహిళలకు 50శాతం, 60 యేళ్లు నిండిన పురుషులకు 40 శాతం రాయితీని భారతీయ రైల్వేఅందిస్తోంది. అయితే కరోనా కారణంగా మార్చి 2020 నుంచి వాటిని నిలిపివేసింది. ఇప్పటివరకు వాటిని తిరిగి పునరుద్ధరించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 291, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,71,853

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 291 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,853కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,116 మంది కోలుకోగా 5123మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,614కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,684కి చేరగా, 79,86,827 మంది వరకు కోలుకున్నారు. 1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,035కి చేరింది. అందులో 67,52,798 మంది కోలుకున్నారు. 71,492మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,116కి చేరింది. అందులో 40,29,188మంది కోలుకున్నారు. 40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,087కి చేరింది. అందులో 35,55,770మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నగలు అమ్మేశాడని భర్త హత్య

### కొడుకు సాయంతో ముక్కలు చేసిన భార్య



**న్యూఢిల్లీ, నవంబరు 28:** వివాహం చేసుకున్న మహిళ ఆమె భర్తతో సంతోషంగా కాపురంచేసింది. దంపతులకు పెళ్లి వయసుకు వచ్చిన కొడుకు ఉన్నాడు. ఢిల్లీలో ప్రియుడు అతని ప్రియురాలిని హత్య చేసి ఆమెను 35 ముక్కలు చేసిన కేసు దేశాన్ని కుదిపేసిన విషయం విదితమే. అలాంటి సంచలన కేసును పోలీసులు అనేక కోణాల్లో విచారణ చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తు ఓ మనిషి శరీరంలోని భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలు శ్రద్ధావి అనే అనుమానంతో వాటిని పోలీసులు ల్యాబ్‌కు పంపించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ముక్కలు శ్రావి కాదని, మరో వ్యక్తివి అని వెలుగు చూడడంతో కథ కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో మరో మహిళ, ఆమె కుమారుడు అరెస్టు కావడం కలకలం రేపింది. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగిందని వెలుగు చేసింది. అయితే పోలీసు విచారణలో శరీరంలోని ముక్కలు పాండవ్ నగర్‌లో నివాసం ఉంటున్న అంజన్ దాస్ అనే వ్యక్తివి అని వెలుగు చూసింది. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి కనపడడం లేదని పోలీసులు గుర్తించారు. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి మాయం అయినా అతని భార్య పూనమ్ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పోలీసులు రంగంలోకి దిగి అంజన్ దాస్ భార్య పూనమ్‌ను, ఆమె కొడుకు దీపక్ దాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో కలకలం రేపే విషయాలు వెలుగు చూశాయి. అంజన్ దాస్‌కు అక్రమ సంబంధం ఉందని, ఇదే విషయంలో మా మధ్య చాలా గొడవలు జరిగాయని పూనమ్ దాస్ పోలీసులకు చెప్పింది. గత నెల జూన్‌లో భోజనంలో నిద్రమాత్రలు కలిపిన పూనమ్ ఆమె భర్తకు పెట్టింది. తర్వాత నిద్రమత్తులో ఉన్న భర్త అంజన్ దాస్‌కు కొడుకు దీపక్ దాస్‌తో కలిసి చంపేసింది. హత్యచేసిన తర్వాత భర్త అంజన్ దాస్ శవాన్ని 22 ముక్కలు చేశారు. అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు ఫ్రిజ్‌లో పెట్టారు. ఎవ్వరికి అనుమానం రాకుండా అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు మాయం చేయాలని స్కెచ్ వేశారు. అర్ధరాత్రి పూట దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు కొన్ని కొన్ని తీసుకెళ్లి పాండవ్ నగర్ సమీపంలోని గ్రౌండ్‌లో విసిరేశాడు. పోలీసులు అంజన్ దాస్ నివసం ఉంటున్న పరిసర ప్రాంతాల్లోని సిసి టివి పుటేజీలు పరిశీలించారు. దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు బయటకు తీసుకెళ్లి గ్రౌండ్‌లో విసిరేస్తున్న సమయంలో అతని తల్లి పూనమ్ కూడా వెంట తిరిగి కొడుకును అనుసరించిందని వెలుగు చూసింది. అంజన్ దాస్ హత్య కేసులో అతడి భార్య పూనమ్, కొడుకు దీపక్‌ను పోలీసులు అరెస్టు చేయడం ఢిల్లీలో కలకలం రేపింది.

## ఉగ్రవాదంపై పోరులో ఇద్దరు ప్రధానులను కోల్పోయాం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే



**అమ్మదాబాద్, నవంబరు 28:** వందేళ్లకుపైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో పార్టీకి చెందిన ఇద్దరు ప్రధానమంత్రులను దేశం కోసం త్యాగం చేసిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సోమవారం అన్నారు. ఉగ్రవాదం పేరు చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించిన ఒక రోజు తర్వాత కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పైవిధంగా ప్రధానికి కౌంటర్ ఇచ్చారు. అలాగే బిజెపికి చెందిన ఏ నాయకుడైనా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దాఖలాలున్నాయా అని ఖర్గే ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు తాము పోరాడుతున్నాం. దేశంలో శాంతిని కాపాడటం కోసం పార్టీ తమ నాయకులను త్యాగం చేసింది. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ తన జీవితాన్నే ఫణంగా పెట్టారు. గాంధీ కూడా దేశ ఐక్యత కోసమే అమరుడయ్యారు. కనీసం బిజెపిలో ఏ నాయకుడైనా దేశ స్వాంతంత్ర్యం కోసం పోరాటం చేశారా అని కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ప్రశ్నించారు. గుజరాత్‌లోని ఖేడాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆదివారం ప్రధానమంత్రి మాట్లాడుతూ ఉగ్రవాదం సాకుగా చూపుతూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. అయితే దేశంలో ఉగ్రవాదం ఇంకా ముగిసిపోలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎటువంటి మార్పు కనిపించలేదన్నారు. దీనికి బదులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ దేశాన్ని బలోపేతం చేయడానికి, ఐక్యంగా ఉంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుప్రఖ్యాతులు గల ప్రసిద్ధులైన ఇద్దరు ప్రధానమంత్రులను తమ పార్టీ కోల్పోయింది. గుజరాత్‌లో జరుగుతున్నవి అసెంబ్లీ ఎన్నికలే తప్ప పార్లమెంట్ ఎన్నికలు కావు. అలాగే ప్రధాని గుజరాత్‌లోని సమస్యల సాధన విషయాల్లో విజయాలు, అపజయాల గురించి మాట్లాడితే మంచిదని మల్లికార్జున ఖర్గే అన్నారు. గుజరాత్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి ఎన్నికల వాగ్దానం చేసిందని, ఓట్ల కోసం చేసే ఇటువంటి వాగ్దానాలు సమాజాన్ని విడదీసే ప్రయత్నం చేయడమే కాకుండా, ఓట్ల కోసం వివాదాల సృష్టించడం ఎంతవరకు సమంజసమని మల్లికార్జున ఖర్గే అన్నారు. బిజెపి నాయకులు ఎంత రెచ్చగొట్టినా తమ నాయకులు సంయమనాన్ని కోల్పోరని, రెచ్చిపోయి ఆగ్రహావేశాలు చెందేవారు కాదని, కాంగ్రెస్‌ను ఎంతగా రెచ్చగొట్టినా బిజెపి ఉచ్చులో తమ నాయకులు పడరని ఆయన అన్నారు. గుజరాత్‌లో జరిగిన అభివృద్ధి అంతా తన వల్లనే అని ప్రధాని చెప్పుకుంటున్నారని, ఆయన కన్నా ముందు ఆ రాష్ట్రంలో నాయకులే లేరా? వారు చేసిన అభివృద్ధి మాటేమిటని ఖర్గే అన్నారు. 70 యేళ్ల కాలంలో దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని ప్రధాని అంటున్నారు. ఏడు దశాబ్దాల్లో దేశ నిర్మాణం ఈ స్థాయిలో జరిగిందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లేనని మల్లికార్జునఖర్గే అన్నారు.

ఇదిలా ఉండగా.. బిజెపి నాయకులు గుజరాత్ మోడల్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని, అయితే 28వేల ఉపాధ్యాయ పోస్టులుసహా ప్రభుత్వ విభాగాల్లో ఐదు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, అభివృద్ధి అంటే ఇదేనా అని ఖర్గే అన్నారు. గుజరాత్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని మల్లికార్జున ఖర్గే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్టులో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్



### ఇద్దరు విదేశీయుల అరెస్ట్

**ముంబై, నవంబరు 28:** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్‌ని సీజ్ చేశారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎయిర్‌పోర్టులో హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని అరెస్టు చేశారు. డిఆర్ఐ అధికారులు ఒక ఆపరేషన్ సమయంలో ముంబై విమానాశ్రయంలో 50 కోట్ల విలువైన 7.9 కిలోల పౌడర్ హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని పట్టుకున్నారు. అడిస్ అబాబా నుంచి ముంబైకి ప్రయిణికుల ద్వారా కొన్ని మాదక ద్రవ్యాలు భారతదేశంలోకి అక్రమంగా రవాణా అవుతున్నాయనే పక్కా సమాచారంతో డిఆర్ఐ, ముంబై జోనల్ యూనిట్ విస్తృత తనిఖీలు చేపట్టింది. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 7.9 కిలోలు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అనుమానాస్పద ప్రయాణికులను డిఆర్ఐ అధికారుల బృందం గుర్తించి అడ్డుకున్నారు. ట్రాలీ బ్యాగ్‌లలో తెలివిగా దాచిపెట్టిన లేత గోధుమరంగు పౌడర్‌తో కూడిన కొన్ని ప్యాకెట్లు రికవరీ చేసిన అధికారులు వాటిని టెస్టులకు పంపించారు. ఆ పౌడర్‌లో హెరాయిన్ ఉన్నట్లు పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. మొత్తం 7.9 కిలోల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత వస్తువుల అక్రమ అంతర్జాతీయ మార్కెట్ విలువ రూ.50 కోట్లకుపైనే ఉంటుందని తేల్చారు. ప్రయాణికులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. దీని వెనుక ఉన్న డ్రగ్స్ స్మగ్లింగ్ సండికేట్‌ను ఛేధించేందుకు ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ర్యాగింగ్‌కు భయపడి రెండో అంతస్తు నుంచి దూకిన విద్యార్థి!


**డిస్పూర్, నవంబరు 28:** మన దేశంలో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ, ఇంకా ఈ విష సంస్కృతి కొనసాగుతూనే ఉంది. ర్యాగింగ్ పేరుతో కొన్ని చోట్ల విద్యార్థులు హద్దుతు దాటుతున్నారు. ఇటీవల ఒడిశాలోని ఓ విద్యార్థినిని ర్యాగింగ్ పేరిట లైంగికంగా వేధించిన విషయం విదితమే. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే ఇలాంటి ఘటనే తాజాగా అస్సోంలో చోటు చేసుకుంది. అయితే ఇక్కడ బాధితుడు అబ్బాయి కావడం విశేషం. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక, వారి నుంచి తప్పించునేందుకు దిబ్రూగఢ్ యూనివర్సిటీలో చదువుతున్న ఆనంద్ శర్మ అనే విద్యార్థి రెండో అంతస్తు నుంచి కిందకి దూకేశాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని సమీపంలోకి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. బాధితుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు దిబ్రూగఢ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనలకు కారణమైనట్లుగా భావిస్తున్న ఐదు గురిని అరెస్టు చేశారు. తాజాగా ఘటనలపై ముఖ్య మంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులను కోరారు. అయితే మరోపక్కా విద్యార్థి తల్లి తన కొడుకును సీనియర్ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా వేధించేవారని పోలీసు లకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడి డబ్బులు గుంజుకునే వారని, మొబైల్ లాక్కొని హింసించేవారని, కొన్నిసార్లు చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. మద్యం తాగించి అభ్యంతరకరమైన ఫొటోలు తీసేవారని, వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామంటూ బెదిరించే వారని పోలీసులతో చెప్పారు. తీవ్రంగా ర్యాగింగ్ చేస్తున్నారంటూ గత నాలుగు నెలలుగా చెబుతూనే ఉన్నాడు. రాత్రంతా ర్యాగింగ్ చేసి హింసించారని ఫోన్ చేసి చెప్పాడు అని బాధితుడి తల్లి వాపోయారు.




## ప్రపంచదేశాల్లో శాంతించని మహమ్మారి

### 64.63 కోట్లకు పెరిగిన కేసులు

### 66.37 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, నవంబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో అయితే ఈవైరస్ వ్యాప్తి మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 64.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.37 లక్షలమంది చనిపోయారు. మరో 36,421 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.63 లక్షలమంది చనిపోయారు. మరో 8110 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకుపైగా నమోద య్యాయి. మరో 29.31 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.87 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.97 లక్షలమందిచనిపోయారు. మరో 9537 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.02కోట్లకుపైగా నమోదు కాగా మరో 69.84 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50కోట్ల మందికి కరోనా సోకి వారిలో 13.35 లక్షల మందిచనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.54లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూ సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాసోకి 2,58,073 మం దిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,31,132 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.30కోట్లమందికి కరోనా సోకి వారిలో 22,215 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 2,05,310 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలువెళ్లాయి.

## నాపై ముగ్గురు షూటర్ల హత్యాయత్నం

### పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోపణ



**ఇస్లామాబాద్, నవంబరు 28:** పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో నవంబర్ తొలి వారంలో తనపై జరిగిన హత్యాప్రయత్నంలో ముగ్గురుషూటర్లు పాల్గొన్నట్లు పాక్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎఇన్సాఫ్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ అన్నారు. దేశంలో మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఆయన చేపట్టిన లాంగ్‌మార్చ్‌లో ప్రసంగించేందుకు సిద్ధమవుతుండగా దుండగుల కాల్పుల్లో ఆయన కుడికాలికి గాయాలైన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించిన ర్యాలీలో ఆయన తొలిసారి ప్రసంగించారు. పాక్‌లో అత్యంత శక్తిమంతమైన సైన్యం ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలో నిర్వహించిన భారీ ర్యాలీలో మాట్లాడిన ఇమ్రాన్‌ఖాన్ తనను హత్య చేసేందుకు ముగ్గురు షూటర్లు ప్రయత్నించా రన్నారు. లాంగ్‌మార్చ్‌లో ఒకడు తన పైన. పిటిఐ నేతలపై కాల్పులు జరపగా మరోవ్యక్తి కంటెయినర్ ముందు భాగంలో కాల్పులు జరిపాడన్నారు. అలాగే మూడో షూటర్ మొదటి సాయుధుడిని చంపేందుకు వచ్చాడని ఆ క్రమంలో జరిపిన కాల్పుల సమయంలోనే తూటా తగిలి ఒకరు బలైపోయారన్నారు. వజీరాబాద్‌లో తన హత్యకు ప్రయత్నాలు విఫలం కావడంతో మళ్లీ తనను టార్గెట్ చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారంటూ ఆరోపించారు. తనపై దాడివెనుక ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి రాణా సనావుల్లా, ఐఎస్ఐ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభా గం అధిపతి మేజర్ జనరల్ ఫైసల్ నసీర్ ఉన్నారంటూ పదే పదే ఆరోపిస్తోన్న ఇమ్రాన్‌ఖాన్ కొత్తఎన్నికల తేదీలను ప్రకటించే వరకు తన నిరసన కొనసాగుతుందని తేల్చి చెప్పారు. మరోవైపు తనపై కాల్పులఘటన మరుసటి రోజు జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో తన కుడికాలికి నాలుగు బుల్లెట్లు తగిలా యని ఇద్దరు షూటర్లు కాల్పులుజరిపినట్లు ఇమ్రాన్‌ఖాన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## అన్యాయంపై ధ్వజమెత్తిన తేజ్‌బహదూర్

### సిక్కుగురువు వర్ధంతిరోజు ప్రధానిమోడీ నివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 28:** అన్యాయంపై ధ్వజమెత్తిన గురుతేజ్‌బహాదుర్ తలవం చేందుకు ఎంతమాత్రం అంగీకరించలేదని అందుకే ఆనాటి మొఘల్ రాజులు ఆయన్ను పాశవికంగా ఉరివేసారని ప్రధా ని మోడీ పేర్కొన్నారు. ఆయన చూపించిన తెగువ, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని మోడీ అన్నారు. తేజ్‌బహాదుర్ వర్ధంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు నివాళులర్పించారు. అన్యాయం, ఆశ్రితపక్షపాతంపై తేజ్‌బహాదూర్ ఎనలేని పోరాటం చేసారని, ఆయన ప్రవచనాలు నేటి తరం ప్రముఖులుసైతం అను సరణీయమని, ఆయన చూపించిన బాటలోనే మనం ముందుకువెళుతున్నా మన్నారు. తొమ్మిదవ సిక్కుగురువు అయిన తేజ్‌బహాదుర్‌ను నాటి మొఘల్‌చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాలమేరకు ఉరితీసారు. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయన సాహసాలను గుర్తుచేసుకున్నారు. సిద్ధాంతాలపై రాజీపడని వ్యక్తి తేజ్ బహాదుర్ అని కొనియాడారు. ఆయన భోధనలు మనల్ని మరింత ముందుకు నడిపిస్తాయని మోడీ పేర్కొన్నారు.

## మహిళలకు రాందేవ్ బాబా క్షమాపణ



**ముంబై, నవంబరు 28:** మహిళల వస్త్రధారణపై ప్రముఖ యోగా గురువు రాం దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తోన్న నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై రాందేశ్ క్షమాపణలు తెలిపారు. మహిళలను కించపర్చాలన్న ఉద్దేశం తనకు లేదని, తనవ్యాఖ్యలతో ఎవరైనా బాధపడినట్లయితే అందుకు తనను క్షమించాలని కోరారు. దుస్తులు ధరించకపోయినా మహిళలు అందంగానే ఉంటారంటూ గతవారం చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం విదితమే. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహిళాకమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈనోటీసులకు స్పందించిన రాందేవ్ బాబా, తన వ్యాఖ్యలపట్ల క్షమాపణలు తెలియచేసినట్లు మహారాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రూపాలీ చకాంకర్ ట్విట్టర్‌లో వెల్లడించారు. రాందేవ్ బాబా క్షమాపణ లేఖను కూడాపోస్ట్ చేశారు. మహిళలు ఈ సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం పొందాలనే ఉద్దేశంతో వారి సాధికారత కోసమే నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం చేపట్టినా బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాలను నేను ప్రోత్సహిస్తానని, మహిళలను అగౌరవపర్చాలన్న ఉద్దేశం నాకు లేదు. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విడియో క్లిప్ పూర్తిగా వాస్తవం కాదు. అయినప్పటికీ, ఎవరైనా బాధపడినట్లయితే నేను తీవ్రంగా చింతిస్తున్నా. నా వ్యాఖ్యల పట్ల బాధపడిన వారికి బేషరతుగా క్షమాపణలు తెలియచేస్తున్నా అని రాందేవ్ బాబా ఆ నోటీసులకు సమాధాన మిచ్చారు.



## చైనాలో విద్యాసంస్థలకు వ్యాపించిన ఆందోళనలు

**చైనా, నవంబరు 28:** చైనాలో జీరో కొవిడ్ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనలు మరింత విస్తరించాయి. తాజాగా అవి పలు విశ్వవిద్యాలయాలు క్యాంపస్‌ల్లో కూడా మొదలయ్యాయి. గత దశాబ్ద కాలంలో చైనాలోని కమ్యూనిస్టుపార్టీ ఇలాంటి ఆందోళనలను చూడలేదు. దాదాపు 50కిపైగా విద్యాలయాల్లో ఇవి జరుగుతున్నాయి. ఉరుమ్‌ఖీలో అగ్ని ప్రమాదం కారణంగా 10 మంది ప్రాణాలు కోల్పోవడం ఈ ఆందోళనలకు బీజం వేసింది. మరోవైపు రికార్డుస్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతుండడంతో చైనా అధికారులు కఠిన లాక్‌డౌన్‌లను కూడా విధిస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే చైనాలో 39,500 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ మొదలైన నాటి నుంచి ఆ దేశంలో ఇవే ఒక్కరోజు అత్యధిక కేసులు. షాంఘైలో ఆందోళనలను అడ్డుకునేందుకు పోలీసులు భారీస్థాయిలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ నగరంలో ఆందోళనలు చేస్తున్న కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు చైనాలో కీలక నగరాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపై చైనా అధికారిక మీడియా మౌనం వహిస్తోంది. మరోవైపు ఈ ఆందోళనలను కవర్ చేస్తున్న పశ్చిమదేశాల మీడియాపై గ్లోబల్ టైమ్స్ వ్యతిరేక కథనం ప్రచురించింది. చైనాలో జరుగుతున్న ఆందోళనలకు మద్దతుగా పారిస్, అమ్‌స్టర్‌డామ్, డబ్లిన్, టొరెంటో, అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఈ ప్రదర్శనలు జరిగాయి. చైనాలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు కవర్ చేస్తున్న ఓ విదేశీ జర్నలిస్టును స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో అతడిపై దాడి కూడా చేసినట్లు విడియోలు వెలువడుతున్నాయి.

## ఆఫ్తాబ్‌కు మరోసారి పాలిగ్రాఫ్ టెస్ట్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశవ్యాప్తంగా సంచలం సృష్టించిన శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు ఆఫ్తాబ్ అమిన్ పునావాలాకు అధికారులు మరోసారి పాలి గ్రాఫ్‌పరీక్ష నిర్వహించారు. ఢిల్లీ రోహిణిలోని ఫోరె న్సిక్ సైన్స్ లేబొరేటరీలో ఆయనకు మరోసారి ఈ పరీక్ష చేపట్టారు. ఉదయం 9.50గంటలకు ల్యాబ్‌కు చేరుకోగా, 11గంటల నుంచి నిపుణులు పాలిగ్రాఫ్ పరీక్ష మొదలుపెట్టినట్లు సమాచారం. గతవారం కూడా ఆయనకు ఈ పరీక్ష నిర్వహించినప్పటికీ, అందులో కొన్ని సెషన్లపై అధికారులు సంతృప్తికరంగా లేనట్లు తెలుస్తోంది. తాజా పాలిగ్రాఫ్ పరీక్షలో ఆఫ్తాబ్ సహకరించాడా లేదా అనే విషయంపై మాత్రం స్పష్టతలేదు. ఈ హత్య కేసులో కీలకాధారాలను చేజిక్కించుకునేందుకు అన్వేషణ కొనసాగిస్తోన్న దర్యాప్తుఅధికారులు, ఇప్పటికే నిందితుడి కుటుంబసభ్యులను ప్రశ్నించారు. నవంబరు 28, 29తేదీలతో పాటు డిసెంబర్ 5న ఎఫ్ఎస్ఎల్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# దారిమళ్లించిన రూ.152 కోట్లను చెల్లించాలి

- లేకుంటే ఉపాధి హామీ నిధులను నిలిపివేస్తాం
- తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సీరియస్ అయింది. మహాత్మాగాధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పక్కదారి పట్టించారని వాటిని వెంటనే చెల్లించాలని తాజాగా నోటీసులు పంపించింది. దారి మళ్లించిన ఉపాధి హామీ పథకానికి సంబంధించి 152 కోట్ల రూపాయలను రెండు రోజుల్లోగా చెల్లించాలని స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోయినట్లయితే గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఇందులో భాగంగా తదుపరి వాయిదాలను నిలిపివేస్తామని హెచ్చరించింది.

కాగా తెలంగాణలో అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో (ఈజీఎస్) అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో గత జూన్ నెలలో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. వివిధ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన కొన్ని పనులను పరిశీలించిన ఈ బృందం దీనికి సంబంధించి కేంద్రం విడుదల చేసిన నిధులను అనుమతి లేని పథకాలకు మళ్లించినట్లు గుర్తించింది. ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ పనులకు వినియోగించాల్సిన సొమ్మును ఇతర వాటికి వాడారు. మరికొన్ని పనులు అమలు, కేటాయింపులో పలు అవకతవకలు జరిగినట్లు నిర్ధారణకు వచ్చింది. ప్రధానంగా రాష్ట్రంలో నిర్మించిన రైతు వేదికలతో పాటుగా, చేపలు ఎండబెట్టే ఫ్లాట్‌ఫాంలు, అడవుల్లో ట్రెంచ్‌ల తవ్వకం వంటి అనుమతి లేని ఇతర వాటికి కూడా ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించడానికి కనుగొంది. కేంద్రం విడుదల చేసే మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పాటుగా, రాష్ట్రం వాటాగా ఇవ్వాల్సిన మెటీరియల్ కోటా నిధులన్నింటినీ రైతు వేదికలకు ఖర్చు చేసినట్లు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ పథకం కింద 2018-19 ఆర్థిక సంవత్సరం నుండి మెటీరియల్ కాంపోనెంట్ కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, వాటిని వినియోగించిన పనుల వివరాలు ఇవ్వాలని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర లేఖ కూడా రాసినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకూ ఉపాధి హామీ పథకం కింద చేసిన సీసీ రోడ్లు తదితర పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కేంద్రం వాటాతో కలుపుకొని రాష్ట్ర వాటాను వెంటనే విడుదల చేయాలని సూచించింది. ఇప్పుడు తాజాగా దారి మళ్లించిన నిధులను వెంటనే చెల్లించాలని నోటీసు ఇవ్వడం దుమారాన్ని రేపుతోంది.

## 2వ తేదీలోపు దివ్యాంగుల సంక్షేమ శాఖ విలీనం రద్దు చేయాలి

### దివ్యాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 2వ తేదిలోపు వికలాంగుల సంక్షేమ శాఖ విలీనం రద్దు చేసామంటున్న మాటను ప్రభుత్వం మరిచిందని వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం గాంధీభవన్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ వికలాంగుల సంక్షేమ శాఖ విలీనం రద్దుకోరుతూ ధర్నా నిర్వహించి ఆయా కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించాయి. వికలాంగులచట్టానికి, వ్యతిరేకం, హక్కుల ఉల్లంఘన అప్పటి నుంచి గత సంవత్సరం వరకు కాంగ్రెస్ వికలాంగుల విభాగం, వికలాంగుల జెఏసి అనేక ఉద్యమాలు చేపట్టి గత సంవత్సరంలో కమిషనరేట్ ముందు అర్ధనగ్న ధర్నా చేసిన సందర్భంలో ఆ శాఖ కమిషనర్ విలీనం రద్దుకి హామి ఇచ్చారన్నారు. ఆ శాఖ మంత్రి కేబినెట్ మీటింగ్ పెట్టి రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. విలీనాన్ని తక్షణమే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండగా మారుస్తామన్నారు.

## సిసిఎస్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఎపి నుంచి హైదరాబాద్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మూడు కిలోలకు పైగా గంజాయిని స్మగ్లర్ల నుంచి జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజారావు భూపాల్ సోమవారం మీడి యాకు వెల్లడించారు. ఎపిలోని కాకినాడలోని కాజులూరుకు చెందిన చొప్పిడి సుభాష్ బాబు (22), బానుగుడి జంక్షన్‌కు చెందిన భానుప్రసాద్ (22)లు కొంతకాలంగా ఎ పి నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తీసుకువచ్చి దానిని చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి తమకు నమ్మకంగా వుండే వారికి అమ్మసాగారు. వీరిద్దరు హైదరాబాద్‌కు వచ్చి న సమయంలో నగరంలోని పలుచోట్ల లాడ్జిలలో మకాం చేస్తుంటారు. రెండు రోజుల క్రితం వీరిద్దరు నగరానికి వచ్చి సైఫాబాద్‌లోని శ్రీకృష్ణ లాడ్జిలో దిగారు. అక్కడి నుంచి తమకు పరిచయం వున్న వారికి ఫోన్‌లు చేస్తూ గంజాయి అమ్మకానికి రెడీ అవుతుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సిసిఎస్ ఎసిపి చంద్రకుమార్ నే తృత్వంలోని పోలీసు బృం దం లాడ్జిపై దాడిచేసి ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడున్నర కిలోల గంజాయి (115 ప్యాకెట్లు)ని జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.

## ఎస్సీ సంక్షేమంలో దళిత బంధు మకుటాయమానం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమంలో తెలంగాణ దళిత బంధు మకుటాయమానంగా నిలుస్తోంది. ఇప్పటి వరకూ 31 వేల మంది లబ్దిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈ మేరకు వీటి వివరాలను రాష్ట్ర పౌర సంబంధాల కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కేసీఆర్ మానస పుత్రిక దళిత బంధు 2021-22లో ప్రారంభమైంది. ఈ పథకం కింద లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ చేస్తారు. అలాగే దళిత బంధు రక్షణ నిధిని ఏర్పాటు చేసి కష్టకాలంలో ఆదుకునేలా ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా లబ్దిదారుని వాటా కింద 10 వేల రూపాయలు, ప్రభుత్వం 10 వేల రూపాయలను సమకూర్చుతోంది. స్వయం ఉపాధి మార్గాల నిమిత్తం హుజూరాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతీ దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున 15,402 మందికి లబ్ది చేకూరింది. ఎరువులు, మందులు, ట్రాక్టర్లు, పాలు, వాటి ఉత్పత్తులు వంటి దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు.



వాసాలమర్రిలో 75 మందికి అమలు చేశారు. అలాగే చింతకాని మండలంలో 100 కోట్లు, తిరుమలగిరి, చారగొండి, నిజాంసాగర్‌లో ఒక్కో మండలానికి 50 కోట్ల రూపాయలను లబ్దిదారులకు విడుదల చేశారు. ఈవిధంగా ఈ మండలాల్లో 4,808 మందికి మంజూరు చేశారు. ఇక 2021-22లో రాష్ట్రం లోని 118 నియోజక వర్గాల్లో ఇంత వరకూ మొత్తం 31 వేల మంది లబ్దిదారులకు 4,441 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఇందులో 3,100 కోట్ల రూపాయలను జిల్లాలకు విడుదల చేయడం జరిగింది. అలాగే 2022-23లో ప్రతీ నియోజక వర్గంలో 1500 యూనిట్ల ద్వారా 2.82 లక్షల మంది లబ్దిదారులకు 17,700 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. రాబోయే రోజుల్లో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సీఎం కార్యాచరణ రూపొందించినట్లు కమిషనర్ తెలిపారు.

## పాతబస్తీలో సైతం మెట్రోను పూర్తిచేయాలి

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** పాతబస్తీలో మెట్రో రైల్‌ను పూర్తిచేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. సిఎం కెసిఆర్ డిసెంబరు 9న రాయదుర్గం నుంచి మెట్రోను ఎక్స్‌టెన్షన్ చేస్తామని చెబుతున్నారు. పాతబస్తీకి సైతం మెట్రోకి శంకుస్థాపన చేయాలన్నారు. మెట్రో ఎండికి ఫోన్ చేసి అడిగితే సర్వే పనులు పూర్తయినట్లు, యఅితే పనులు చేపట్టడానికి సిద్ధం ఉందన్నారు. ఫలకునుమా నుంచి ఎంజిబిఎస్ వరకుచేపట్టాలన్నారు. 2017లో ప్రారంభమైన మెట్రో అప్పటి నుంచి పాతబస్తీ మెట్రో పనులు చేయాలని కోరాము. ఆ రూట్ పనులు చేయడానికి ఎస్టిమేషన్ కాస్ట్ పెరిగిందన్నారు. ఎల్ అండ్ టి కాలం పూర్తయిందన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ సిఎంకు వినతి

**హైదరాబాద్, నవంబరు 28,ప్రభాతవార్త:** విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని,తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ జేఏసీ, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్‌లు సిఎం కెసిఆర్‌ను కోరాయి. ఈమేరకు సోమవారం యాదాద్రి పవర్ స్టేషన్ పనుల పరిశీలనకు దామచర్ల (వైటిపిఎస్)కు వెళ్లిన సిఎం కెసిఆర్‌ను ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శివాజీ, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ సదానందంలు వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పిఆర్‌సి 2022, ఈపిఎఫ్‌టు జిపిఎఫ్‌ను 1999 -2004 వరకు తెలంగాణ విద్యుత్ సంస్థల్లో నియమింపబడ్డ ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వంలో ఉన్నవిధంగా ఇవ్వాలని కోరామన్నారు. అలాగే రాష్ట్రం విడిపోయాక విద్యుత్ ఉద్యోగుల విభజన సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఏపీనుంచి తెలంగాణకు ఎక్కువమంది రావడం వల్ల తెలంగాణ స్థానికత కలిగిన విద్యుత్ ఉద్యోగులకు 215మందికి రివర్షన్ రావడం జరిగిందని ఐదున్నర ఏళ్ల ప్రమోషన్‌లో పనిచేసిన ఇంజనీర్లు రివర్షన్ రావడం చాలా ఇబ్బందికరమని సిఎం కెసిఆర్ వివరించామన్నారు. అందుకు సానుకూలంగా స్పందించి హైరాబాద్‌లో అందరితో కలిసి మాట్లాడుతామని తెలిపినట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ శాఖల కరెంట్ బకాయిలపై నజర్

### పూర్తి స్థాయిలో రికవరీ చేయాలి

### రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్లకు కేంద్రం ఆదేశం

### రాష్ట్రంలో పెండింగ్‌లో రూ.20 వేల కోట్లు

### వసూలు చేయని విద్యుత్ పంపిణీ సంస్థలు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన కరెంటు బకాయిలను రికవరీ చేసే ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్లను (ఎస్ఇఆర్‌సి) కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు దీనికి సంబంధించి రాష్ట్రాల ఎస్ఇఆర్‌సిలకు తాజాగా లేఖ రాశారు. కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా ప్రతీ రాష్ట్రం విద్యుత్ నియంత్రణ కమిషన్‌ను కలిగి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు విద్యుత్ వినియోగం నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలను నియంత్రణ ఆస్తులుగా వర్గీకరిస్తున్న నేపథ్యంలో వాటిని రికవరీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రాల డిస్కంలకు ప్రభుత్వ శాఖలు బాయిలు పడిన మొత్తాలు, నవాటి ప్రస్తుత పరిస్థితిని నివేదించాలని ఎస్ఇఆర్‌సిలకు సూచించారు. అంతేకాకుండా ఈ బకాయిలను పూర్తి చేసేందుకు విద్యుత్ నియంత్రణ కమిషన్లు తమ ప్రణాళికను ఒక నెల లోపు సమర్పిచాలని తెలిపారు. ఇకపై ఎలాంటి బకాయిలను రెగ్యులేటరీ ఆస్తులుగా రాష్ట్ర రెగ్యులేటరీ కమిషన్లు ఆమోదించకూడదని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. ముఖ్యంగా పంపిణీ లైసెన్సులు, విద్యుత్ రంగం యొక్క ఆర్థిక సాధ్యత కోసం రెగ్యులేటరీ ఆస్తులను వీలైనంత త్వరితగతిన లిక్విడేట్ చేయడం చాలా అవసరమని స్పష్టం చేసింది. రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి, ఈ బకాయిలను పూర్తిగా వసూలు చేసే దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కాగా తెలంగాణ డిస్కంలకు రాష్ట్ర పభుత్వ శాఖలు వేల కోట్ల రూపాయలను బకాయిలు పడ్డాయి. సామాన్య ప్రజల నుండి ముక్కుపిండి బిల్లులు వసూలు చేసే విద్యుత్ పంపిణీ సంస్థలు వివిధ ప్రభుత్వ విభాగాలు వివిధ ప్రభుత్వ శాఖలు కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నా వాటిని వసూలు చేసేందుకు ముందుకు రావడం లేదు. డిస్కంల నుండి పెద్ద మొత్తంలో కరెంటు వాడుకుని బిల్లులు కట్టకపోవడంతో దాదాపు 25 వేల కోట్ల రూపాయలకు పైగా అవి మొండి బకాయిలుగా పేరుకుపోయినట్లు విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

వీటిలో కేవలం నీటిపారుదల, పంచాయితీరాజ్, మున్సిపల్, వాటర్ బోర్డు విభాగాలు 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి డిస్కంలకు ఏకంగా సుమారు 17 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పడ్డాయి. ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, తాగు నీటి పథకాలకు సంబంధించి కరెంట్ బిల్లును సకాలంలో డిస్కంలకు చెల్లించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ విభాగాలు పెద్ద ఎత్తున తెలంగాణ డిస్కంలకు బకాయిలు పడ్డాయి. వీటితోపాటు, జిల్లా కలెక్టరేట్లు, పోలీసు తదితర ప్రభుత్వ విభాగాలు వేల కోట్ల రూపాయల మేర బకాయిలు డిస్కంలకు చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా రాష్ట్ర విద్యుత్ నియంత్రణా కమిషన్లకు ఇచ్చిన ఆదేశాలతో అయినా ప్రభుత్వ విభాగాల బకాయిలు వసూలు అవుతాయని విద్యుత్ శాఖ అధికారవర్గాలు భావిస్తున్నాయి.

## నగంలో 200 కోట్ల భారీ స్కాం

### పరారీలో నిందితులు

**హైదరాబాద్ (కుషాయిగూడ), నవంబరు 28 ప్రభాతవార్త :** పోలీసు చట్టాలు బలీయంగా అమలు జరుపుతున్నప్పటికీ అమాయకులను కోట్ల రూపాయలలో మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న అక్రమార్కుల మోసాలకు అడ్డుకట్ట లేకుండా పోతుందనడానికి మరో రెండు వందల కోట్ల భారీ స్కాం చేసి పరారీలో ఉన్న నిందితుల సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో తీవ్ర సంచలనం చోటు చేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాక్టర్ ఏఎస్‌రావునగర్ అనుపురం కాలనీలో ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ పేరిట రావులకొల్లు రమేష్ అనే వ్యక్తి ఓ ఎంటర్ ప్రైజెస్ స్థాపించాడు. బొట్టు బిల్లలు దీపం ఒత్తులు తయారు చేసే మిషన్ల అమ్మకం తద్వారా బొట్టు బిల్లలు దీపం వత్తుల కొనుగోలు అనే వ్యాపారం ఈ సంవత్సరం ఏప్రిల్ 24న ప్రారంభించాడు. కుషాయిగూడ నాగార్జుననగర్‌లో నివాసముండే జాస్మిన్ అనే మహిళ ముందుగా ఈ వ్యాపార సంస్థలో చేరింది.

బొట్టు బిల్లల మిషనరీ, దీపం వత్తుల తయారీ మిషనరీలను సుమారు లక్ష యాభై వేల రూపాయల చొప్పున ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ వారు బాధితులకు ముందుగా అమ్మ చూపుతారు. ఈ క్రమంలో జాస్మిన్ అనే మహిళ రూ. 1,50,000 చెల్లించి అట్టి మిషన్లను కొనుగోలు చేసింది.

అనంతరం అట్టి మిషన్‌కు సంబంధించిన ముడి సరుకును సదరు ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ ద్వారా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఎంటర్ ప్రైజెస్ ఆదేశానుసారం సదరు మహిళ అట్టి మిషన్లను కొనుగోలు చేయడంతో పాటు ముడి సరుకును సైతం ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసింది. అట్టి మిషనరీల ద్వారా తయారు చేయబడిన బొట్టు బిళ్ళలు, దీపం వత్తులను తిరిగి సదరు సంస్థ వారు కొనుగోలు చేసి ఉత్పత్తిదారులైన బాధిత మహిళలకు కమిషన్లు అందజేస్తారు.

తద్వారా ఇంట్లోనే కూర్చుని లక్షల రూపాయలు సంపాదించవచ్చునని ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ వారు అమాయక మహిళలను నమ్మించడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ముందుగా సదరు సంస్థలో చేరిన బాధిత మహిళ జాస్మిన్ పక్కనే ఇరుగుపొరుగు వారైనా రుద్రరాజు రామ సీత మరో ఆరుగురు బాధితులు సదరు ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ మోసపూరిత సంస్థలో చేరారు. మిషనరీ కొనుగోలు చేసిన అనంతరం ముడి సరుకు స్వీకరించి బొట్టు బిల్లలు, దీపం వత్తులను సైతం తయారుచేసి ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ యజమాని రమేష్‌కు అందజేసినప్పటికీ సదరు ఉత్పత్తులకు రావలసిన డబ్బులను ఇవ్వడంలో ప్రతిరోజు రేపు మాపు అంటూ బాధిత మహిళలను నిత్యం ఆఫీసు చుట్టూ తిప్పిస్తున్నారని బాధితులు పోలీసులకు వాపోయారు.

ప్రతిరోజు తమకు రావలసిన కమిషన్ల గురించి తిరిగినప్పటికీ నిందితులైన రమేష్ ఇతర మోసగాళ్లు అందుబాటులో లేకుండా బాధితులను నిత్యం కాలయాపన చేస్తూ వస్తున్నారని బాధితులు తెలిపారు. ఇదిలా ఉండగా తాము కొనుగోలు చేసిన బొట్టు బిళ్లల తయారీ మిషనరీ, దీపం వత్తుల తయారీ మిషనరీ పనిచేయకపోవడంతో సదరు నిందితులైన ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ వారిని సంప్రదించగా అట్టి మిషనరీలను తిరిగి వాపస్ తీసుకుంటామని చెప్పారు. మిషనరీలను తిరిగి వాపస్ తీసుకోకపోగా తమకు రావలసిన డబ్బులను సైతం ఇవ్వకపోవడంతో ఆరుగురు బాధితులు కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి తమ గోడును విన్నవించుకున్నారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థపై దాడి చేసి రిజిస్టర్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పరారీలో ఉన్నప్పటికీ సంస్థ నిర్వాకంలో ఉన్న రిజిస్టర్‌లలో 600 మంది మహిళలు బాధితులు వీరి మోసానికి గురి అయినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు 1500 మంది బాధితులు ఈ భారీ మోసానికి గురి అయినట్లు బాధితులు పోలీసులకు తెలుపుతుండగా, పోలీసులు మాత్రం 600 మంది బాధితులు ఈ మోసానికి గురి అయినట్లు పేర్కొనడం గమనార్హం.

1500 మంది బాధితులు సదరు సంస్థకు చెల్లించిన మొత్తం సుమారు 200 కోట్లకు ఉంటుందని పేర్కొంటుండగా, కేవలం 10నుండి 16 కోట్ల మధ్య భారీ మోసం జరిగిందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. భారీ మోసానికి గురి అయిన తమను ఆదుకోవాలని తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు పోలీసులను వేడుకుంటున్నారు. భారీ స్కాంకు పాల్పడిన రావులకొల్లు రమేష్‌తో పాటు రామారావు, హర్షద్, సుధాకర్‌లపై కేసు నమోదు చేశారు. భారీ మోసానికి పాల్పడిన నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేయడానికి కృషి చేస్తున్నామని కుషాయిగూడ పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు నీట్, జెఇఇ ఉచిత కోచింగ్

### వచ్చే నెల నుంచి విద్యార్థుల ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే సైన్స్ విద్యార్థులకు నీట్, జేఈఈలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోని 20 జిల్లా కేంద్రాల్లో రెసిడెన్షియల్ విధానంలో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా కోచింగ్‌ను ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా 2023లో నీట్, జేఈఈ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను డిసెంబర్ నెల నుంచే ప్రారంభించనున్నారు. డిసెంబర్ నెల రెండో వారం నాటికి విద్యార్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. అలా ఎంపిక చేసిన విద్యార్థులకు జనవరి, ఫిబ్రవరి నెలల్లో వారు ప్రస్తుతం చదువుతున్న కాలేజీలోనే వారికి ప్రత్యేకంగా జేఈఈ, నీట్‌పై శిక్షణ ఇస్తారు. ఫిబ్రవరి చివరి వారంలో ప్రాక్టికల్ పరీక్షలు.. మార్చిలో వార్షిక పరీక్షలు ముగిసిన జరుగుతాయి. వార్షిక పరీక్షలు ముగిసిన వెంటనే వారం లోపుగా జేఈఈ, నీట్ పరీక్షలు రాసే విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లోనూ 100 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. వారిలో 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలురు ఉండేలాగా చూస్తారు. అయితే ఎక్కువ మంది ఉచిత కోచింగ్‌కు ఆసక్తి చూపితే అవసరం అయితే 100 మంది బాలురు.. 100 మంది బాలికలను వేర్వేరుగా ఎంపిక చేసి వారికి రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణను ఇవ్వాలని ప్రణాళికను సిద్ధం చేశారు. వీటికి సంబంధించి ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ ప్రస్తుతం గుజరాత్ ఎన్నికల పరిశీలకులుగా వెళ్లిన నేపథ్యంలో .. ఎన్నికలు ముగించుకొని డిసెంబర్ 8కి రాష్ట్రానికి రానున్నారు. ఆయన వచ్చిన తరువాత వీటికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రణాళికను సిద్ధం చేసుకొని ప్రభుత్వ జూనియఅన కాలేజీల్లో చదివే సైన్స్ విద్యార్థులకు నీట్, జేఈఈ కోచింగ్‌కు ఉచిత శిక్షణను ఇవ్వనున్నారు. ఉచిత శిక్షణను రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వనున్న నేపథ్యంలో కేజీబీవీల్లోగానీ, లేదా మోడల్ స్కూల్స్‌లో గానీ లేదంటే ప్రభుత్వ జనరల్ రెసిడెన్షియల్ కాలేజీల్లోగానీ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే ఇటువంటి ఉచిత కోచింగ్ కరోనా కంటే ముందు రెండేళ్ల పాటు కొనసాగించారు.

## కెసిఆర్ రాజకీయ అజెండా మేరకే ఫాంహౌస్ కుట్ర కేసు విచారణ

### కేసు విచారణ సిబిఐకి ఇవ్వాలని కోరుతూ తుషార్ పిటిషన్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణపై వెంటనే స్టే ఇవ్వాలని, ఈ కేసు విచారణ అంతా సిబిఐకి అప్పగించా లని కోరుతూ ఈ కేసులో తాఖీదులు అందుకుని పరారీలో వున్న కేరళకు చెందిన బిడిజెఎస్ అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లి సోమవారం నాడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫాం హౌస్ కుట్ర కేసులో భాగంగా వెలుగుచూసిన ఎంఎల్ఎలకు ఎరకేసు అంతా సిఎం కెసిఆర్ అజెండాలో భాగంగానే జరిగిందని తుషార్ తన పిటిషన్‌లో తె లిపారు. ఈ కేసు విచారణ అంతా బోగస్‌గా ఆయన అభివర్ణించారు. సిట్ విచారణ అంతా సిఎం ఆదేశాల మేరకు కొందరిని టార్గెట్ చేస్తూ సాగుతోందని ఆయన తెలిపారు. ఈ నెల 21వ తేదీన తనను విచారణకు రమ్మని నవంబర్ 16వ తేదీన సిఆర్‌పిసి 41ఎ కింద నోటీసులు ఇచ్చారని, అయితే అనారోగ్యం కారణంగా తాను రెం డు వారాల పాటు రాలేనని మెయిల్ ద్వారా సమాచారం అందించానని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. అయితే తన మెయిల్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తనపై ఉన్నపళంగా లుకవుట్ నోటీసులు జారీ చేయడం న్యాయబద్ధం కాదని ఆయన పేర్కొన్నారు. దీని వెనుక రాజకీయ దురుద్దేశం వుందని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. కాగా తుషార్ తన పిటిషన్‌లో సిఎం కెసిఆర్‌ను వ్యక్తిగత హోదాలో ప్రతివాది గా పేర్కొన్నారు. తుషార్ పిటిషన్‌పై హైకోర్టు ఇంకా విచారణ చేబట్టలేదు.

## ప్రజాప్రస్థాన యాత్రలో షర్మిల అరెస్టు.. హైదరాబాద్‌కు తరలింపు

- యాత్ర రణరంగం.. వరంగల్ జిల్లాలో ఉద్రిక్త వాతావరణం
- బస్సుకు నిప్పంటించిన టిఆర్ఎస్ నాయకులు

**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:** ప్రజాప్రస్థానం పాదయాత్ర ఉద్రిక్తంగా మారడంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు. గత రెండు రోజుల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం మీద నర్సంపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై ఘూటైన వాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సొంత మండలమైన నల్లబెల్లి మండలంలో చేసిన వాఖ్యలు నల్లబెల్లి మండలంలో దళిత ముఖ్య మంత్రి నుంచి దళితబందు వరకు కేసిఆర్ ఇచ్చిన హామీలన్ని మోసాలేనని షర్మిల మండిపడ్డారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా శనివారం ఆమె ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి, నర్సంపేట, చెన్నారావుపేట మండలాల్లో పర్యటించిన ఆమె ఓట్ల కోసమే కేసిఆర్ వస్తారని కేసిఆర్ ఎనిమిదేళ్ల పాలనలో 8వేల మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆమె ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ నాయకులందరు ఎమ్మెల్యే, మంత్రులు అవినీతికి మారుపేరుగా మారారని ఆమె ఆరోపించారు. అభివృద్ధిలో పెద్దిది చిన్న బుద్ధి, కాని భూ దందాలో పెద్ద బుద్ధి అని విమర్శించారు. గత కాలంలో రాళ్లవానతో 20వేల ఎకరాలతో పంట నష్టం జరిగితే ఒక్క రైతును కూడా ఆదుకున్న పాపన పోలేదన్నారు. 15 రోజుల్లో నష్టపరిహారం చెల్లిస్తామని గాలిమోటర్లలో వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు నేటి వరకు పరిహారం చెల్లించకుండా మొహం చాటేసి ఓట్లు అడగడానికి ఏమాత్రమైన చిత్తశుద్ధి ఉండాలని ఆమె ఎద్దేవా చేశారు.

### వైఎస్ షర్మిలకు గాయాలు

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను పోలీసుల వలయంలో చుట్టుముట్టడంతో ఆమెను ఈడ్చుకు వెళ్లి జీపులో వేసే క్రమంలో పోలీసుల ఒత్తిళ్లు, ఉద్రిక్త వాతావరణంలో ఆమె పెదవికి గాయమైంది. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర స్థానిక రాజపల్లి గ్రామం నుండి సోమవారం ఉదయం మొదలైంది. నర్సంపేట పట్టణంలో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై షర్మిల చేసిన అనుచిత వాఖ్యలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. శాంతిభద్రతల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలో భాగంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. షర్మిల బస చేసిన గుడారం వద్దకు చేరుకున్నారు. పోలీసులు హెచ్చరించగా అవేమి లెక్కచేయక ప్రజాస్వామ్య పాదయాత్రలో తాము పాదయాత్ర కొనసాగిస్తామని షర్మిల యాత్రను ప్రారంభించారు. రాజపల్లె, ముగ్ధుంపురం మీదుగా చెన్నారావుపేట పాదయాత్ర చేరుకుంది. ఆమె ఆదివారం రోజున ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేశారని నర్సంపేట నియోజకవర్గ అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు షర్మిల ఫ్లెక్సీలను నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై కాల్చివేయడం జరిగింది.

### షర్మిల క్యారవ్యాన్‌కు నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

చెన్నారావుపేట మండలం జల్లి మీదుగా లింగగిరి పోయే క్రమంలో అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డు మీదనే షర్మిల క్యారవ్యాన్‌ను కొంతమంది అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిప్పంటించారు. దీనిపై అప్రమత్తమైన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ శ్రేణులు వెంటనే నిప్పు ఆర్పడంతో ప్రమాదం నుంచి బయటపడటం జరిగింది. దీనిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేశారు. ఇందుకు కారకులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలంటూ నినాదాలు చేశారు. టిఆర్ఎస్



ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. దాడులు జరుగుతున్న క్రమంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.

### బలవంతంగా షర్మిల అరెస్టు

నేను విక్టిమ్‌ను నిందితురాలును కాదంటూ ఆమె పోలీసులపై ధ్వజమెత్తారు. ఆమె బస్సును, వాహనాలను ధ్వంసం చేసిన వారిన అరెస్టు చేయాలని ఆమె పోలీసులతో వాగ్వివాదం చేశారు. వారిని అరెస్టు చేయకుండా లాండ్ ఆర్డర్ సమస్య అంటూ నన్ను అరెస్టు చేయడం సరికాదన్నారు. లాండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌ను క్రియేట్ చేసింది టిఆర్ఎస్ పార్టీ నాయకులు సహకరించింది పోలీసులు అంటూ ఆమె మండిపడ్డారు. షర్మిలను బలవంతంగా పోలీసులు అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది.కాగా లింగగిరిలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరోసారి తమ ప్రతాపాన్ని చూపించారు. యాత్రలో ఉన్నటువంటి పలు వాహనాలను ధ్వంసం చేయడమే కాక ఫ్లెక్సీలను సైతం కాల్చివేశారు.

## ప్రధానమంత్రి యశస్వి స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు


చైతన్యరామ్, భీమాల సిరిల్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** జాతీయస్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ద్వారా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ వారు దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డ్ స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా(పీఎం యశస్వి) ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శ్రీచైతన్య స్కూల్ సఖినేటిపల్లి బ్రాంచ్ నుంచి భీమాల సిరిల్(ఈడబ్ల్యుఎస్ కేటగిరి) మరియు శ్రీచైతన్య స్కూల్ రాజమండ్రి ఐపీఎల్ బ్రాంచ్ నుంచి ఎ చైతన్యరామ్(ఓబీసీ కేటగిరి) స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌లు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరి ద్దరికి ఒక్కొక్కరికి సంవత్స రానికి రూ. 1,25,000 స్కాలర్‌షిప్‌ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ మరియు అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సీమ విద్యార్థు లకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

## త్వరలో బలవంతపు మత మార్పిళ్లను అడ్డుకునే చట్టం
### సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ:** బలవంతపు మత మార్పిళ్లను అడ్డుకునేందుకు త్వరలోనే చట్టం తేనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే 9 రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై చట్టాలు తెచ్చాయని కేంద్రం తెలిపింది. దీనిపై సోమవారం సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. బలవంతపు మతమార్పిళ్ల అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఈ అంశంలో తగిన చర్యలు చేపడ్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ అంశంపై ఈ నెల 14న విచారించిన సుప్రీంకోర్టు..బలవంతపు మత మార్పిడులను అడ్డుకునేందుకు తీసుకుంటున్న చర్యలేమిటో తెలపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఆ సందర్భంగా సుప్రీంకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం మత స్వేచ్ఛకు హామీ ఇచ్చింది. కానీ, బలవంతంగా మత మార్పిడులకు రాజ్యాంగం అనుమతించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బలవంతపు మతమార్పిడుల వల్ల ఆర్థికంగా, సాంఘికంగా వెనకబడిన వర్గాల మహిళలు మోసపోకుండా చూడాల్సి ఉన్నదని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొన్నది. ఈ అంశంలో చట్టాలు తెచ్చిన రాష్ట్రాల్లో ఒడిషా, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా, కర్నాటక ఉన్నాయి.

## కారు లోయలో పడి నలుగురి మృతి

**శ్రీనగర్:** జమ్మూ..శ్రీనగర్ నేషనల్ హైవేపై ఘోర ప్రమాదం జరిగింది. కారు లోయలో పడిన దుర్ఘటనలో ఒక ఇమామ్, ఆయన కుటుంబానికి చెందిన మరో ముగ్గురు మృతి చెందారు. ఉదంపూర్ జిల్లా చెనాని ప్రాంతంలోని ప్రేమ్‌మందిర్ సమీపంలో సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రాంబాన్ జిల్లాలోని గూల్..సంగల్‌దాన్ గ్రామం నుంచి జమ్మూకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. కారు అదుపు తప్పి 700 అడుగుల లోయలోకి జారిపడిందన్నారు. ఈ ప్రమాదంలో జామియా మసీదు ఇమామ్ ముఫ్తి అబ్దుల్ హామీద్(32), ఆయన తండ్రి ముఫ్తీ జమాల్‌దిన్(65) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆయన తల్లి హాజ్రాబేగం(60), మేనల్లుడు అదిల్ గుల్జార్‌లను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న చలి... కుమ్రం భీంజిల్లాలో 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకు పతనమవుతున్నాయి. సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత క్రమంగా పెరుగుతున్నది. సాయంత్రం నుంచి ఉదయం వరకు మంచుదుప్పటి కప్పేస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేక ప్రాంతాలు పొగమంచులోనే ఉంటున్నాయి. రాష్ట్రంలో అతి తక్కువగా కుమ్రం భీం జిల్లాలో 8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్‌లో 9.6 డిగ్రీలు,మంచిర్యాలలో 10.1డిగ్రీలు, నిర్మల్ జిల్లాలో 11 డిగ్రీలు ఉష్ణోగ్రత రికార్డయింది. ఇకఉమ్మడి మెదక్‌జిల్లాలో కూడా ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి చేరుకున్నాయి. సిద్దిపేటజిల్లా దుల్మిట్టలో 10.9 డిగ్రీలు,మెదక్ జిల్లా నార్లపల్లిలో 13డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా నల్లపల్లిలో 13.1డిగ్రీలుచొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు రోజులు కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది.

## ఆర్టీసీకి త్వరలో 1,020 కొత్త అద్దె బస్సులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ)కు త్వరలో 1,020 కొత్త, అద్దె బస్సులు రానున్నాయి. ఈ మొత్తం బస్సుల్లో 720 సూపర్ లగ్జరీ బస్సులు కొత్త వాటిని యాజమాన్యం కొనుగోలు చేయనుండగా, మిగిలి వాటిని అద్దె ప్రాతిపదికన సమకూర్చుకోనుంది. వీటిలో కొత్త బస్సులను రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు కేటాయించనుంది. వీటిని సంస్థ యాజమాన్యం స్వంతంగా కొనుగోలు చేస్తోంది. వీటితో పాటు, మరో 300 ఎలక్ట్రిక్ బస్సులను అద్దె ప్రాతిపదికన తీసుకోనున్నారు. మరో మూడు నెలలో ఈ కొత్త బస్సులు రోడ్ల మీదకు వస్తాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. జిల్లాల్లో ఇప్పటికే లక్షల కిలోమీటర్లు తిరిగి పాతబడిపోయిన సూపర్ లగ్జరీ బస్సులను సిటీ బస్సులుగా వినియోగించనున్నారు. ఈ పాతబడిపోయిన బస్సులను మియాపూర్ లోని ఆర్టీసీకి చెందిన బస్ బాడీ బిల్డింగ్‌లో మార్పులు, చేర్పులు చేయనున్నారు. తదుపరి ఈ బస్సులను హైదరాబాద్ నగరంలో సిటీ బస్సులుగా నడిపించనున్నారు.

## అటవీ సంపద కార్పొరేట్‌పరానికి కేంద్రం కుట్ర
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఆదివాసీలు కనీసం అడవిలో కూడా నివసించే హక్కు లేకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. గిరిజన మహిళా రాష్ట్రపతి చేతనే గిరిజన, ఆదివాసీల కన్ను పొడిచే విధంగా అటవీ సంరక్షణ నిబంధనలకు అనుమతించేలా చేయడం దుర్మార్గమన్నారు. ఈ నిబంధనల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేకుండా కేంద్ర ప్రభుత్వమే నేరుగా కార్పొరేట్ సంస్థలకు అడువులు, ప్రకృతి సంపదను కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఇది ఆదివాసీల ఉనికినే ప్రశ్నార్థకం చేసే అత్యంత ప్రమాదకరమైన తిరోగమన చర్య అన్నారు. తక్షణమే అటవీ సంరక్షణ నిబంధనలను ఉపసంహరించుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ గిరిజన సమాఖ్య కార్యవర్గ సమావేశంలో కూనంనేని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సుందే కుటుంబరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, జువారి రమేష్, భూక్యా శ్రీనివాస్, శంకర్, స్వరూప, దస్రు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఒక్క యూనిట్ కరెంటైనా ఉత్పత్తి చేశారా?: పొన్నాల

**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటి వరకు ఒక్క యూనిట్ అయినా కరెంటు ఉత్పత్తి చేశారా అంటూ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సోలార్ పవర్‌కి ఉత్పాదక ప్రోత్సాహం ఇచ్చాం అన్నారు. 24గంటల కరెంటు రైతాంగానికి ఇవ్వడం లేదన్నారు. 9గంటలకు మించి బోర్డు నడవడం లేదని, వనరులు ఉన్న దగ్గర కాకుండా లేని దగ్గర ఉత్పత్తి చేస్తున్నారన్నారు. జ్యోతిబాపూలే బడుగు వర్గాలకు ఆత్మగౌరవం సమాజంలో అవకాశాలు కల్పించడంలో జీవితాంతం పోరాడి స్ఫూర్తిగా ఉన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్‌లో పర్యటించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (సంజీవరెడ్డి నగర్) నవంబర్ 28, ప్రభాతవార్త:** ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్‌నగర్ 3, రాజీవ్‌నగర్, హేమావతినగర్, డాన్‌బాస్కో పాఠశాల, ప్రేమ్‌నగర్ ప్రాంతాలలో సోమవారం కేంద్రపర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి రెవిన్యూ, విద్యుత్తు, జలమండలి, పోలీస్ అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తూ స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోరబండ లోని బాలిక గురుకుల ఆశ్రమ పాఠశాలలో ప్రహారిలేని కారణంగా బాలురు రాత్రిళ్ళు విద్యార్థినుల గదుల వద్ద అల్లరి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌కు ప్రహారీతోపాటు డ్రైనేజి నిర్మిం చాలని కోరారు. ఆయా సమస్యలపై హాస్టల్ ప్రిన్సిపాల్ సుజాత కుమారి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జీహెచ్‌ఎంసి సర్కిల్ 19 డీఎంసీ రమేష్‌ను వెంటనే నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే జలమండలి జీఎం హరిశంకర్‌ను డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆశ్రమ విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థిను లు బ్యాండ్‌తో వీడ్కోలు పలకడం పట్ల వారిని ప్రశంసించారు.

## కొల్లిజియం సిఫారసులు క్లియర్‌చేస్తేనే పూర్తిస్థాయి న్యాయవ్యవస్థ
### న్యాయశాఖ మంత్రి కిరన్‌రిజిజు వ్యాఖ్యలపై సుప్రీం ఫైర్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థపై కేంద్ర న్యాయ శాఖమంత్రి కిరెన్‌రిజిజు చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగాపరిగ ణించింది. కేంద్ర మంత్రి వ్యాఖ్యలకు తీవ్ర అభ్యంతరం తెలిపింది. కేంద్రమే న్యాయవ్యవస్థలో ఉన్నతస్థాయి నియామకాలను జాప్యంచేస్తోందని విమర్శించింది. ప్రస్తుత నియామకాల వ్యవస్థపై కిరణ్‌రిజిజు అసంతృప్తిని వ్యక్తం చేయడంతోపాటు కొల్లిజియం వ్యవస్థస్థానంలో ఒక ప్రత్యేక యంత్రాంగం ఉండాలని, కేంద్రమే నియామ కాలు నేరుగా చేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కొల్లిజియం వ్యవస్థ రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరిచింది కాదని ఆయన పేర్కొనడంతో సుప్రీం న్యాయమూర్తులుసైతం అభ్యం తరాలు వ్యక్తంచేసారు. ఒక కోర్టు రూలింగ్‌ద్వారానే కొల్లిజియం వ్యవస్థ ఏర్పడిందని, అంతకుముందు 1991లో కేంద్ర ప్రభుత్వమే న్యాయమూర్తులను నేరుగా నియమించిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అందరికీ ఒక పవిత్ర గ్రంథం వంటిదని, ప్రత్యేకించి ప్రభుత్వం అత్యంత పవిత్రంగా భావిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాదని ఏదైనా జరిగింది అంటే అది కేవలం కోర్టులు లేదా కొందరు న్యాయమూర్తుల కారణంగానే జరిగిందని ఆయన అన్నారు. అందువల్ల ఇపుడు నిర్ణయం కేంద్రం మద్దతిస్తున్నదని ఎలాభావిస్తారని ఆయన ప్రశ్నించారు. కేంద్రం తరపున సొలిసిటర్‌జనరల్ మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో మీడియా కథనాలు కూడా తప్పుగా వచ్చాయని అన్నారు. దీనిపై సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ కౌల్ స్పందిస్తూ మేం అన్ని మీడియా కథనాలను పట్టించుకోవడంలేదని, ఒక ఇంటర్వ్యూలోనేఈ వ్యాఖ్యలు ఒక ఉన్నతస్థాయి ప్రముఖులుచేసినవి అయ్యాయని, అంతకుమించి మేం ఏమీ మాట్లాడటంలేదని కౌల్ పేర్కొన్నారు. మేం చేయాల్సివస్తే మేం నిర్ణయం తీసుకోగలమని జస్టిస్‌కౌల్ అటార్నిజనరల్ ఆర్.వెం కటరమణికి స్పష్టంచేసారు. ఇక నియామకాల్లో జాప్యంపై కోర్టు స్పందిస్తూ నేషనల్ జ్యుడిషియల్ నియామకాల కమిషన్ ఆమోదం పొంకపోవడంవల్లనే ప్రభుత్వం సంతోషంగా లేదని అందువల్లనే కొల్లిజి యం ప్రతిపాదించిన పేర్లను ఆమోదించడంలేదని సుప్రీం న్యాయమూర్తి అన్నారు. తమ అభిప్రాయాలు, పరిమితులను చెప్పకుండా కేంద్రం పేర్లను స్తంభింపచేయడం లేదా పెండింగ్‌లో ఉంచడం చేయకూడదని, ప్రభుత్వం కొల్లిజియం సిఫారసులపై చర్చించాలని సూచించింది. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని,లేనిపక్షంలో న్యాయవ్యవస్థపరంగా మానిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. క్షేత్రస్థాయికి వెళితే మేం పంపిన పేర్లు ఇప్పటికీ క్లియర్‌కాలేదని, వ్యవస్థ ఇక ఎలా పనిచేస్తుందని ఏడాదిన్నర కాలంగా కొన్ని పేర్లు పెండింగ్‌లోనే ఉన్నాయని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. మీరు పేర్లను పెండింగ్‌లో ఉంచడానికి వీలులేదని, దీనివల్ల వ్యవస్థమొత్తంప్రభావితం అవుతుందని సుప్రీం అభిప్రాయపడింది. సీనియారిటీని కాదని మీరు ఎలా నిర్ణయిస్తారని కేంద్రాన్ని ధను మాడింది. ఎక్కువ సిఫారసులు నాలుగునెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, గడువు పరిమితి కూడా దాటిపోయిందని సమయానుకూలంగా వ్యవహరించాల్సి ఉందని కోర్టు వెల్లడించింది. ఒక న్యాయవాది పేరు సిఫారసుచేసామని పెండింగ్‌లో ఉండటంతో చివరకు ఆయన చనిపోయా రని, మరొకరు తన సమ్మతిని ఉపసంహరించుకున్నా రని గుర్తుచేసారు. సుప్రీంకోర్టు అభిప్రాయాలను సొలిసిటర్‌జనరల్, అటార్నిజనరల్‌లు కేంద్రానికి తెలి యజేయాలని, ఉన్నతస్థాయి నియామకాల్లో కొల్లిజి యం చేసిన సిఫారసులను వెంటనే క్లియర్‌చేయాలని కోరారు. తిరిగి ఈకేసు విచారణను వచ్చేనెల 8వ తేదీకి వాయిదా వేసారు.

## ఫాం హౌస్ కుట్ర కేసుపై కొనసాగుతున్న సిట్ విచారణ
### హాజరైన నందకుమార్ సతీమణి, ఎన్‌జిఓ సంస్థ ప్రతినిధి

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ విచారణలో భాగంగా సోమవారం ఈ కేసులో నిందితుడుగా వుండి అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న నందకుమార్ సతీమణి చిత్రలేఖతోపాటు ఓ ఎన్‌జిఓ సంస్థ ప్రతినిధి హాజరయ్యారు. వీరిని ఎనిమిది గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. చిత్రలేఖను ఇప్పటికే ఒక సారి సిట్ అధికారులు విచారించడం తెలిసిందే. రెండవ సారి విచారణలో భాగంగా సోమవారం ఉదయం 11 గంటల సమయంలో బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు ఆమె వచ్చారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు చిత్రలేఖను అనేక అంశాలపై ప్రశ్నించారని తెలిసింది. నందకుమార్ అనేక విషయాలను తన భార్యకు చెప్పేవాడని అందిన సమాచారంపై సిట్ అధికారులు చిత్రలేఖను ఆరా తీశారని తెలిసింది. అయితే ఈ విషయంలో చిత్రలేఖ సిట్ అధికారులకు సరైన సమాచారం అందించలేదని తెలిసింది. ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న ఎపిలోని నర్సాపురం వైకాపా రెబల్ ఎంపి రఘురామ కృష్ణంరాజు మంగళవారం నాడు విచారణకు రానున్నారు. దీనిపై సిట్ అధికారులకు ఆయన సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

## డిఫెన్స్ పెట్టుబడులకు తెలంగాణ సానుకూలం:మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** దేశంలో అతిపెద్ద డిఫెన్స్ ఈకో సిస్టం కలిగి ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, గత ఏడు సంవత్సరాలకు పైగా కాలంలో ఇక్కడి డిఫెన్స్ ఈకో సిస్టం భారీగా విస్తరించిందని పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి కె.తారకరామారావు అన్నారు. సోమవారం సిఐఐ, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యాన్యు ఫ్యాక్చరర్స్ అండ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఎస్ఐడిఎం ఆధ్వర్యంలో జరిగిన డిఫెన్స్ కంపెనీల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. ఢిల్లీలో జరిగినీ సమావేశంలో మంత్రి కెటిఆర్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రసంగించి, తెలంగాణ రాష్ట్రంలో డిఫెన్స్ తయారీ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో స్థానికంగా సుమారు 1000కిపైగా ఎంఎస్ఎంఈ సంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ఉన్న డిఫెన్స్ పరిశోధన, అభివృద్ధి రంగం అత్యంత కీలకమైందన్నారు. ప్రదానంగా హైదరాబాద్ నగరానికి మిస్సైల్ హబ్ ఆఫ్ ఇండియాగా పేరు ఉన్నదన్నారు. ఇక్కడే డిఆర్‌డిఒ, బెల్, హాల్ వంటి అనేక రక్షణ రంగ ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్, డిఫెన్స్ సంస్థలు సైతం తెలంగాణాలో భారీగా పెట్టుబడులు పెట్టిన విషయాన్ని కెటిఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఢిల్లీలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ పరిశ్రమల ముఖ్యకార్యదర్శి జయేష్‌కుమార్, తెలంగాణ ప్రభుత్వం తరుపున ఢిల్లీలో ఓఎస్‌డిగా ఉన్న సీనియర్ అధికారి సంజయ్‌రాజు, తెలంగాణ పరిశ్రమల శాఖ ఉన్నతాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, ఏరోస్పేస్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసు...ఇద్దరు రిటైర్డ్ ఐఎఎస్‌లకు హైకోర్టులో చుక్కెదురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** జగన్ అక్రమాస్తుల కేసులో ఇద్దరు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది.లేపాక్షి నాలెడ్జ్ హబ్, అరబిందో హెటిరో చార్జిషీట్‌లో బీపీ ఆచార్యపై సిబిఐ కోర్డు అవినీతి నిరోధక చట్టం అభియోగాలను పరిగణలోకి తీసుకోడాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. సరైంది కాదన్న బీపీ ఆచార్య వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. అదే విధంగా రిటైర్డ్ ఐఏఎస్ కృపానందం పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న సమయంలో కృపానందం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిబిఐ అభియోగాలు దాఖలు చేసింది. ఈ క్రమంలో రఘురాం సిమెంట్స్ చార్జిషీట్ కొట్టివేయాలన్న కృపానందం అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. సిబిఐ కోర్టు నిర్ణయాల్లో ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని... జోక్యం చేసుకోవడానికి తగిన కారణాలు కనిపించడం లేదని హైకోర్టు స్పష్టం చేసింది.

**వైఎస్ భారతి ఆస్తుల ఈడీ అటాచ్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ:** వైఎస్ భారతి ఆస్తులను ఈడీ అటాచ్ చేయడంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం రాయదుర్గంలోని భూమి, సండూర్ షేర్లను జప్తు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. సిలికాన్ బిల్డర్స్, భగవత్ సన్నిధి భూములు,భవనాలు,రేవా ఇన్‌ఫ్రా భూములు. భవనాల విడుదలకు ఆదేశాలు ఇచ్చింది. భూమి,షేర్లకు సమాన విలువ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను అటాచ్ చేయాలని పేర్కొంది.

ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసుకుని బెంగుళూరులోని భూములు విడుదల చేయాలని తెలంగాణ హైకోర్టు సూచించింది. అయితే అటాచ్ చేసిన రూ.14.29 కోట్లను తిరిగివ్వాలని వైఎస్ భారతి చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది.

## ఫిబ్రవరిలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం పూర్తి: మంత్రులు ప్రశాంత్‌రెడ్డి,కొప్పుల ఈశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఫిబ్రవరిలో పూర్తి చేస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు పనులు త్వరితగతిన జరుగుతున్నాయని చెప్పారు. ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగుల పొడవైన అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం నిర్మిస్తున్నది. ఆ పనులను మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌కు అంబేడ్కర్ అంటే ఎంతో గౌరవమని,ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆ మహనుభావుడి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జనరంజక పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. నగరం నడిబొడ్డున 11.5 ఎకరాల్లో నిర్మితమవుతున్న ఈ కట్టడాల గురించి సిఎం కెసిఆర్ మానిటరింగ్ చేస్తున్నారని తెలిపారు. విగ్రహం అడుగు భాగంలో పార్లమెంట్ తరహా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. అంబేడ్కర్ విగ్రహం కింది భాగంలో అంబేడ్కర్ ఫోటో గ్యాలరీతో పాటు ఆయన గొప్పతనం, జీవిత చరిత్రను ఏర్పాటు చేస్తామన్నారు. సినిమా థియేటర్ కూడా ఉంటుందన్నారు. అంబేడ్కర్ విగ్రహం పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సిఎం కెసిఆర్ ఎప్పటికప్పుడు తమకు సలహాలు సూచనలు ఇస్తున్నారని తెలిపారు.ఫిబ్రవరి మాసంలో పనులు పూర్తి చేస్తామన్నారు. ఏప్రిల్‌లో అంబేడ్కర్ జన్మదిన వేడుకలు సందర్భంగా విగ్రహాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.

## ఐక్యరాజ్యసమితిలో మహాత్మాగాంధీ విగ్రహం
### వచ్చేనెల 14వ తేదీ భద్రతామండలి సదస్సు రోజున ఏర్పాటు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఐక్యరాజ్యసమితిభద్రతా మండలికి వచ్చేనెలలో భారత్ అధ్యక్షస్థానంలోకి వస్తున్న సందర్భం పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితిప్రాంగణంలో మహాత్మాగాంధీ ప్రతిమను ఏర్పాటుచేసేందుకు సమితి యంత్రాంగం నిర్ణయించింది. కేంద్రకార్యాలయంలో మొట్ట మొదటిసారిగా మహాత్మా విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత రామ్‌సుతార్ ఈ విగ్రహాన్ని రూపొందించారు. ఆయనే గుజరాత్‌లోని సమైక్యతా విగ్రహాన్ని కూడా రూపొందించారు. వచ్చేనెల 14వ తేదీ విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ పర్యటన సందర్భంగా సమితి ఆవరణలోనే గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని అధికారికంగా వెల్లడి అయింది. వచ్చేనెలలోనే భద్రతా మండలికి భారత్ అధ్యక్షస్థానంలో కొనసాగుతుంది. సమితిలో భారత్ శాశ్వత రాయబారి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ సమితి కేంద్ర కార్యాలయంలోని ఉత్తరభాగంలోని పచ్చికబయళ్లలో ఈవిగ్రహం ఏర్పాటుచేస్తామని తెలిపారు. భారత్ ఈ విగ్రహాన్ని సమితికి బహుమతిగా ఇచ్చింది. సమితి కేంద్ర కార్యాలయంలో మొట్టమొదటిసారి మహాత్మావిగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ఆమె తెలిపారు. సమితికి గతంలోనే జర్మనినుంచి బెర్లిన్ గోడప్రతిమను బహుకరించారు. సోవియట్‌నుంచి మరో విగ్రహం బహూకరించారు. దక్షిణాఫ్రికా నుంచి నెల్సన్ మండేలా ప్రతిమ వచ్చింది. పాబ్లోపికాసోనుంచి మరో పెయింటింగ్‌ను బహూకరించారు.భారత్‌నుంచి ఐక్యరాజ్య సమితికి గతంలో 11వ శతాబ్దంనాటి నల్లరాయి విగ్రహం సూర్య ప్రతిమను 1982లో బహూకరించింది. ప్రస్తుతం ఈ ప్రతిమనుసమితి సమావేశపు హాలుభవనంలో ఉంచారు. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఐక్యరాజ్యసమితికి బహూకరించారు. నాటి సెక్రటరీజనరల్ జేవియర్ పెరెజ్ డి కూప్యేలర్ ఈ విగ్రహాన్ని సమితి తరపున అందుకున్నారు.వచ్చేనెల 14వతేదీ మొత్తం 15మంది భద్రతామండలిసభ్యులసమక్షంలో గాంధీవిగ్రహాన్నిప్రతిష్టి స్తారు. సెక్రటరీజనరల్ ఆంటోనియో గ్యుటరస్ సమితి సర్వప్రతినిధులసభ 77వస మావేశానికి అధ్యక్షత వహిస్తారు.

## యాంటీ బయోటిక్స్ అతిగా వాడితే అనర్థమే: ఐసిఎంఆర్ హెచ్చరిక




**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఈ రోజుల్లో యాంటీ బయోటిక్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా యాంటీ బయోటిక్స్‌ను ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. ఇబ్బడిముబ్బడిగా యాంటీ బయోటిక్స్‌ను వినియోగించడం వల్ల అవి ప్రభావవంతంగా పనిచేయడం లేదని ఐసిఎంఆర్ గుర్తించింది. ఈ క్రమంలోనే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ యాంటీబయోటిక్స్ వినియోగానికి వ్యతిరేకంగా వైద్యులకు హెచ్చరిక జారీచేసింది. యధేచ్ఛగా యాంటీ బయోటిక్స్ వినియోగించడం వల్ల మానవ శరీరంలో ఉండే వ్యాధికారక క్రిములలో వాటిని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని ఐసిఎంఆర్ వెల్లడించింది. దీంతో సంబంధిత వ్యాధులకు చికిత్స చేయడం సవాల్‌గా మారుతోందని హెచ్చరించింది. రోగులకు యాంటీ బయోటిక్స్‌ను సూచించేటప్పుడు వైద్యులు కచ్చితంగా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ముందు ఇన్ఫెక్షన్‌ను గుర్తించడం కోసం క్లినికల్ డయాగ్నసిస్ చేపట్టాలని ఒకవేళ అవసరమైతేనే యాంటీ బయోటిక్స్ ఇవ్వాలని పేర్కొంది. క్లినికల్ డయాగ్నసిస్ ద్వారా సరైన యాంటీ బయోటిక్స్‌ను గుర్తించడానికి అవకాశం ఉంటుందని ఐసిఎంఆర్ తెలిపింది. దేశంలో యాంటీ బయోటిక్స్ వాడకంపై 2021 జనవరి 1 నుంచి డిసెంబరు 31 వరకు నిర్వహించిన సర్వే ఫలితాలను వెల్లడిస్తూ ఐసిఎంఆర్ తాజా హెచ్చరికచేసింది. 100.4 డిగ్రీల జ్వరం నుంచి 102.2 డిగ్రీల వరకు జ్వరం ఉంటే యాంటీ బయోటిక్స్ వినియోగం ఏమాత్రం మంచిది కాదని ఐసిఎంఆర్ హెచ్చరించింది. అలాగే వైరల్ బ్రాంకైటిస్‌కు కూడా వినియోగించే యాంటీబయోటిక్స్ విషయంలో జాగ్రత్త వహించాలని వైద్యులకు సూచించింది. అలసటగా ఉండడం, దగ్గు రావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండడం, కొద్దిపాటి చలి జ్వరం వైరల్ బ్రాంకైటిస్ లక్షణాలని, ఇటువంటి కేసుల్లో సాధ్యమైనంత వరకు యాంటీ బయోటిక్స్ ఇవ్వకుండా ఉండాలని ఐసిఎంఆర్ పేర్కొంది. ఒకవేళ ఇవ్వదలచుకుంటే పేషెంట్ యొక్క హిస్టరీని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని ఐసిఎంఆర్ సూచించింది. మన దేశంలో చాలా మంది రోగులకు అత్యంత శక్తివంతమైన కార్బాపినమ్ యాంటీ బయోటిక్‌ను ఇచ్చినా ప్రయోజనం ఉండడం లేదని, దీనికి బ్యాక్టీరియా త్వరగా లొంగడం లేదని, ఇందుకు కారణం విపరీతంగా చిన్న చిన్న రోగాలకు కూడా యాంటీబయోటిక్స్ ఇవ్వడమేనని ఐసిఎంఆర్ పేర్కొంది. మొత్తానికి ఐసిఎంఆర్ తాజా సర్వేతో విపరీతంగా యాంటీ బయోటిక్స్‌ను చిన్న చిన్న అనారోగ్యాలకు ఉపయోగిస్తే, అవి సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో పని చేయబోవని అర్థమవుతోంది. ఈ క్రమంలోనే యాంటీ బయోటిక్స్ పట్ల అటు డాక్టర్లు ఇటు ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం, అధిక వినియోగాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని ఐసిఎంఆర్ తెలిపింది.


హెడ్ క్వార్టర్స్
ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్
(కార్మిక & ఉపాధి మంత్రిత్వశాఖ, భారతప్రభుత్వం)
పంచదీప్ భవన్, C.I.G. మార్గ్, న్యూఢిల్లీ-110002
ఇమెయిల్ : jd-rectt@esic.nic.in, వెబ్‌సైట్ : www.esic.nic.in.

ESIC కార్పొరేషన్‌లో తెలంగాణ మరియు తమిళనాడు కొరకు స్పెషలిస్ట్ గ్రేడ్-II (సీనియర్ స్కేల్) నియామకం

ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, చట్టబద్ధమైన సంస్థగా పార్లమెంట్ చట్టం (ESI చట్టం, 1948) క్రింద ఏర్పాటు చేయబడి, భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి శాఖ యొక్క పాలనా సంబంధిత అధికారం క్రింద పనిచేస్తోంది. ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ప్రత్యక్ష నియామక పద్ధతిన స్పెషల్ గ్రేడ్-II (సీనియర్ స్కేల్) నియామకం ప్రతిపాదిస్తోంది. ఖాళీ స్థానాలు ఈ క్రింది విధంగా.

| క్ర సం. | ప్రత్యేకత | తెలంగాణ | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | SC | ST | OBC | UR | EWS | మొత్తం |
| 1 | కార్డియోలజీ | 01 | -- | 01 | 01 | 01 | 04 |
| 2 | ఎండోక్రినోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 3 | గ్యాస్ట్రోఎన్‌టిరోలజీ | -- | -- | 01 | -- | -- | 01 |
| 4 | నెఫ్రోలజీ | 01 | -- | -- | 01 | -- | 02 |
| 5 | న్యూరోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 6 | న్యూరో సర్జరీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 7 | పేడియాట్రిక్ సర్జరీ | 01 | -- | 01 | -- | 01 | 03 |
| 8 | ప్లాస్టిక్ సర్జరీ/బరన్స్ | -- | 01 | 01 | 01 | -- | 03 |
| 9 | యూరోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 10 | సర్జికల్ ఆంకోలజీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 11 | కార్డియోతోరాసిక్ మరియు వాస్క్యులర్ సర్జరీ (CTVS) | -- | -- | 01 | 01 | -- | 02 |
| | మొత్తం | 03 | 01 | 05 | 09 | 02 | 20* |

* ఇరవై ఖాళీలలో, ఒక ఖాళీ స్థానం బెంచ్ మార్క్ దివ్యాంగ వ్యక్తులకు (PWD) రిజర్వ్‌చేయబడినది.

| క్ర సం. | ప్రత్యేకత | తమిళనాడు | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | SC | ST | OBC | UR | EWS | మొత్తం |
| 1 | కార్డియోలజీ | 01 | -- | -- | 01 | -- | 02 |
| 2 | ఎండోక్రినోలజీ | -- | -- | 01 | -- | -- | 01 |
| 3 | నెఫ్రోలజీ | 01 | -- | -- | -- | -- | 01 |
| 4 | న్యూరోలజీ | -- | -- | -- | 01 | 01 | 02 |
| 5 | పేడియాట్రిక్ సర్జరీ | -- | -- | -- | 01 | -- | 01 |
| 6 | ప్లాస్టిక్ సర్జరీ/బరన్స్ | -- | -- | -- | 01 | -- | 01 |
| 7 | యూరోలజీ | -- | -- | 01 | 01 | -- | 02 |
| 8 | సర్జికల్ ఆంకోలజీ | -- | -- | 01 | -- | -- | 01 |
| 9 | న్యూరోసర్జరీ | -- | 01 | -- | -- | -- | 01 |
| 10 | కార్డియోతోరాసిక్ సర్జరీ | -- | -- | -- | 01 | -- | 01 |
| | మొత్తం | 02 | 01 | 03 | 06 | 01 | 13** |

** పదమూడు ఖాళీలలో, ఒక ఖాళీ స్థానం బెంచ్ మార్క్ దివ్యాంగ వ్యక్తుల (PWD) కొరకు రిజర్వ్ చేయబడినది.

స్కేల్ ఆఫ్ పే :-
స్పెషలిస్ట్ గ్రేడ్-II (సీనియర్ స్కేల్) : పేమెట్రిక్స్ యొక్క లెవెల్-12 రూ.78,800/- యొక్క మొదటి జీతంతో -7వ CPC ప్రకారం.
జీతానికి అదనంగా ఎప్పటికప్పుడు అమలులో వుండే నిబంధనల ప్రకారం, DA, NPA, HRA మరియు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌లు కూడా అనుమతించబడతాయి.
వయో పరిమితి: 27.12.2022 నాటికి 45 సంవత్సరాలు దాటకూడదు. స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు మరియు ప్రభుత్వోద్యోగులకు 5 సంవత్సరాల వరకు మినహాయింపు. భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం SC/ST/OBC/PWD/మాజీ సైనికోద్యోగులు అయిన అభ్యర్థులకు అప్పర్ వయోపరిమితి కూడా మినహాయింపు.
తదుపరి వివరాలకు అభ్యర్థులు www.esic.nic.in అనగా ESIC యొక్క వెబ్‌సైట్ పై అందుబాటులో ఉన్న సవివరమైన ప్రకటనను రిఫర్ చేయవలసినదిగా సూచించడమైనది.
దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 27.12.2022. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, లడఖ్, లాహౌల్ మరియు స్పిటి జిల్లా మరియు హిమాచల్‌ప్రదేశ్ చాంబా జిల్లా యొక్క పాంగి సబ్ డివిజన్, అండమాన్ మరియు నికోబార్ దీవులు మరియు లక్షద్వీప్ అభ్యర్థులకు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 02.01.2023.

డిప్యూటీ డైరెక్టర్



## ఆలీ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన 'మెగాస్టార్' దంపతులు

ప్రముఖ నటుడు, ఎపి ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ పెద్దకుమార్తె ఫాతిమా వివాహ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ దంపతులు ప్రత్యేకంగా ఈ వేడుకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆలా కుటుంబంతో మెగాస్టార్ దంపతులు దిగిన గ్రూప్ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

## కోలీవుడ్‌లో మరో జంట వివాహం

కోలీవుడ్‌లో తాజాగా మరో జంట వివాహం చేసుకుంది.. నటి మంజిమా మోహన్, గౌతమ్ కార్తీక్ తమ ప్రేమబంధాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ క్యూట్ కపుల్ ఇరు కుటుంబాల సమక్షంలో పెళ్లితో ఒకటయ్యారు. మంజిమా తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో తన పెళ్లి ఫొటోలను షేర్‌చేస్తూ అధికారికంగా ప్రకటించారు. సోమవారం ఉదయం చెన్నైలోని ఓ ప్రైవేటు రిసార్ట్స్‌లో గౌతమ్‌తో తన వివాహం జరిగింది మంజిమా మోహన్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ జంట పెళ్లిఫొటోలు సోషల్‌మీడియాలో క్షణాల్లో వైరల్ అయ్యాయి. వీరి కొత్త ప్రయాణం ఆనందంగా సాగాలని సినీప్రముఖులు, అభిమానులు వీరిని ఆశీర్వదిస్తూ పోస్టులు పెడుతున్నారు.



## 'గుర్తుందా శీతాకాలం' గుర్తుండిపోతుంది

టాలెంటెడ్ వెర్సటైల్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా జంటగా నటించిన చిత్రం 'గుర్తుందా శీతాకాలం'.. కన్నడలో ప్రముఖ దర్శకుడు, నటుడు నాగశేఖర్‌ను తెలుగులోకి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి,నాగశేఖర్‌లు నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తు




న్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, శీతాకాలంతో నాకు ప్రత్యేకమైన పరిచయం లేకపోయినా, ఈ శీతాకాలం మాత్రం నాకు గుర్తుండిపోతుందన్నారు. ఈసినిమాలో హీరో సత్యదేవ్, తమన్నా, మోఘా ఆకాష్, కావ్యశెట్టిలు వాళ్ల పాత్రల్లో పరకాయ ప్రవేశం చేశారన్నారు. పాత్రలు మాత్రమే కన్పిస్తాయన్నారు. సత్యదేవ్ తమన్నా ఇంతకుముందు చాలా చిత్రాల్లో అద్భుతంగా నటించి ఉండొచ్చు.. భవిష్యత్తులో మరిన్ని చిత్రాల్లో అద్భుతంగా నటించవచ్చు.. కానీ వారి కెరీర్‌లో మరియు ప్రేక్షకుల గుండెల్లో మా గుర్తుందా శీతాకాలం మాత్రం గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు ఎం.సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నవీన్‌రెడ్డి, ప్రియదర్శి, దర్శకుడు నాగశేఖర్, హీరో సత్యదేవ్ తదితరులు మాట్లాడారు.

## ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు


### -'మట్టి కుస్తీ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజ

హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'.. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆర్‌టి టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రవితేజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. దర్శకులు సుధీర్ వర్మ, వంశీ, జ్వాలా గుత్తా తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా రవితేజ మాట్లాడారు.. మట్టి కుస్తీకి పనిచేసిన సాంకేతిక నిపుణులందరికీ థాంక్స్ అన్నారు. ఈసినిమాకు సంగీతం అందించిన జస్టిస్



ప్రభాకరన్, సౌండ్ అంటే తనకు ఇష్టమని తనతో సినిమా కూడ చేయాలని విష్ణుతో చెప్పానన్నారు. అందం, ప్రతిభ కలిపితే ఐశ్వర్యలక్ష్మి అన్నారు. ఈచిత్రంలో ఆమె పాత్రను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారన్నారు. విశాల్, ఐశ్వర్యలక్ష్మి కెమిస్ట్రీ స్టన్నింగ్‌గా ఉంటుందన్నారు. ఇది కేవలం స్పోర్ట్స్ ఫిల్మ్ మాత్రమే కాదని, ఎమోషన్, ఫ్యామిలీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉంటాయన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందని, అందరూ టీం వర్క్‌గా ఎంతో కృషిచేశారన్నారు. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. డిసెంబర్ 2న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. విషు విశాల్ మాట్లాడుతూ, రవితేజగారు నాపై పూర్తి నమ్మకం ఉంచారన్నారు. తెలుగుప్రేక్షకులు మంచి కంటెంట్‌ను ప్రేమిస్తారని, రవితేజగారి వంటి గొప్ప వ్యక్తి సపోర్ట్‌తో మీ ముందుకు వస్తున్నానని అన్నారు. మహిళా ప్రేక్షకులు సినిమాను చాలా ఇష్టపడతారన్నారు. కార్యక్రమంలో ఐశ్వర్యలక్ష్మి, దర్శకుడు చెల్లా అయ్యావు, జ్వాలా గుత్తా, సుధీర్‌వర్మ, వంశీ, అజయ్, కృష్ణచైతన్య, జస్టిస్ ప్రభాకరన్, రిచర్డ్ ఎం.నాథన్, రాకేందుమౌళి మాట్లాడారు.

## 'నేను స్టూడెంట్ సర్' ఫస్ట్‌సింగిల్ డేట్




యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సర్.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 2గా వస్తున్న ఈచిత్రాన్ని నాంది సతీష్‌వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా యూనిట్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసింది.. ఫస్ట్‌సింగిల్ మాయే మాయే డిసెంబర్1 న విడుదల చేస్తున్నారు.. ఈసంద ర్భంగా విడుదల చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో గణేష్, అవం తిక జోడీ ముచ్చటగా ఉంది.. అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతి క దస్సాని హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

## 'హను-మాన్' టీంకు కిషన్‌రెడ్డి అభినందన

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపం హీరో మూవీ 'హను-మాన్'.. యంగ్ హీరో తేజ సజ్జా టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్ సంచలనం సృష్టించింది.. దేశవ్యాప్తంగా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్ 36 మిలియన్ ప్లస్ వ్యూస్ క్రాస్ చేసి, పాన్‌ఇండియా ప్రశంసలు అందుకుంటూ యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లోఉంది.. తాజాగా ఈచిత్రం యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. టీజర్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్, రాజన దీపక్‌శెట్టి కీలకపాత్రల్లో కన్పించనున్నారురు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.






## ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'దోస్తాన్'

శ్రీసూర్య మూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, కార్తికేయ, ఇందు ప్రియ, ప్రియ పల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మగారి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా చిత్ర దర్శక,నిర్మాత సూర్యనారాయణ అక్కమ్మగారు మాట్లాడారు. సిద్ స్వరూప్ అందించిన కథ నచ్చటంతో ఈసినిమా చేశానని అన్నారు. తుని, లంబసింగి, తలకోన, వరంగల్, హైదరాబాద్, వైజాగ్,. కాకినాడ పోర్ట్ వంటి ప్రదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాలో ఫైట్స్ రియలిస్టిక్‌గా ఉంటాయన్నారు. అన్ని వర్గాల వారికి నచ్చేలా తెరకెక్కిన ఈసినిమాలో ఫ్యామిలీ ఎమోషన్‌తోపాటు లవ్, ఫ్రెండ్‌షిప్ ఇలా మూడు జోనర్స్ మీద తీసిన సినిమా అన్నారు.



చూసిన వారందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. టీం మొత్తం బాగా సహకరించటంతో సినిమా చాలాబాగా వచ్చిందన్నారు. ఇంతకుముందు హరీష్‌రావు విడుదలచేసిన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇండస్ట్రీలోపెద్దలందరూ తమకు ఫుల్ సపోర్ట్‌చేశారని తెలిపారు. త్వరలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని డిసెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు. మా దోస్తాన్ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## సూపర్‌స్టార్ ధనుష్ చిత్రం ప్రారంభం

కోలీవుడ్ సూపర్‌స్టార్ ధనుష్ దేశంలోని అత్యుత్తమ నటుల్లో ఒకరు..కెరీర్‌లో బెస్ట్ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్న ఈ నేషనల్ ఆవార్డు విన్నింగ్ యాక్టర్ తన తొలి సినిమాతోనే నేషనల్ అవార్డు గెలుచుకుని, కళాత్మక విలువలతో కమర్షియల్ విజయాలను అందుకుని, సౌత్ బ్రేకింగ్ చిత్రాలను తెరకెక్కించటంలో మాస్టర్ అయిన టాలవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ములతో జత కట్టారు.. ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీఎస్ట్ చిత్రం తెలుగు, తమిళ,



హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరణ జరుపుకుని విడుదల కానుంది.. నారాయణదాస్ కె.నారంగ్ ఆశీస్సులతో , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి.తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి 'ఏషియల్ గ్రూప్ యూనిట్) నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు. సోనాలి నారంగ్ సమర్పణలోన ఇంకా టైటిల్ ఖారారు కాని ఈచిత్రం సోమవారం పూజాకార్యక్రామలతో ప్రారంభమైంది.. వివిధ భాషలకు చెందిన ప్రముఖ నటీనటులు, అగ్రశేణి సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేయనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

## '18 పేజీస్' కోసం పాటపాడిన శింబు

తమిళ స్టార్ హీరో శింబు.. నటుడిగానే కాకుండా మంచి సింగర్‌గా పేరుతెచ్చుకున్నారు. ఆయనకు పాటలు పాడటం కొత్తేమీ కాదు.. ఇదిలా ఉండగా కార్తికేయ చిత్రంతో పాన్‌ఇండియా హీరోగా ఎదిగిన నిఖిల్ ప్రస్తుతం చేస్తున్న 18 పేజీస్ చిత్రం కూడ ఉంది.. ఈచిత్రానికి సుకుమార్ కథను అందించారు.. ఆయనశిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇటీవల టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన అనే పాట విడుదలైన సంగతి తెలిసిందే.. కాగా తమిళస్టార్ హీరో శింబుతో ఈ చిత్రంలో టైం ఇవ్వు పిల్ల.. అనే పాటను పాడించారు మేకర్స్.. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ పాటను డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే మంచి అంచనాలను నెలకొల్పిన ఈచిత్రాన్ని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 23న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.



## రైతుల తిరుగుబాటు నేపథ్యంలో 'నాగలి'

1995లో తపస్సు అనే సినిమాలో నటించిన ప్రముఖ దర్శకుడు భరత్ పారేపల్లి మళ్లీ 27 సంవత్సరాల తర్వాత ప్రముఖ పాత్రలో ఒక రైతుగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో దిడ్రీమ్స్ కంపెనీ బ్యానర్‌పై శ్రీమతి పావని





మొక్కరాల సమర్పణలో నాగలి అనే చిత్రాన్ని తెరకెక్కించారు.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈ సందర్భంగా దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడారు.. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో నూతన నటీనటులతో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. నూతన కథానాయకుడు సుదీప్ మొక్కరాల నిడదవోలు, కథానాయకి అనుస్మతి సర్కార్ ముంబాయి, హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నాఉలగు పాటలు ఎంఎల్ రాజా సంగీత సమర్పణలో జరిగాయి.. రైతుల ఆత్మహత్యలు, వాళ్ల కథలు,, వెతలు కలయబోసిన 1857 , 58 మధ్య జరిగిన సిపాయిల తిరుగుబాటును తలపించేలా ఇపుడు రైతుల తిరుగుబాటు ముఖ్య నేపథ్యంలో ఈసినిమా చేశామన్నారు. ఇందులో చాలెంజింగ్ పాత్రలో నటిస్తూ నిర్మించారు.. రాజమండ్రి పరిసన ప్రాంతాల్లో నెలరోజులు నిర్విరామంగా షూటింగ్ పూర్తిచేసుకుని ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. జనవరిలో ఆడియో విడుదల చేసి ఫిబ్రవరిలో సినిమా రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## నిజ జీవితంలోనూ గోపీలాగే ఉంటా ..

స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటున్న మూడో చిత్రం 'మసూద'. సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, శుభలేఖ సుధాకర్ సత్య ప్రకాష్ తదితరులు నటించిన ఈచిత్రంలో సాయి కిరణ్‌ను దర్శకుడిగా పరిచయం చేశారు నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా. నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన నేటికీ విజయవం తంగా దూసుకుపోతోంది.. ఈసందర్భంగా హీరో తిరువీర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. పరేషాన్ సినిమా చేస్తున్న సమయంలో మసూద గురించి తెలిసింది. సినిమాటోగ్రాఫర్ జగదీష్ చీకటి ద్వారా ఈసినిమా గురించి నాకు తెలిసింది.. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్‌న బ్యానర్‌లో సినిమా ఆఫర్ నీకు వస్తుంది..అని చెప్పాడు.. స్వధర్మ బ్యానర్ కాబట్టి కథ కూడ వినకుండా ఓకే చెబుదామని అనుకున్నా., మసూద డైరెక్టర్ నన్ను ఓ సారి కలిశారు. కలిసినంత మాత్రాన నిన్ను సినిమాలో తీసుకుంటానని అనుకోకు. నిర్మాతకు నచ్చితేనే తీసుకుంటాను అని అన్నారు. ఆడిషన్ కోసం ఓ సీన్ చేశాం.. అందులో ఇంగ్లీషు డైలాగ్ చెప్పాల్సి ఉంది.. ఐదారు టేక్స్ తీసుకున్నా.. ఇక సినిమా ఆపర్ రాదని అనుకున్నా. కానీ చివరకు దర్శక, నిర్మాతలకు నచ్చింది. మసూద ఆఫర్ వచ్చింది..



ఒకే రకమైన పాత్రలు చేయటం నాకు బాధగా అన్పించింది.. నాకు ఎక్కువగా విలన్, సైకో పాత్రలే వచ్చాయి.. నాకు చిన్నప్పటి నుంచి చీకటి అంటే భయం. నేను నా జీవితంలోనూ గోపీలాగే ఉంటాను. నాకు ఈ పాత్రను పోషించటం పెద్ద కష్టంగా అన్పించలేదు.. మిగతా సినిమాల్లో చేసిన క్యారెక్టర్లే కష్టంగా అన్పించాయి.. మసూదలో క్లైమాక్స్‌లో చేసిన స్టంట్స్ కాస్త కష్టంగా అన్పించాయి.. నేను చేసిన చిత్రాలన్నీ అవార్డు విన్నింగ్, విమర్శకుల ప్రశంసలు వచ్చేలాగే ఉంటాయి. మసూదలో గోపీపాత్ర వల్ల కామన్ ఆడియెన్స్ వరకు చేరాను.. నన్ను వారు గుర్తుపడుతున్నారు. సోషల్‌మీడియాలో మెసేజ్‌లు పెడుతున్నారు.నెగెటివ్ మాత్రమే కాదు. ఇలాంటి పాత్రలు కూడ పోషించగలడని అంతా నమ్ముతున్నారు. దిల్ రాజు గారికి నా పాత్ర చాలా నచ్చింది.. గోపీ పాత్రతో జనాలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. హీరో అనే ట్యాగ్ నాకు ఇష్టం ఉండదు.. ప్రస్తుతం పరేషాన్ సినిమా రిలీజ్‌కు రెడీగా ఉంది.. మోక్షపటం అనే చిత్రం కూడ లైన్‌లో ఉంది.. వైజయంతీ మూవీస్‌లో ఓ వెబ్‌సిరీస్ ఉంది. పారాహుషార్ అనే మరో సినిమా కూడ లైన్‌లోఉంది. అలా మూడు సినిమాలు, ఒక వెబ్‌సిరీస్ ఉన్నాయి. కొత్తగా ఏప్రాజెక్టును అంగీకరించలేదు. కథ నచ్చితేనే సినిమాలు చేద్దామని, కౌంట్ కోసం చేయకూడదని అనుకుంటాను.

## బోయపాటి శ్రీను అసోసియేట్ సుబ్బు కొత్త చిత్రం

నూతన దర్శకులు మంచి కాన్సెప్ట్‌తో వచ్చి వండర్స్ క్రియేట్ చేస్తున్నారు.. అదే కోవలోకి నూతన దర్శకుడు సుబ్బు ఒక సరికొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ బోయపాటి శ్రీను వద్ద పలు సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన సుబ్బు కొత్త హీరో శ్రీకాంత్ కవుటూరితో సినిమా చేయబో తున్నారు. త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఏఎన్‌రెడ్డి ఈసినిమాను నిర్మించ బోతున్నారు. శ్రీకాంత్ కవుటూరి లుక్, బాడీ లాంగ్వేజ్ ఈ కథకు కరెక్ట్‌గా సెట్ అవుతుందని దర్శకుడు సుబ్బు ఈమూవీకి ఆయన్ని సెలక్ట్‌చేసుకున్నారు. ప్రీపొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈసినిమా త్వరలో సెట్స్‌మీదకు వెల్లనుంది.. స్టైలిష్ లవ్, అండ్ యాక్షన్ మూవీగా తెరకెక్కబోతున్న ఈసినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో యూనిట్ ప్రకటించనుంది.. టైటిల్ ఫస్ట్‌ఉలక్ కూడ త్వరలోనే విడుదల చేయనున్నారు.





# శిరోజాలకు సహజ వర్ణాలు..



పార్లర్‌లో జుట్టుకు రకరకాల కలర్స్ వేసుకొన్నప్పుడు తాత్కాలిక మెరుపు కనిపిస్తుంది. క్రమేపీ శిరోజాలు పొడారి పేలవంగా మారతాయి. రసాయన రంగుల ప్రభావంతో జుట్టు నిర్జీవమై సహజత్వాన్ని కోల్పోతుంది. సహజ సిద్ధంగా వంటింటి పదార్థాలతో శిరోజాలకు వర్ణాలను అద్దొచ్చు.

**బర్గండీ ...** బీట్‌రూట్ తురుము నుంచి తీసే రసం లేదా ఈ దుంపను చిన్నచిన్నగా పలచని చక్రాల్లా కోసి ఎండలో వారం రోజులు ఆరనిచ్చి మిక్సీలో చేసిన మెత్తని పొడిని ఒకటిన్నర చెంచా తీసుకోవాలి. ఇందులో నాలుగు చెంచాల గోరింటాకు పొడి, చెంచా కుంకుడుకాయ పొడి. సరిపడేంత టీ డికాక్షన్, గుడ్డు తెల్లసొన వేసి బాగా కలిపి రెండు గంటలు నాననివ్వాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి షవర్ క్యాప్ ధరించాలి. గంటన్నర ఆరనిచ్చి షాంపును వినియోగించకుండా గోరువెచ్చని నీటితో కడిగేయాలి. మరుసటి రోజు షాంపూతో స్నానం చేస్తే చాలు. ఇలా నెలలో నాలుగైదుసార్లు చేస్తే శిరోజాలు ఎక్కువకాలం బర్గండీ వర్ణంలో మెరుస్తూ, మెత్తని మృదువైన పట్టుకుచ్చులా కనిపిస్తాయి. అలాగే రెండు బీట్‌రూట్ దుంపల తురుమును మిక్సీలో వేసి వడకట్టి రసం తీసి, 4 చెంచాల తేనె, 5 చెంచాల గోరింటాకు పొడి కలిపి రెండు గంటలు నాననివ్వాలి. దీన్ని శిరోజాలకు పట్టించి రెండు గంటలు ఆరనిచ్చి, షాంపూతో తలస్నానం చేసి కండిషనర్ అప్లై చేయాలి. వారానికి కనీసం రెండుసార్లు ఈ ప్యాక్ వేస్తే శిరోజాలకు సహజమైన బర్గండీ వర్ణాన్నివ్వడమే కాదు మృదువుగా మారుస్తుంది. జుట్టు ఒత్తుగా అవుతుంది. ఇందులోని పొటాషియం శిరోజాలను రాలకుండా సంరక్షిస్తుంది.

**కాఫీపొడితో..** జుట్టు మెరూన్ వర్ణంతో ప్రత్యేకంగా మెరుస్తూ ఒత్తుగా కనిపించాలనుకునేవారు. డై అలవాటు ఉన్నవారు కాఫీ పొడి ప్యాక్‌తో మంచి ఫలితాన్ని పొందొచ్చు. నాలుగు చెంచాల డికాక్షన్ కాఫీపొడికి కప్పు నీటిని కలిపి అయిదు నిమిషాలు మరిగించి చల్లార్చి వడకట్టాలి. ఇందులో రెండు చెంచాల బ్లాక్ కోకోవా, చెంచా కాఫీపొడి, నాలుగు చెంచాల గోరింటాకు పొడి, అరచెక్క నిమ్మరసం, రెండు చెంచాల ఆలివ్‌నూనె వేసి బాగా కలిపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్లవరకు రాసి కనీసం 3 గంటలు ఆరనిచ్చి షాంపూతో స్నానం చేయాలి. ఇలా వారానికొకసారి చేస్తే డైతో పని ఉండదు. ❑

# చనుబాలతో చిన్నారులకు ప్రాణదాత..




బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే దాకా తల్లిపాలే అన్నపానీయాలు. అయితే కొంతమంది పసి పిల్లలకు ఇవి అందక బాలారిష్టాల బారిన పడుతుంటారు. ఇందుకు కారణం.. వారి తల్లుల్లో పాల ఉత్పత్తి సరిపడినంతగా లేకపోవడమే! కానీ కొంతమంది తల్లుల్లో అవసరానికి మించి పాలు ఉత్పత్తవతుంటాయి. 'హైపర్ ల్యాక్టేషన్'గా పిలిచే ఈ అధిక పాల ఉత్పత్తే తనకు రెండు రికార్డులు సంపాదించి పెట్టిందంటోంది కోయంబత్తూరుకు చెందిన సింధు మోనిక. ఏడాదిన్నర పాపకు తల్లైన ఆమె. తన చిన్నారికి పాలిస్తూనే.. అదనంగా ఉత్పత్తయ్యే పాలను తీసి దగ్గర్లోని స్వచ్ఛంద సంస్థ సహాయంతో వందలాది మంది చిన్నారులకు అందించింది. అలా ఏడు నెలల్లో 42 లీటర్ల పాలను దానం చేసి.. అత్యధికంగా చనుబాలు దానం చేసిన మహిళగా.. 'ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డు', ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు'ల్ని సొంతం చేసుకుంది. వీటికి సంబంధించిన ఫొటోల్ని ఆ ఎన్జీవో ఇటీవలే సోషల్ మీడియాలో పంచుకోగా.. ప్రస్తుతం అవి వైరలవుతున్నాయి. రక్తదానం, అవయవదానం ఎలాగైతే ఓ ప్రాణాన్ని నిలబెడుతుందో.. తల్లిపాలు కూడా పసిబిడ్డను ప్రాణసంకటం నుంచి బయటపడేస్తాయంటోన్న మోనిక స్ఫూర్తిదాయక కథనమిది !

తమిళనాడులోని కోయంబత్తురులో ఉండే సింధు మోనిక.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్. పెళ్లయ్యాక గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తోన్న ఆమెకు ప్రస్తుతం 18 నెలల వెంబా అనే పాప ఉంది. మోనిక భర్త మహేశ్వరన్.. స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇంట్లో తన చిన్నారి పాలన చూసుకునే ఆమెకు సమాజ సేవ చేయడమన్నా మక్కువే! అయితే చనుబాల ద్వారా తనకు ఈ అవకాశం దొరికిందంటోంది మోనిక.

**అది తెలియక మొక్కలకు పోసేదాన్ని ...** 'పాప పుట్టినప్పట్నుంచీ నాలో చనుబాల ఉత్పత్తి ఎక్కువగానే ఉంది. మొదట్లో పాప తాగగా మిగిలిన పాలను తీసి మొక్కలకు పోసేదాన్ని. కానీ తర్వాత ఈ పాలను దానం చేయచ్చన్న విషయం తెలిసింది. ఇక అప్పట్నుంచి చనుబాలను వృథా చేయకూడదని నిర్ణయించుకున్నా. నా బిడ్డ వంద రోజులకు చేరుకున్నప్పట్నుంచి చనుబాలు దాని చేయడం మొదలు పెట్టా. పాప కడుపు నిండా పాలు తాగాక.. అదనంగా ఉత్పత్తయ్యే పాలను బ్రెస్ట్ పంప్ సహాయంతో సేకరించేదాన్ని. వీటిని దగ్గర్లోని 'అమృతం' అనే తల్లిపాల బ్యాంకును/స్వచ్ఛంద సంస్థకు అందించేదాన్ని. వాళ్లు ఈ పాలతో ఇక్కడి ప్రభుత్వాసుపత్రిలోని ఎన్ఐసియులో చికిత్స పొందుతోన్న చిన్నారుల కడుపు నింపేవారు



అలాగతేడాది జులై నుంచి ఈ ఏడాది ఏప్రిల్ దాకా.. సుమారు 42 లీటర్లకు పైగా చనుబాల అందించాను. ఈ పాలతో దాదాపు 1400 మందికి పైగా పిల్లల కడుపు నింపగలిగాను..' అంటూ గర్వంగా చెబుతోంది మోనిక.

**రెండు రికార్డులు !....** బిడ్డ ఆకలి తల్లికే తెలుస్తుందన్నట్లుగా.. లీటర్ల కొద్దీ చనుబాలు దానం చేస్తూ ఎంతోమంది అమ్మలకు ఆదర్శంగా నిలుస్తోంది మోనిక. ఈ క్రమంలోనే ఏడు నెలల్లో 42 లీటర్ల పాలు దానం చేసి. ఎక్కువ మొత్తంలో తల్లిపాలు దానం చేసిన మహిళగా.. 'ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డు', 'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు'ల్లో చోటు సంపాదించిందామె. నిజానికి ఈ ఏడాది జులైలోనే ఈ ఘనతను సొంతం చేసుకున్నప్పటికీ.. దీనికి సంబంధించిన ఫొటోల్ని 'అమృతం' స్వచ్ఛంద సంస్థ ఇటీవలే సోషల్ మీడియాలో పంచుకోవడంతో మోనిక సేవాదృక్పథం గురించి దేశవ్యాప్తంగా తెలిసింది. అయితే అంతటితో ఆగకుండా.. నేటికీ చనుబాలు దానం చేస్తూనే ఉంది మోనిక. ఈ క్రమంలోనే ఇటీవలే 50 లీటర్ల మార్కు కూడా దాటేసింది. ❑

# పిల్లలకు నచ్చేలా ..




ఒకప్పుడు హోటల్‌కి వెళ్తేనే బయటి తిండి. అదీ పెద్దలతో కలిసి వెళ్తేనే కుదిరేది. కానీ ఇప్పుడో స్కూలు పిల్లలు కూడా ఫుడ్ ఆర్డర్ పెట్టేస్తున్నారు. ఇలా అరుదుగా అయితే పరవాలేదు కానీ తరచుగా తింటే మాత్రం డబ్బుకు రెక్కలొచ్చేస్తాయి. అంతకంటే ముఖ్యంగా ఆరోగ్యం అడుగంటిపోతుంది. ఇంతా చేస్తే అవేమైనా అద్భుతమైన రుచులా అంటే కాదు. మనకు అంతకంటే నోరూరించే వంటకాలెన్నో ఉన్నాయి. పైగా అవి శరీరానికి హాని చేయవు. అయినా వాటికోసం వెంపర్లాట ఎందుకు? ఇకపై పిల్లల నాడి గ్రహించి ఇలా చేసి చూడండి.

- నీళ్ల కలపని చిక్కటి దోశల పిండిలో ఉల్లి, మిర్చి ముక్కలు, కాస్త అల్లం ముద్ద వేసి సన్నసెగలో ఊతప్పమ్ వేసి ముక్కలుగా కోయండి. టొమేటో, ఉల్లి, స్ప్రింగ్ ఆనియన్, క్యాప్సికం, కొత్తిమీర లాంటివి సన్నగా తరిగి పైన పేర్చండి. టొమేటోసాస్, చిల్లీసాస్‌లు కొద్దిగా వేసి ఇచ్చారంటే క్షణాల్లో తినేయడమే కాదు పిజ్జా దీనిముందు బలాదూర్ అనేస్తారు చిచ్చరపిడుగులు.
- జపాన్ వాళ్ల రైస్‌బాల్స్ అంటే పిల్లలకు నోట్లో నీళ్లూరుతాయి. వీటిల్లో ఒకరకంలో అన్నాన్ని ఉండలుగా చేసి నువ్వులూ గట్రా అద్ది అలాగే తినేస్తే ఇంకో రకంలో వేయించి క్రిస్పీగా చేస్తారు. మొదటిది నువ్వులన్నం, జీరా రైస్ తరహాదే, రెండోది కచోరీని తలపిస్తుంది. ఇలాంటివీ, ఇంతకంటే రుచికరమైనవీ అనేకమున్నా మనం గార్నిష్ జోలికి వెళ్లం. కానీ చిన్నారులు దానికే ముచ్చట పడుతున్నారని అర్థమైంది కనుక ఆకర్షణీయమైన రంగులతో అలంకరిస్తే పోలా!
- మనలో చాలామంది కేక్ ఇంట్లోనే తయారు చేస్తుంటాం కదూ! కానీ సిసింద్రీలకి బేకరీల్లో కొన్న కేకులే నచ్చుతాయి. అందుకు ముఖ్య కారణం అలంకరణే. అందుకే రుచిగా ఉన్నా సరే ప్లెయిన్‌గా వదిలేయకుండా చెర్రీస్, డ్రైఫ్రూట్స్ లాంటివి అందంగా అమరిస్తే ఆహా అంటూ తింటారు.
- చిరుతిళ్లు చేసేంత సమయం లేనప్పుడు పండ్లు తీసుకోండి. ఒకే రకం కాకుండా ద్రాక్ష, యాపిల్, కివీ, చెర్రీస్, అరటిపండు, నల్ల ద్రాక్ష, బొప్పాయి. ఇలా ప్లేటులో సర్ది ఇస్తే రంగురంగుల్లో అలరిస్తూ నచ్చేస్తాయి. వీలైతే వాటిని కూడా పొడవైన ముక్కలు, చతురస్రం, త్రిభుజం.. అలా వివిధ ఆకృతుల్లో కోసిపెడితే వహ్వా అనేస్తారు. ❑

**చెలి చిట్కా**



ఇల్లు తుడిచే నీటిలో కొంచెం వెనిగర్ వేస్తే జిడ్డు నేల తెలిగ్గా శుభ్రమవుతుంది.



# మెరిసే ముఖ సౌందర్యం

**ఆభరణాలు, అలంకరణ.. ఎంతున్నా.. మోము బంగారంలా మెరిస్తేనే.. అందం సహజమనిపిస్తుంది. ఇంట్లో సహజ పదార్థాలతోనే గోల్డ్ ఫేషియర్ చేసుకుని మెరిసిపోవచ్చు అంటున్నారు నిపుణులు.**

ముఖాన్ని ముందుగా శుభ్రం చేసుకోవాలి. లేదంటే చర్మ రంధ్రాల్లోని మురికితో నూనెలు , బాక్టీరియా వంటివి కలిసి మొటిమలు, మచ్చలకు కారణమవుతాయి. మృదువైన క్లెన్సర్‌తో శుభ్రం చేసి, 5-10 నిమిషాలు ముఖానికి ఆవిరిపట్టాలి. దాంతో చర్య రంధ్రాలు తెలరుచుకొని వ్యర్థాలు, అదనపు నూనె వంటి మలినాలన్నీ బయటకొచ్చి, రక్తప్రసరణ బాగా జరుగుతుంది. చర్మానికి మృదుత్వాన్నిచ్చే కొల్లాజెన్‌కు ఈ ఆవిరి తోడ్పడుతుంది. మృదువైన స్పాంజ్.ఇ లేదా దూది ఉండతో ముఖాన్ని తుడిచి శుభ్రం చేయాలి. చెంచా చొప్పున గులాబీనీరు, పాలను కలిపిన మిశ్రమంలో దూది ఉండను ముంచి ముఖానికి, మెడకు రాసి ఆరనిచ్చి కడిగితే చాలా. ఇది గోల్డ్ క్లెన్సర్‌గా మారి ముఖచార్మాన్ని పూర్తి శుభ్రం చేస్తుంది.

**గోల్డ్ స్క్రబ్..** చర్మకణాలు ఉత్తేజితమవడానికి, మృతకణాలను తొలగించడానికి గోల్డ్ స్క్రబ్బింగ్ చేయాలి. చెంచా చొప్పున చక్కెర, తేనె, నాలుగైదు చుక్కల నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని ముఖమంతా రాసి 10 నిమిషాలు మృదువుగా రుద్ది కడగాలి. దీనివల్ల రక్తప్రసరణ బాగా జరిగి చర్మం మెరుస్తుంది. మెత్తని వస్త్రంతో తుడిచి, ముఖాన్నంతా మునివేళ్లతో పది నిమిషాలు మర్దనా చేస్తే, రక్తప్రసరణ వేగంగా జరిగి చర్మంపై ఒత్తిడి తగ్గుతుంది. రెండు చెంచాల కొబ్బరినూనెలో చెంచా షియా బటర్ వేసి బాగా కలిపి ముఖమంతా వలయాకారంలో మర్దనా చేస్తున్నట్లు మృదువుగా పావుగంట సేపు రాయాలి. ఇది గోల్డ్‌క్రీం మసాజ్‌లా మారి చర్మాన్ని మెరిపిస్తుంది.



**ఫేషియల్...** రెండు చెంచాల కలబంద గుజ్జును ముఖానికంతా రాసి అయిదునిమిషాలు మర్దనా చేయాలి. ఇది మాయిశ్చరైజర్‌లా మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలు, గీతలు, సూర్యరశ్మివల్ల వచ్చే మచ్చలు, పిగ్మంటేషన్ వంటివన్నీ తగ్గిస్తుంది. చివరిగా గోల్డ్ ఫేషియల్‌గా చెంచా శనగపిండి, పావు చెంచా పసుపు, చెంచా చొప్పున పెరుగు, గంధంపొడి ఒక గిన్నెలో వేసికలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు రాసి అరగంట అరనిచ్చి చన్నీళ్లతో కడిగితే చాలు. ముఖం బంగారుకాంతు లీనతుంది. ❑

# మరోసారి అలా జరగకుండా చూసుకోండి..

**ఆఫీసులో చాలా పని అని చెప్పి స్నేహి తులతో గడిపేయడం, ఐదునిమిషాల్లో వచ్చేస్తున్నా అంటూ గంటల కొద్దీ ఎదురు చూసేలా చేయడం.. శ్రీవారు మనతో చెప్పే అబద్ధాలు ఒకటా, రెండా! ఆ క్షణం కోపమొచ్చినా త్వరగానే క్షమించేస్తాం. అదే మన మనసుకు గాయం చేసేదైతే?**

- మన కళ్లే మనల్ని మోసం చేస్తాయి. పాత మాటే! కానీ ఇందులో నిజం లేకపోలేదు. ఒకరు చెప్పిన దాంట్లోనూ నిజం ఉండకపోవచ్చు. మీలో మీరు కుంగిపోకుండా నేరుగా తనతోనే మాట్లాడండి. భావోద్వేగాలకు లోనుకాకుండా ప్రశాంతంగా చర్చించండి. దాన్నిబట్టి నిర్ణయం తీసుకోండి.
- ఆయన ప్రవర్తన మీకు బాధ కలిగించిందే. అయితే, కొన్నిసార్లు తెలియకుండానూ తప్పు జరగొచ్చు. క్షమాపణ చెప్పారనుకోండి. దానిలో నిజాయితీ కనిపిస్తే క్షమించేయండి. మరోసారి అలా జరగకుండా చూసుకుంటానన్న హామీ తీసుకోండి. దాన్ని అంతటితో వదిలేయాలి. ప్రతి చిన్న విభేదానికీ అదే ప్రస్తావన తేవొద్దు. అది మీ అనుబంధానికి అంత మంచిది కాదు.
- ప్రేమతోపాటు సురక్షితమైన భావన ఉంటేనే అసలైన బంధం. తప్పించుకు తిరగడం, మిమ్మల్ని అశ్రద్ధ చేయడం లాంటివి కనిపిస్తే.. మీపై శ్రద్ధ లేదనే అర్థం. ఇలాంటివి తరచూ జరుగుతోంటే ఆ బంధం నుంచి బయటకు రావడమే మేలు.
- ఎంత ప్రయత్నించినా కొన్ని అబద్ధాలు మనల్ని దాటి పోలేవు. చాలాసార్లు చూసీ చూడకుండా ఉంటాం. అదే చేయొద్దు. మీరు కనిపెట్టలేదనుకొని కొనసాగించే ప్రమాదం ఉంది. పైగా ఆ కోపం.. ఒత్తిడి, మానసిక అలసటకీ దారితీయొచ్చు. గుర్తించినట్లుగా చెబుతూనే, క్షమించేయండి. ఇక అప్పట్నుంచి అబద్ధం చెప్పిన ప్రతిసారీ మీరెక్కడ కనిపిఎట్టేశారోనన్న ఒత్తిడి వాళ్లపై ఉంటుంది. ఇవన్నీ చిన్నవే! మార్చుకోవడమూ సులువే. మోసం విషయంలో మాత్రం 'మరో అవకాశం' సూత్రం పనికి రాదు. క్షమించేయండి ఫర్లేదు. కలిసి నడిచే ఆలోచన మాత్రం వద్దు. ❑



# సుబ్రహ్మణ్య షష్ఠి



**పరమేశ్వరుడి తనయుడైన** కుమార స్వామినే స్కందుడని, కార్తికేయుడని, సుబ్రహ్మణ్యేశ్వరుడని, తెలుగు నాట సుబ్బరాయుడని వ్యవహరిస్తారు. మార్గశిర శుక్ల షష్టినాడు కుమారస్వామి తారకాసురుని సంహరించి తారకాధిపతిలా ప్రకాశించాడని, ఈ తిథి అతడికి ప్రియమైనదని భవిష్యోత్తరం చెబుతోంది. కుమారస్వామి జన్మించిన షష్ఠి గనుక దీన్ని సుబ్రహ్మణ్య షష్ఠిగా వ్యవహరిస్తారని వ్రత చూడామణి పేర్కొంటోంది. కార్తికేయుడు దేవసేనాధిపత్యం పొందిన తిథిగానూ కొన్ని పురాణాలు చెబుతున్నాయి. కుమారస్వామి జననం గురించి పురాణాలు భిన్న గాథలు పేర్కొంటున్నాయి. శివపార్వతులు మన్మథ క్రీడలో ఉండగా తనను మించిన ప్రభావ వంతుడు ఉదయిస్తాడని ఇంద్రుడు భయపడి వారికి అంతరాయ కలిగించడానిక అగ్నిని నియమిస్తాడు. అగ్నిని చూసిన శివుడు పార్వతికి దూరం కాగా భూమిపై పడనున్న శివతేజాన్ని అగ్ని గ్రహించి దాన్ని భరించలేక గంగలో వదిలాడు. గంగ దాన్ని తన తీరంలోని రెల్లుపొదల్లో జారవిడిచింది. ఆ శరవనంలో జన్మించడం వల్ల శరవణుడయ్యాడు. కృత్తికలుగా పిలిచే అరుగురు ముని కన్యలు ఆ శిశువును తీసుకొనిపోయి బదరికావనం చేర్చారు కృత్తికలు పెంచినవారు కనుక కార్తికేయుడయ్యాడు. బ్రహ్మ మానవ పుత్రుల్లో సనత్కుమారుడు ఒకడు. ఆయన సంపూర్ణ వైరాగ్యమూర్తి. తన తపస్సు తప్ప ప్రపంచం, సుఖదుఃఖాలను గురించిన చింత లేనివాడు. అటువంటివాడికి ఒకనాడు ఒక కల వచ్చింది. కలలో తాను దేవసేనాధిపత్యం వహించి రాక్షసులతో యుద్ధం చేస్తున్న దృశ్యం కనిపించింది. వెంటనే బ్రహ్మ వద్దకు వెళ్ళి ఇహలోకమే వద్దనుకునే నాకు ఈ కల ఏమిటని అడిగాడు. బ్రహ్మ దివ్యదృష్టితో పరిశీలించి 'అది అలా జరగబోతోంది కాబట్టి కలగా వచ్చింది. కానీ, ఇది రాబోయే జన్మలోనిది' అని చెప్పాడు. ఇది శివ పార్వతులకు తెలిసింది. సనత్కుమారుడంతటి వాడికి మరో జన్మ ఉంటే అతడు తమకే సంతానమైతే బాగుంటుందని వారికి అభిప్రాయం కలిగింది. సనత్కుమారుడు తపస్సు చేసుకుంటున్న ప్రదేశానికి శివుడు వెళ్లాడు. తపోనిమగ్నుడైన సనత్కుమారడు శివుణ్ని పట్టించుకోలేదు. కోపించిన శివుడు 'లయకర్తనైన నేనే స్వయంగా వచ్చినా పలకరించవా' అని గద్దించాడు. 'శపించగలను జాగ్రత్త' అని హెచ్చరించాడు. కళ్లు తెరచిన సనత్కుమారుడు 'శాప ఫలితం నా దేహానికే గాని ఆత్మకు కాదు గదా' అన్నాడు శపిస్తానన్నా భయపడని వైరాగ్యమూర్తిని చూసి ఆశ్చర్యపోయిన శివుడు సనత్కుమారుడితో ఆదరంగా 'నీకు వరం ఇస్తాను.. కోరుకో' అన్నాడు. దానికి అతడు 'ప్రపంచం మీద ఏ ఆశా లేని నాకు వరం దేనికి? కావలిస్తే నీకే వరమిస్తాను కోరుకో' అన్నాడు. వచ్చి అవకాశం జారవిడువరాదని భావించిన శివుడు 'స్వామీ! నీవంటి వైరాగ్య సంపన్నుడు నాకు పుత్రుడిగా జన్మించా'లని కోరుకొన్నాడు. ఆయన అంగీకరించాడు. ఇది విన్న పార్వతి పురుషుడివైన నువ్వు 'నాకు పుత్రుడిగా' అన్నావు కదా. పురుషుడికి గర్భధారణ ఎలా? మళ్లీ వెళ్లి 'మాకు పుత్రుడు'గా అడగమంది కానీ తపోనిష్ఠలో ఉన్న సనత్కుమారుడి నుంచి వెలువడి వేగంగా వెళ్లి శరవనంలో పడింది. ఆ నిప్పు ముద్ద ఒక కుమారుడి రూపం ధరించగా కృత్తికా స్త్రీలు ఆరుగురు తమ స్తన్యంతో పోషించారు. అందుకే 'షణ్ముఖు'డయ్యాడు.

**ఆధ్యాత్మికం**

# పదార్థాలు పొంగిపోకుండా..

అన్నం, పాలు తరచూ గిన్నెలోంచి స్టౌ మీదకు పొంగిపోతుంటాయి. అలా జరగకుండా ఉండడానికి ఈ స్పిల్ స్టాపర్ ఉపయోగపడుతుంది. గుండ్రటి ఆకారంలో ఉండి, పువ్వులా విచ్చుకునే ఈ సిలికాన్ స్పిల్ స్టాపర్ గిన్నెలోంచి అన్నం, పాలు వంటివి పొంగకుండా కాపాడుతుంది. అంతేకాదు ఆ ఆవిరికి కూరగాయ ముక్కలను కూడా ఉడికిస్తుంది. అలాగే గిన్నెలోని పదార్థాం పొంగకుండా మూతను కొద్దిగా తెరిచి ఉంచడానికి యాంటీ ఓవర్ ఫ్లో గ్యాడ్జెట్ ఉపయోగపడుతుంది. వివిధ ఆకృతులలో లభించే ఈ గ్యాడ్జెట్ సిలికాన్‌తో తయారవుతుంది. ఆన్‌లైన్‌లో ఇవి అందుబాటులో ఉన్నాయి. ❑





## భారత ఒలింపిక్స్ అసోసియేషన్
# తొలిమహిళా అధ్యక్షురాలిగా పిటిఉష!



న్యూఢిల్లీ: పరుగులరాణి పిటి ఉషకు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలుచేపడుతున్నారు. 95 ఏళ్ల ఐఒఎ చరిత్రలో ఓమహిళ అధ్యక్షపదవిని చేపట్టడం ఇదే తొలిసారి. జాతీయ ఒలింపిక్ సంఘం హెడ్‌గా వ్యవహరిస్తున్న తొలి ఒలింపియన్ అంతర్జాతీయ పతకాలుసాధించిన క్రీడాకారిణిగాను ఉష రికార్డు సృష్టించారు. ఐఒఎ అధ్యక్షపదవికి వచ్చేనెల 10న ఎన్నికలు జరగనుండగా 58 ఏళ్ల ఉషమాత్రమే నామినేషన్ దాఖలుచేసారు. శుక్ర శనివారాల్లో అధ్యక్షపదవి కోసం ఎవరూ నామినేషన్ దాఖలుచేయలేదని రిటర్నింగ్ అధికారి ఉమేష్‌సిన్హా తెలిపారు. ఆఫీస్ బేరర్ల పోస్టులకోసం 24 నామినేషన్లు వచ్చాయి. దీనితో ఉషనే ఏకగ్రీవంగా ఎన్నిక అవుతున్నారు. మేరీకోమ్ నేతృత్వంలోని ఐఒఎ అథ్లెటిక్స్ కమిషన్ ఎంపికచేసిన ఎనిమిది మంది స్పోర్ట్స్‌పర్సన్స్ ఆఫ్ ఔట్‌స్టాండింగ్‌మెరిట్‌లో ఉష ఒకరు.

లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో సెకన్లో వందోవంతు తేడాతో కాంస్యపతకం గెలిచే ఛాన్స్‌మిస్ అయిన ఉష ఐఒయ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గోల్డెన్ గర్ల్ పిటి ఉషకు అభినందనలు, ప్రఖ్యాత ఐఒఎ ఆఫీస్‌బేరర్లుగా ఎన్నికవుతున్న దేశక్రీడా హీరోలకు అభినందనలు, దేశం వాళ్లనుచూసి గర్విస్తోంది అని క్రీడా న్యాయ శాఖమంత్రి కిరణ్‌రిజిజు ట్వీట్‌చేసారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా ఫాన్స్ పిలిచే ఉషను ఈ ఏడాది జులైలో బిజెపిరాజ్యసభకు నామినేట్‌చేసింది. 2000వ సంవత్సరంలో ఆమె అథ్లెటిక్స్‌నుంచి రిటైర్ అయ్యారు. ఆసియా క్రీడల్లో 11 పతకాలు సాధించిన ఉష, 1986లో సియోల్‌లో జరిగిన ఆసియా క్రీడల్లోనే నాలుగుపతకాలు సాధించారు. 1983నుంచి 1998 వరకూ ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో 14 స్వర్ణాలుసహా 23 పతకాలను ఉష గెలుచుకున్నారు.

ఉష పూర్తిపేరు పిల్లవుల్లకాండి తెకేప్రరంబిల్ ఉష. కేరళలోని కోజికోడ్‌సమీపంలో కుట్టాలిలో 1964 జూన్ 24న ఉషజన్మించింది. 1977లో ఒఎం నంబియార్ అనే స్పోర్ట్స్‌కోచ్ ఉషను గుర్తించారు. బక్కపలచగా ఉండి వేగంగా నడిచే ఆమె మంచి స్ప్రింటర్ అవుతుందని భావించిన ఆయన కోచింగ్ ఇవ్వడంప్రారంభించారు. 1982లో ఢిల్లీలోనిర్వహించిన ఏసియన్ గేమ్స్‌లో 100 మీటర్ల 200మీటర్ల విభాగాల్లో ఉష రజత పతకాలుసాధించారు. సిఐఎస్‌ఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే వి.శ్రీనివాసన్‌ను ఉష 1991లో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడున్నాడు.





# ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు
## ధోనీయే నాకు స్ఫూర్తి: రుతురాజ్ గైక్వాడ్

కాన్పూర్: 'లిస్ట్:ఎ' క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు బాదిన తొలి బ్యాటర్‌గా రుతురాజ్‌గైక్వాడ్ రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలోభాగంగా ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈమహారాష్ట్ర బ్యాటర్ 159 బంతుల్లో 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 109 బంతుల్లో సెంచరీచేసిన రుతురాజ్ 138 బంతుల్లో 150 పరుగులుపూర్తిచేసాడు. 49వ ఓవర్‌కు ముందు 147 బంతుల్లో 165 పరుగులతో నిలిచిన గైక్వాడ్ అసాధారణ రీతిలో బ్యాటింగ్‌చివరివరకూ 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంటే 40 బంతుల్లో 120 పరుగులు రాబట్టాడు. ఐపిఎల్‌లో సిఎస్కే తరపున ఆడిన రుతురాజ్ ధోనీనుంచి తానెంతో నేర్చుకున్నట్లు చెప్పాడు. జట్టు గెలుస్తున్నప్పుడు అతిగా స్పందించకపోవడం, భావోద్వేగాలనను నియంత్రించుకుని న్యూట్రల్‌గా ఉండటాన్ని చెన్నై సూపర్‌కింగ్ ఆడేసమయంలో ధోనీనుంచే నేర్చుకున్నట్లు తెలిపాడు. ఆకాశ్‌చోప్రా ఛానల్‌లో మాట్లాడిన గైక్వాడ్ జట్టు ఓడినా సరే డ్రెస్సింగ్‌రూమ్‌లో ధోనీ సానుకూల ధృక్పథం నింపేందుకు యత్నించేవాడన్నాడు.

ధోనీ సపోర్టుతో క్లిష్టపరిస్థితుల్లోనూ జట్టు ఏకతాడిపై ఉండేదని, టీమ్ స్పిరిట్‌పెరగడానికి మహీసాయం అమూల్యమని రుతురాజ్ వెల్లడించాడు. మ్యాచ్ ఓడిన తర్వాతప్రతి ఒక్కరూ 15 నిమిషాలపాటు సైలంట్ అయిపోయేవారు. కానీ మహీభాయ్‌ప్రెజంటేషన్‌నుంచి తిరిగొచ్చాక మమ్మల్ని సౌకర్యవంతంగాఉంచేడాడని, రిలాక్స్ బాయ్స్ ఇలా జరుగుతుందనేవాడని అన్నాడు. గెలిచినా ఓడినా జట్టు స్ఫూర్తి ఒకేలా ఉండేలా ధోనీచూసేవాడన్నాడు. ధోనీ వైఖరి తనను ఎంతో ఇంప్రెస్‌చేసిందని రుతురాజ్ అన్నాడు. ఓటమివస్తే టీమ్‌లోనే రకరకాల గ్రూప్‌లుంటాయి కానీ సిఎస్కేలో కింగ్ ధోనీ అలా జరగనీయలేదన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీ సమావేశాలు కూడా తక్కువసేపే ఉంటాయని, రెండులేదా మూడునిమిషాలు మాత్రమే ఉంటుందని, డిన్నర్‌ప్లాన్ ఉంది కాబట్టి అంతా రెడీ అయి వచ్చేయండి అని ధోనీ మాతో చెప్పేవాడని, సిఎస్కే ప్రతిసారి గెలవడం సాధ్యం కాదని మాకు అర్థం అయ్యేలా చెప్పేవాడన్నాడు.

# బిసిసిఐ మీటింగ్‌కోసం రోహిత్, ద్రవిడ్‌లకు పిలుపు



న్యూఢిల్లీ: టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌లను బిసిసిఐ ప్రత్యేక సమావేశానికి రావాలనికోరింది. డిసెంబరు ఒకటిన బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు బయలుదేరి వెళ్లనుంది. ఈలోపే రోహిత్‌ద్రావిడ్‌తో బోర్డుపెద్దలు మాట్లాడనున్నారు. వారిద్దరితోపాటు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోను చర్చలు జరుపుతారు. ముంబయిలో జరిగే సమావేశానికి సెలక్షన్‌కమిటీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్న సెలక్టర్లుకూడా హాజరుకానున్నారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టుప్రదర్శనపై ఈ భేటీలో రివ్యూ నిర్వహిస్తారు. టి20లు వన్డేలు, టెస్టులకు వేర్వేరు కెప్టెన్లు, కోచ్‌ల నియామకం అంశంకూడా చర్చకురానుంది. భారత జట్టు టి20 ప్రపంచకప్ ఫైనల్‌చేరలేకపోవడంతో బిసిసిఐ ముందు చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. పొట్టిఫార్మాట్‌లో హార్ధిక్ పాండ్యను కెప్టెన్‌గా నియ మించాలని, ఆఫార్మాట్‌లోకోచింగ్ బాధ్యతలను ధోనీకి అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మీటింగ్ జరుగుతుంది. ఎప్పుడో చెప్పలేను. బంగ్లాదేశ్‌కు బయలుదేరి వెళ్లేముందు రోహిత్ రాహుల్‌ను కలుస్తాం. కొన్ని అంశాలు చర్చించాల్సి ఉంది. రివ్యూలాంటిదేం లేదు. వచ్చే వరల్డ్‌కప్‌కోసం ప్లాన్‌చేసుకోవాలి. మనకు ఎలాంటి మార్పులు కావాలో రోహిత్,రాహుల్ ఇద్దరికీ తెలుసు. స్ప్లిట్ కెప్టెన్సీ, కోచ్‌కోసం కోచ్; కెప్టెన్‌తో పాటు సెలక్టర్లతోకలిసి సమావేశం ఏర్పాటుచేసి ఓనిర్ణయానికి వస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. ఈసారి బిసిసిఐ సమావేశంలో టి20 జట్టుకోసం ప్రత్యేకంగా కోచ్; స్ప్లిట్ కెప్టెన్సీ, టి20ల్లో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని రోహిత్‌ను కోరే ఛాన్స్‌లేకపోలేదు.

# జట్టు ఓటమితో బెల్జియంలో ఫాన్స్ అల్లర్లు!



దోహా: ప్రపంచకప్‌లో తమజట్టు ఓడిపోయిందని బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఘర్షనలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. ఆజట్టు ఫిఫా వరల్డ్‌కప్‌లో మొరాకో చేతిలో ఓటమి పాలయింది. ఈ ఓటమిని జీర్ణించుకోలేని బెల్జియం అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు దిగారు. ఒక కారు, రెండు ఎలక్ట్రిక్‌బైకులకు నిప్పు పెట్టారు. సాయంత్రం ఏడుగంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. పోలీసు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఎక్కడా గుంపులు కట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పలువురి నిరసనకారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక జర్నలిస్టుసహా పలువురికి గాయాలయ్యాయి. కర్రలు, ఇతర ఆయుధాలతో వీధుల్లోకి వచ్చిన ప్రజలు వాహనాలకు నిప్పుపెట్టారని అతికష్టం మీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని తెలుస్తోంది. ప్రపంచకప్ గ్రూప్ ఎఫ్‌లో భాగంగా బెల్జియం, మొరాకో తలపడ్డాయి. ఈమ్యాచ్‌లో ఎవరూ కూడా మొరాకో విజయం సాధిస్తుందని అనుకోలేదు. అయితే ఈప్రపంచకప్ ఆరంభంలోనే పలు సంచనలనాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఇదే విరుసలో మొరాకోకూడా బెల్జియంను 2:0తో ఓడించింది. ఆట మొదటినుంచి మొరాకోజట్టు ఎటాకింగ్ గేమ్ ఆడింది. ఫస్టాఫ్‌లో ఎలాంటి గోల్స్ నమోదుకాలేదు. అయితే సెకండాఫ్‌లో మరింత చెలరేగిన మొరాకోజట్టు దూకుడుపెంచింది. రెండుగోల్స్ సాధించి బెల్జియంను ఆత్మరక్షణలో పడేసింది. ప్రత్యర్థిపై బెల్జియం జట్టు ఒక్కగోల్‌కూడా చెయ్యలేకపోయింది. దీనితో బెల్జియం ఓటమి మూటగట్టుకుంది. ఫిఫా ప్రపంచకప్‌ల చరిత్రలోనే మొరాకోకు ఇది కేవలం మూడో విజయమే కావడం గమనార్హం.

# ఫిఫా టోర్నీనుంచి కెనడా నిష్క్రమణ

దోహా: ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌నుంచి మరోజట్టు నిష్క్రమించింది. ఆతిథ్యజట్టు ఖతార్ సెనెగల్‌చేతిలో ఓటమి పాలయి ఇంటిదారిపట్టింది. ఇపుడు కెనడా కూడా అదేబాటలో ఉంది. క్రోయేషియాతో జరిగిన మ్యాచ్‌లో తేలిపోయిన కెనడా 4:1 తేడాతో ఓటమిపాలై వరల్డ్‌కప్‌నుంచి ఎలిమినేట్ అయిపోయింది. ఈ మ్యాచ్‌లో కెనడాకు అదిరే ఆరంభం లభించినప్పటికీ ఆధిక్యం కాపాడుకోలేకపోయింది. గత మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 1:0తేడాతో ఓడిన కెనడా జట్టు ఎంతో పట్టుదలతో కనిపించింది. మొరాకోతో మ్యాచ్‌ను డ్రాచేసుకున్న క్రోయేషియాకూడా గెలుపుకోసంకృషిచేస్తోంది. ఈక్రమంలోనే మ్యాచ్‌మొదలైన వెంటనే దూకుడుగాఉన్న కెనడా 70 సెకన్లలోనే తొలిగోల్‌చేసింది. ప్రపంచకప్‌లో మ్యాచ్ మొదలైన తర్వాత అత్యంత వేగంగా గోల్‌చేసిన జట్టుగా కెనడా నిలిచింది. అయితే తొలిగోల్‌షాక్‌నుంచి తేరుకున్న క్రోయేషియా బలంగాకట్టడిచేసింది. 36వ నిమిషంలో తొలిగోల్‌చేసింది. 44వ నిమిషంలో క్రోయేషియా ప్లేయర్ మార్కో లివాజా మరోగోల్‌చేసాడు. దీనితో ఫస్టాఫ్‌ను 2:1 ఆధిక్యంతో ముగిచింది. సెకండాఫ్‌కూడా క్రోయేషియా దూకుడుపెంచింది. మరో రెండు గోల్స్‌చేసింది. ఆటచివరికి 4:1 తేడాతో కెనడా ఓటమిపాలయింది. దీనితో ప్రపంచకప్‌నుంచి నిష్క్రమించిన రెండోజట్టుగా కెనడా నమోదయింది.

# ఒక్కో వ్యాపారాన్ని మూసేస్తున్న అమెజాన్

వాషింగ్టన్, నవంబరు 28: ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ వ్యాపార సంస్థల్లో ఒకటైన అమెజాన్ ఇటీవల వరుసగా తన వ్యాపారాలను మూసివేస్తోంది. మన దేశంలో అమెజాన్‌డాట్‌కామ్ కేవలం వారం రోజుల వ్యవధిలో తన మూడవ వ్యాపారాన్ని మూసివేసింది కంపెనీ. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం దేశంలో ఖర్చులను తగ్గించుకోవడం కష్టతరంగా మారటంతో మరో వ్యాపారానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది. హోల్‌సేల్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్ డిస్ట్రిబ్యూషన్‌ను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ డిస్ట్రిబ్యూషన్ తాజా నిర్ణయం వల్ల కర్ణాటకలోని బెంగళూరు, మైసూర్, హుబ్లీ నగరాల చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు డిస్ట్రిబ్యూషన్ సేవలను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కస్టమర్లు, భాగస్వాములను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలో కిరాణా, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ బి2బి ఆఫర్ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అమిత్ అగర్వాల్ నేతృత్వంలోని అమెజాన్ ఇండియా దాదాపు దశాబ్దపు కార్యకలాపాల్లో లాభదాయకతను పొందడం చాలా కష్టమైంది. భారత దేశంలో అమెజాన్ ఇప్పటివరకు 6.5 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టబడింది. అయితే లాభదాయకత అస్పష్టంగానే ఉండడంతో ఇటీవల సంచనల నిర్ణయాలు తీసుకుంటోంది.



వేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నవంబరు 24న అమెజాన్ అకాడమీని, నవంబరు 25న అమెజాన్ ఫుడ్‌ను నిలిపి

# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

ముంబై, నవంబరు 28: అంతర్జాతీయ సానుకూల సంకేతాల ప్రభావంతో గతవారం స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అదే ధోరణి ఈ వారం ప్రారంభమైన సోమవారం కూడా కనబరచాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, ప్రధాన కంపెనీల షేర్ల పుంజుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు జీవితకాల గరిష్టాలకు చేరాయి. చైనాలో జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా ఆసియా షేర్లు సోమవారం ఉదయం స్తబ్దుగా ప్రారంభమయ్యాయి. దీంతో మన సూచీలు కూడా స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. కాసేపటికే కోలుకున్నాయి. చైనాను కొవిడ్ పట్టిపీడిస్తున్న వేళ ఆ దేశ చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ క్రూడాయిల్ 2 డాలర్ల మేర క్షీణించడంతో దేశీయ సూచీలకు కలిసొచ్చే అంశంగా మారింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రయోజనం కలిగించే అంశంగా మారడంతో దేశీయ మార్కెట్లపై ఇన్వెస్టర్లలో సానుకూలత ఏర్పడింది. అంతర్జాతీయంగా బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 3.11 శాతం క్షీణించి 81.03 వద్ద ట్రేడయింది. ఉదయం సెన్సెక్స్ 62.077 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 211.16 పాయింట్లు లాభపడి 62,504.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10 పాయింట్లు పెరిగి 18,562.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.66గా ఉంది.




# వాణిజ్యం


## కుమార్తె వల్లే బిస్లరీ అమ్మకం

ముంబై, నవంబరు 28: బిస్లరీ వ్యాపారాన్ని టాటాలు హస్తగతం చేసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ డీల్ విలువ దాదాపు రూ.7వేల కోట్లుగా ఉంది. నీటి వ్యాపారంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన కంపెనీ అమ్మాల్సిన పరిస్థితి ఎదుకొచ్చిందో తెలుసుకుందాం. బిస్లరీని తదుపరి స్థాయి విస్తరణకు తీసుకెళ్లేందుకు తగిన వ్యక్తి లేనందునే కంపెనీని విక్రయించాలని నిర్ణయించినట్లు బిస్లరీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ చౌహాన్ తెలిపారు. అయితే ఆయన కుమార్తె జయంతి చౌహాన్ బిస్లరీ వ్యాపార వృద్ధిని దృష్టిసారించకపోవడం కూడా ఈ నిర్ణయానికి దారితీసినట్లు తెలుస్తోంది. అందుకే దశాబ్దాలుగా ఉన్న వ్యాపారాన్ని టాటాలకు విక్రయించాలని నిర్ణయించారు. శీతల పానీయాల వ్యాపారంలో రమేష్ చాలా అనుభవజ్ఞులు. తాజా ఒప్పందంతో రెండు సంవత్సరాల పాటు కంపెనీ నిర్వహణని చేపట్టి ఆ తర్వాత దానిని టాటా గ్రూప్‌కు అప్పగి



స్తారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనిపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. టాటాగ్రూప్ బిస్లరీని బాగా నడుపుతుందని సెలహాన్ కొద్దిరోజుల క్రితం అన్నారు. కంపెనీని అమ్మటం బాధాకరంగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బిస్లరీ ఒక లాభదాయకమైన కంపెనీ. కంపెనీకి సారథ్యం వహిస్తున్న రమేష్ చౌహాన్‌కు వారసురాలుగా ఒక కుమార్తె ఉంది. కానీ జయంతి ఫ్యాషన్ డిజైన్ కోర్సు చేశారు. దీనికి తోడు ఆమె లండన్‌లో ఫోటోగ్రఫీ, ఆధునిక డిజైన్‌లో తన ఆర్ట్‌కోర్సును పూర్తిచేశారు. అయితే 37 యేళ్ల జయంతి చిన్నప్పటి నుంచి విదేశాల్లోనే గడిపారు. అలా ఆమె తన 24యేళ్ల వయస్సులో తండ్రి బాటలో వ్యాపారంలోని అడుగుపెట్టారు. అలా 2011లో ముంబై కార్యాలయాన్ని పర్యవేక్షించడం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో కంపెనీ వ్యాపారాన్ని తరువాతి స్థాయికి తీసుకెళ్లేందుకు బిస్లరీని టాటాలకు విక్రయించాలని నిర్ణయించడం జరిగింది. జయంతి పూర్తిస్థాయిలో వ్యాపారంపై దృష్టిసారించలేకపోతున్నందున లాభదాయకంగా నడుస్తున్న కంపెనీని టాటాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. రమేష్ చౌహాన్ 1969లో బిస్లరీ బ్రాండ్‌ను ఇటాలియన్ వ్యాపారవేత్త నుంచి ఈ కంపెనీని కొనుగోలు చేశారు. ప్రస్తుతం కంపెనీకి మొత్తం 133 తయారీ ప్లాంట్లున్నాయి.

# జిడిపి అంచనాలు ఎస్‌అండ్‌పి డౌన్




న్యూఢిల్లీ, నవంబరు 28: భారత్ జిడిపి వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్ కోత పెట్టింది. 2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 7శాతం వృద్ధి రేటు నమోదు చేయొచ్చని అంచనా వేసింది. గతంలో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉండొచ్చని పేర్కొన్న ఆ సంస్థ, తాజాగా అంచనాల్లో 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2024 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా రేటింగ్ సంస్థ తగ్గించింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 6శాతం వృద్ధి రేటు నమోదవ్వొచ్చని పేర్కొంది. ఈ యేడాది చివరి వరకు దేశ ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎగువనే ఉంటుందని తెలిపింది. ప్రపంచవ్యాప్త పరిణామాల కారణంగా పసిఫిక్ దేశాల సెంట్రల్ బ్యాంకులపై ఒత్తిడి కొనసాగుతుందని అంచనా వేసింది.

# వాహనాలకు మళ్లీ కొత్త రూల్స్

న్యూఢిల్లీ, నవంబరు 28: ప్రభుత్వ వాహనాల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రభుత్వ పాత వాహనాలను స్క్రాప్‌గా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ వాహనాల్ని రద్దు చేస్తూ స్క్రాప్‌గా మార్చేలా ముసాయిదాగా నోటిఫికేషన్ జారీ చేసినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి దేశంలో 15యేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలను రద్దు చేయనున్నట్లు ఆ నివేదిక తెలిపింది. రాష్ట్ర కార్పొరేషన్లు, రవాణా శాఖల బస్సులు, ఇతర వాహనాలకు ఈ కొత్త నియయం తప్పనిసరి. రాబోయే 30 రోజుల్లో దీనికి సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కోరింది. 15 యేళ్లుపైబడిన భారత ప్రభుత్వ వాహనాలన్నింటినీ స్క్రాప్‌గా మారుస్తామని, దీనికి సంబంధించిన విధి, విధానాల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినట్లు అగ్రికల్చర్ కార్యక్రమం 'ఆగ్రో విజన్' ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఓల్డ్ గవర్నమెంట్ వెహికిల్స్‌ను రద్దు చేస్తున్నట్లుగా ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన అధికారిక ఫైల్‌లో సంతకం చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అన్ని రాష్ట్రాలకు పంపాను. ఆయా ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో వెహికల్ స్క్రాపేజ్ పాలసీని అమలు చేయాలని కోరారు.



# సిప్ ఇన్వెస్టర్లతోనే మెర్సిడెస్‌కు పోటీ

ముంబై, నవంబరు 28: లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడిస్ బెంజ్ భారత్‌లో ఇన్వెస్టర్ల 'సిప్' సాధనం తమకు పోటీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిప్ అనేది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు సంక్షిప్త రూపం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్ని రోజులకు ఒకసారి అంటే వారం, పక్షం, మాసం కోరుకున్నంత దీని ద్వారా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ఈ సిప్ లగ్జరీ కార్ల అమ్మకాల వృద్ధికి అవరోధమని మెర్సిడిస్ బెంజ్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ సంతోష్ అయ్యర్ వ్యాఖ్యానించారు. బెంజ్ కార్లను సాధారణంగా ధనవంతులే కొనుగోలు చేస్తుంటారు. వారికి ప్రతి నెలా సిప్ రూపంలో పెట్టుబడులనేవి కార్ల కొనుగోలుకు అడ్డుకాబోవు. కనుక ఎగువ మధ్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకుని సంతోష్ అయ్యర్ ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో భార్ బిలియనీర్ల పరంగా మూడో అతిపెద్ద దేశం కావడం విశేషం. సిప్‌లు మాకు పోటీదారులు. సిప్ పెట్టుబడుల సైకిల్‌ను విచ్ఛిన్నం చేయగలిగితే, భారీ వృద్ధి వస్తుంది అని అయ్యర్ చెప్పారు. కరోనా క్రాష్ తర్వాత ఈక్విటీ మార్కెట్లలోకి పెద్దఎత్తున రిటైల్ ఇన్వెస్టర్లు ప్రవేశించారు. వీరి రాకతో సిప్ పెట్టుబడులు కూడా పెరిగాయి. ప్రతి నెలా 12వేల కోట్ల రూపాయలు సిప్ రూపంలో ఈక్విటీ పథకాల్లోకి పెట్టుబడులుగా వస్తున్నాయి. విషయం ఏమిటంటే బెంజ్ కంపెనీ సెప్టెంబర్ తన చరిత్రలోనే అత్యధికంగా విక్రయాలు జరిగాయి. పాశ్చాత్య ప్రపంచంలో మాధిరిగా కాకుండా భారత్‌లో సామాజిక భద్రత రక్షణ పెద్దగా లేని విషయాన్ని సంతోష్ అయ్యర్ ప్రస్తావించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.